నిష్పక్షమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
TELUGU DAILY



నేటిధాత్రి TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను

గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటీధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



మంగళవారం 30-07-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 101 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





# కేంద్రం వైఫల్యాలు ... కాంగ్రెస్‌కు జవసత్వాలు

## కేంద్రం మోపుతున్న పన్నులు... కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణలు

- పుంజుకుంటున్న కాంగ్రెస్!
- దేశ వ్యాప్తంగా వీస్తున్న కాంగ్రెస్ గాలి.
- ఉత్తరాదిలో మరింత ఉధృతంగా..
- బీజేపిపై పెరుగుతున్న వ్యతిరేకత.
- బీజేపి చెప్పేదొకటి చేస్తున్నదొకటి.
- బీజేపిపై ప్రజల్లో ప్రశ్న మొదలైంది.
- కేంద్ర బడ్జెట్ పై దేశ వ్యాప్తంగా విరుపులు.
- ఎకనామిస్టులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.
- పన్నులు వసూలు చేయడమే కేంద్రం పనిగా పెట్టుకుందని విమర్శలు.
- ప్రజల మోయలేని భారాన్ని మోపుతున్నారు.
- మధ్యతరగతి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు.
- దేశ వ్యాప్తంగా ఇదే భావన.
- బీజేపి మోడీ సర్కార్ కోరికోరి తెచ్చుకుంటున్న వ్యతిరేకత.

హైదరాబాద్,నేటిధాత్రి:

అధికారంలోకి వచ్చే దాకా ఒక్క ఛాన్సు అంటూ ప్రజలకు విన్నవించుకుంటారు. ప్రజాపోరాటాలు చేస్తారు. ప్రజల పక్షాన వుండి ఉద్యమాలు చేస్తారు. ప్రజల్లో చైతన్యం తీసుకొస్తారు. ఎన్నికల నాటికి ఆ పార్టీకి అనుకూలమైన వాతావరణం సృష్టించుకోవడానికి నానా తిప్పలు పడుతుంటారు. క్షేత్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి దాక నాయకులు పడరాని కష్టాలు పడుతుంటారు. కేసులు ఎదుర్కొంటారు. రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. అలా బిజేపి రెండు స్థానాల నుంచి కేంద్రంలో అధికారం సంపాదించుకోవడానికి సుమారు నలభై సంవత్సరాల పాటు పడరాని పాట్లు పడింది. మరి ప్రజలు బిజేపిని ఆదరించి, అక్కున చేర్చుకొని వరుసగా అవకాశాలిస్తూ అధికారాన్ని అప్పగిస్తే ఏం చేస్తున్నారన్న చర్చ దేశ వ్యాప్తంగా మొదలైంది. నిజంగా బిజేపి నేతలు చెప్పినవి నిజాలేనా? ఆ నిజాలను ఆచరిస్తున్నారా? ఆ నిజాలనే ఇప్పుడు అనుసరిస్తున్నారా? అన్న దానిపై ప్రజల్లో ఆలోచన కూడా మొదలైందనే చెప్పాలి. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి వికసిత భారత్ అంటూ పెద్దఎత్తున ప్రచారం చేసింది. కాని ఏమైంది? ప్రజల నుంచి ఎంతో కొంత ఎందుకు తిరస్కారం అందుకున్నది? ఈ ఎన్నికల్లో 400 సీట్లు అన్న నినాదం ఎక్కడ దెబ్బతిన్నది? అన్నదానిపై బిజేపి ఇప్పటికైనా లోతైన విశ్లేషణ జరగాల్సిన అవసరం వుంది. లేకుంటే బిజేపి ఓడ మునగడం ఖామయని బిజేపి పెద్దలే హెచ్చరిస్తున్నారు. ఎంత పెద్ద ఓడైనా చిన్న రంధ్రం పడితేచాలు మునిగిపోవడానికి ఎంతో కాలం పట్టదు. ఎదగడానికి పట్టినంత కాలంలో బిజేపి మునగడానికి అందులో సగం సమయం కూడ వుండదంటున్నారు. ఇప్పటికైనా తేరుకోవడానికి అవకాశం వున్నా బిజేపి ఆ వైపు అడుగులు పడకపోవడం స్వయంకృతాపధమే అవుతుంది. ఒకానొక సమయంలో బిజేపిలో చెప్పుకోవడానికి పది మంది నేతలు వుండేవారు. వారి పేర్లు ప్రముఖంగా వినిపించేవి. బిజేపి ఎదిగే సమయంలో కూడా బలమైన నేతలు అన్న ముద్ర వున్న నాయకులు కూడా ఇప్పుడు చేష్టలుడిగి చూస్తున్నారు. పార్టీ అధికారంలో వుంది. పదవులు వస్తున్నాయి? చాలు అనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. ముఖ్యంగా బిజేపి గత పదిహేనేళ్లుగా నమ్ముకున్న ఏకైక నాయత్వం ప్రధాని నరేంద్ర మోడీ. ఏకైక రోల్ మోడల్ గుజరాత్. ఇదే బిజేపికి ఊపిరి పోసింది. ఆయుష్షు పెంచింది. ఇందులో ఎవరికీ అనుమానం లేదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సూపర్ సక్సెస్‌ను చూసిన ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పుడు ఎందుకు వివాదాలలో చిక్కుకుంటున్నారన్నదానిపై కూడా పార్టీలో చర్చ జరగాల్సిన అవసరం వుంది.

**2001 జనవరి 26 నాడు దేశమంతా ఘనతంత్ర దినోత్సవాలలో వుంటే, గుజరాత్‌లో ఒక్కసారిగా పెద్ద భూకంపం సంభవించింది.**

దాంతో దేశమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మన దేశంలో భూకంపాలకు ఎక్కువగా ఆస్కారమున్న ప్రాంతాలలో గుజరాత్ ఒకటి. అయితే అంతటి భూకంపం దేశంలో ఎన్నడూ సంభవించలేదు. గుజరాత్ ఒక్కసారిగా అతలాకుతలమైంది. గుజరాత్‌ను నిలబెట్టడం ఎలా అనుకుంటున్న తరుణంలోనే బిజేపి అప్పటి ముఖ్యమంత్రి కుషుభాయ్ పటేల్‌ను దించి, నరేంద్ర మోడీని ముఖ్యమంత్రిని చేసింది. అలాంటి సమయంలో ముఖ్యమంత్రి అయిన నరేంద్ర మోడీ గుజరాత్‌ను మళ్లీ నిలబెట్టడానికి ఎంతో శ్రద్ద పెట్టారు. ఆ సమయంలో కేంద్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం వుండడం విశేషం. గుజరాత్‌ను నిలబెట్టిన ఘనత ఖచ్చితంగా అప్పటి ముఖ్యమంత్రి, నేటి ప్రదాని నరేంద్ర మోడీకే దక్కింది. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. శషభిషలకు తావులేదు. భూకంపంతో తీవ్రంగా నష్టపోయిన గుజరాత్‌ను మళ్లీ తక్కువ సమయంలో నిలబెట్టడానికి నరేంద్ర మోడీ పడిన శ్రమ అంతా ఇంతా కాదు. అయితే ఇక్కడ కాంగ్రెస్ నాయకులు చెప్పే మాట కూడా ఆలోచించాల్సిన అంశమే. 2004లో యూపిఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినా గుజరాత్‌కు పూర్తి సహయ సహకారాలు అందించిందనేది కూడా వాస్తవం. ఒక రకంగా కాంగ్రెస్ వల్లనే వల్లనే గుజరాత్ కోలుకోగలిగిందనేది ఆ పార్టీ వాదన. ఇందులో పూర్తి సత్యం వుంది. ఆనాడు రాజకీయాలకు అతీతంగా కేంద్రం ప్రభుత్వం పూర్తిగా సహకరించడం వల్లనే గుజరాత్ కోలుకున్నదనేది కూడా అందరూ అంగీకరించాల్సిన విషయం. అయితే ఆ సమయంలో నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి కావడం, రాష్ట్రం మీద ప్రత్యేక శ్రద్ద పెట్టడమే కాకుండా, తక్కువ సమయంలో దేశానికి గుజరాత్‌ను నిలబెట్టడమే కాకుండా రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు. దాంతో దేశ రాజకీయమంతా ఒక్కసారిగా గుజరాత్ వైపు చూసింది. నరేంద్ర మోడీ నాయత్వం కోసం దేశం కూడా తపించింది. ఆయనకంటే ఎంతో మంది సీనియర్లు వున్నా బిజేపి కూడా నరేంద్ర మోడీనే కోరుకున్నది. బిజేపిలో ఎల్‌కే అద్వానీ, ప్రకాశ్ జవదేకర్ లాంటి ఉద్దంఢ నాయకులు కూడా నరేంద్రమోడీకి సపోర్టు చేశారు. 2014 ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావడానికి అందరూ కృషిచేశారు. గుజరాత్‌ను తక్కువ సమయంలో నెంబర్ వన్ రాష్ట్రంగా మార్చిన నరేంద్ర మోడీ దేశాన్ని కూడా అదే తరహాలో నెంబర్ వన్ చేస్తారని ప్రజలు బలంగా నమ్మారు. పైగా హిందూ సమాజం మొత్తం నరేంద్ర మోడీని ఒక ఐకాన్‌గా గుర్తించారు. 2004 నుంచి 2014 దాకా కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో పాలన సాగించిన యూపిఏ ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నది. టూజీ స్పెక్ట్రమ్ లాంటి అనేక వివాదాలు చుట్టుముట్టాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీదే ఏకంగా బొగ్గు కుంభకోణం ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో బొగ్గు గునుల సహాయ మంత్రిగా వున్న సనీ దర్శకుడు దాసరి నారాయణ రావుపై కూడా విమర్శలు చుట్టుముట్టాయి. కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అన్నంతగా ప్రచారం సాగించారు.

**బీజేపి చరిత్రలోనే లేనంత మెజార్టీని కట్టబెట్టి దేశ ప్రజలు గెలిపించారు. 272 సీట్లతో బిజేపి గెలిచింది.**

నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారు. రెండోసారి 353 సీట్లతో బిజేపి విజయదుందిబి మోగించింది. అయితే 2024 వరకు వచ్చేసరికి బిజేపి గ్రాప్ పడిపోయింది. రెండు దఫాలుగా లోక్‌సభలో ప్రతిపక్ష హెూదా కూడా దక్కించుకోలేని కాంగ్రెస్ ఈసారి ప్రతిపక్ష హెూదా పొందగలిగింది. అంటే బిజేపి పతనం ఇక్కడే మొదలైందని చెప్పకతప్పదు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల కాంగ్రెస్ మీద ప్రతిపక్ష హెూదా రాహుల్ పొందడం మీద పదో తరగతి పిల్లవాడి మార్కులతో పోల్చి పిట్ట కథలు చెప్పినంత మాత్రాన సరిపోదు. బిజేపి గ్రాప్ పడిపోతోందని గమనించాల్సిన అవసరం వుంది. త్వరలో శాసన సభ ఎన్నికల జరగబోయే రాష్ట్రాలలో ఈ ప్రభావం పడుతుందని గుర్తించకపోతే నష్టం తప్పదు. పడిపోతున్న గ్రాఫ్‌ను పెంచుకోవాల్సిన తరుణంలో మధ్య తరగతి ప్రజల మేలు కోరే బడ్జెన్‌ను కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని అందరూ ఊహించారు. కాని మళ్లీ పేద వర్గాలకు ఆశనిపాతంగా మారే బడ్జెట్‌నే ప్రవేశపెట్టడంతో దేశ ప్రజల చూపు ఒక్కసారిగా కాంగ్రెస్ వైపు మళ్లుతోందిన చెప్పడంలో సందేహం లేదు. దేశ ప్రజలు పదేళ్లపాటు బిజేపిని ఎంతో సహనంతో భరించారనే చెప్పాలి. ఇంకా భరిస్తాం..కాని మారితే బాగుంటుందని సూచననిస్తూ, బలమైన ప్రతిపక్షాన్ని ఇచ్చారు. కాని బిజేపిలో మార్పు రావడంలేదు. ముఖ్యంగా ప్రదాని నరేంద్ర మోడీని బిజేపి ప్రశ్నించే స్దితిలో లేదు. అసలు పార్టీ మొత్తం ప్రదాని గుప్పిట్లోకి వెళ్లిపోయిందనే వాదనలు బలంగానే వున్నాయి. అందుకే పార్టీ ప్రతిష్ట మసకబారుతున్నా మాట్లాడలేకపోతున్నారు. తప్పుల వైపు అడుగులు పడుతున్నాయని హెచ్చరించలేకపోతున్నారు. పెరుగుతున్న ధరలు, పెంచుకుంటూ పోతున్న పన్నులు బిజేపికి పతనానికి దారులు. గత ఎన్నికల్లో బిజేపి తన సిద్దాంతాలకు వ్యతిరేకంగా వెళ్లిందనే చెప్పాలి. కాంగ్రెస్ మీద చేసిన ఆరోపణలు దేశ ప్రజల్లో బిజేపికి అనుకూలంగా మారకపోగా, వ్యతిరేకంగా మారాయి. నిజంగా దేశ ప్రజలపై, మధ్య తరగతి జనం మీద ప్రేమ వుంటే ఈ పన్నులేమిటి? మంచినీటి నుంచి మొదలు మందుల దాకా ఈ వాతలేమిటి? అన్న ప్రశ్నలు మొదలౌతున్నాయి. ఇటీవల పార్లమెంటులో బడ్జెట్‌కు ముందు ప్రవేశ పెట్టిన ఆర్ధిక సర్వేలో చైనాతో వ్యాపార సంబంధాలపై కేంద్ర ప్రభుత్వం నిజ స్వరూపం వెల్లడైంది. ఇంత కాలం ఏ చైనాను బూచిగా చూపి, దేశ ప్రతిష్ట, ఆత్మగౌరవం, దేశ భక్తి గురించి చెప్పారో..అదే చైనాతో వాణిజ్య ఒప్పందాలలో జరుగుతున్న స్నేహం కూడా వెల్లడి కావడం జరిగింది. దేశంలో మీడియా అంతా వాటిపై గొల్లుమన్నది. బిజేపి స్వదేశీ విధానం అన్నది ఓట్లకోసం తప్ప దేశం కోసం కాదని తేలిపోయింది. ఇప్పుడు ఆ నివేదిక బిజేపికి ఆశనిపాతం కానున్నది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# నేటిధాత్రి TELUGU DAILY

Tuesday 30-7-2024 Pages :14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 101 Rs 6.00














# Growth Oriented Awful Budget

- It benefits all sections of people
- 'Bhatti' Budget concentrated on necessities of people
- Funds allocation is excellent
- No sufficient clarification on sharing the funds
- BRS raised reasonable objections
- There is reason in doubts raised by BJP
- The Government moved with better intention
- Proper implementation gives fruitful results
- Doubts on how the government raise the funds
- Are funds sufficient enough to implement six assurances?
- In overall Telangana Budget is perfect
- Budget is mainly concentrated on all sections of people
- Progressive budget that defined the development
- Allocations are fine
- If implemented Telangana growth becomes faster




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


HYDERABAD,NETIDHATHRI: The budget 2024-25 introduced by the new Congress government mainly concentrated on growth of the state. This can be described as growth oriented budget that accomplish the aspirations of the people. Like that budget has appears to be directed towards the development of Telangana State. The selection of sectors on priority basis is fine. It is natural that opposition parties never appreciate any budget that introduced by the government. It is not true that the government has not taken into consideration the suggestions made by BRS. At the same time there is a reason for the dissatisfaction expressed by BJP. It should be noted that budget is prepared by the Congress government as per the assurances given by it during election campaign but not as per the wishes of the opposition parties. Raising dissatisfaction on the budget is very common for the opposition because if those parties kept in silence there will be no chance for them in banner items in media. If not raise the mistakes and faults in the budget, they never be considered as opposition. The Budget introduced by Bhatti Vikramarka is very practical in nature and not like that of rising of the ground and fencing in the air. Total State budget is Rs.291159crore. Finance Minister Bhatti gave top priority to agriculture because once the state looked like desert but now all most of all the state transformed into wet lands with sufficient irrigation facilities. These allocations are receiving appreciations from all sections of the people because it mainly concentrated on welfare and wellbeing of farmers and to expand the irrigation area in the state. Especially farmers are very happy with this budget. Revanth government has fulfilled its promise with wavering off Rs.2lakh below farming loans at a time received well especially by small and marginal farmers. Other states also announced wavering of loans of farmers but they did not do it at a time like Telangana Government. They have implemented this waiver of loans on instalment basis. When compare to other states, Ravanth Government has implemented this assurance with bold manner. For this reason in this budget considerable amount shall kept aside for this purpose. This action of the government filled the hearts of Telangana farmers with joy and happy. Really speaking this is the main desire of the farmers which removed them from the burden of farm loan. In the process of implementing huge programmes like waiver of loans, it is common that there prevail some starting problems. This is the main reason that caused the farmers to wait for seven months for this implementation. With the determination of the Chief Minister Revanth Reddy, the desire as well as the assurance of the Congress party fulfilled.

On the day of waiver of loans CM Revanth Reddy fell in some excitement. Speaking on this occasion 'this day remains in my life like remarkable achievement. With the waiver of loans farmers now get rid of the unbearable burden of loans. These farmers voted Congress to power keeping their belief on the party. Now this government by fulfilling its promise able to create confidence among the people on its sincerity to implement the reaming six assurances given', he said. Really speaking Revanth Reddy gave assurance to single time waiver of loans of farmers. When it became late, opposition parties began to propagate that the government is in back foot to implement this promise. This is nothing but plucking the feathers on chicken's egg. Instead of analysing what prevented KCR to implement this waiver of loans in last ten years, now opposition began to blame the present Government. Even seven months delayed Revanth Reddy Government has stick to its promise and implemented as per given assurance. Now out of total allocation of funds for agriculture, Rs.31000crors has to be kept aside for the waiver of loans. At the same time Congress also assured the farmers to provide every year Rs.15000 per acre as investment assistance. Not only that government also going to give Rs.12000per acre for lease farmers. Crop insurance will also be implemented. Huge funds are being allocated to irrigation purpose but how much is not exposed yet. For horticulture Rs.737crores and animal husbandry Rs.1980croe funds allocated. Opposition parties are expressing their dissatisfaction on these allocations. There is no meaning for their discontent. During previous government under the buffalos and sheep distribution scheme there were lot of allegations on misappropriation of funds. Allocating Rs.1980crores for animal husbandry present government has shown its interest on dairy. With these funds buffalo scheme for farmers and sheep scheme for 'yadavas' can be implemented. For 'Griha jyothi' scheme budget allocation is Rs.2418crore. Gas cylinders distribution also comes under this scheme. Allocation of funds for this will also benefits the poor and lower middle class people. With the raising of gas prices especially people in the rural areas are suffering a lot for paying the amount that became burden for them. Revanth gave assurance to give cylinder at a cost of Rs.500. For this purpose also sufficient funds allocated.

Scan QR to hear and read this news in our Netidhatri

Bhatti Vikramarka also gave top priority for Panchayatiraj department. Previous Government boasted that with the implementation of 'Gramajyothi' scheme rural areas were developed, but it never bothered about the sanitation in the villages. Rural administrative system totally collapsed is the fact. There were occasions of suicide incidents of village sarpanches. This time Revenath Reddy Government made sufficient allocations for the development of rural areas. If it is properly implemented rural financial system will get strengthened. For SC welfare Government allocated Rs.33124crore will boost the growth of these sections. BRS is criticising that there is no mention of Dalita Bandhu but it is forgetting the fact that the allocated funds by this government is sufficient enough for the growth of SC section people. For ST welfare Rs.17056crores allocated. These funds will help to raise the living standards of these tribal people. For minority welfare, education, medical, forests and for environment protection, Revanth Government has given proper priority. Especially for education sector this government allocated Rs.21292 crore, Telangana will face revolutionary changes in education. In overall the budget is being prepared keeping in mind, the aspirations of all sections of people along with implementing the assurances given during election campaign.

# నేటిధాత్రి TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం








Tuesday 30-7-2024 Pages :14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 101 Rs 6.00





# R.S 1 Lakh Below Loan Waiver Is Fact

- •Is there any truth in the allegations of opposition parties?
- •Now happened what not took place in previous ten years
- •In previous out of four instalments paid fifty percent gone for interest payment.
- •Revanth Government at a time paid Rs.1lakh is really appreciable
- •One step put forward in the process of loan waiver
- •In reality Rs.1lakh below loan taken farmers are in majority number
- •Majority farmers got out of the clutches of loan
- •Now Government gained confidence among farmers on Rs.2lakh loan waiver by 15th, August.
- •With one shot the Congress graph considerably increased
- •The Government able to shut down the voices of opposition saying impossible
- •The remaining loan waiver is not much difficult
- •There is no problem for farmers to get new loans
- •Loan waiver in single attempt is really a great step
- •This farmer's welfare scheme previously no occurred in other states
- •People are expressing their gratitude to the Chief Minister
- •Revanth also receiving appreciations from party elders






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


HYDERABAD, NETIDHATHRI:

As per the assurance given during election campaign, by waiving off the Rs.1lakh below loans Chief Minister Revanth Reddy proved his determination. Now the efforts are going on to waiver the remaining Rs.2lakh below loans by the time of 15th, August.

This Goverment allocated Rs.72000crore for Agriculture which is highest when compare to the allocations made by previous governments. Keeping the promise given during election campaign before one year after coming to power is really a great achievement for the Government. That to single time settlement is really created a history. Immediately after coming to power implementing this huge promise is not possible not only for this government but also for any other party if came to power. To implement this important promise it took seven months for the government. It is said that farming is nothing but playing a gambling. The hide and seek monsoons always plays with the lives of the farmers. Even if one day non-cooperation of nature may causes heavy losses for the farmers. Since sowing the seeds till harvesting a farmer have to totally depend on nature. He has to depend on the farming profession which is totally depends on his hard work where the result is not his hand. That means in any other profession result is proportional to the hard work and strategy followed. In agriculture even hard work is done, farmer has to depend on nature to get proper result for his work done. This is the main reason which is transforming the agriculture into gambling. In such a situation where there is no control on production, a farmer has to struggle to produce his agriculture products. At every stage he has to invest money required at that stage. He can't compromise on his investment even the result is uncertain. After investing required amount, he has to wait with tension filled eyes for his crop yield. Every time he has to struggle to get at-least what he had invested. When nature is not favourable, the return of investment becomes most important because farmer has to repay his loans taken. Every year he waits for months together with the hope of getting profit. At the same time he remains in lot of tension to repay his loans taken. If crop failure occurs due to non support of nature, to repay his loans he will has only one option, sell out his land. Once he lost his land never able to get it back. This is the problem faced by almost every farmer. In this juncture government came forward to waiver of farmer loans.

## Totally dependent on nature

Traditionally farmers have one belief that, when totally relayed on land and nature with full belief they never deceive them. This belief only forces the farmer to go for loans for his investment. With total belief on his land, farmer never cares anybody and moves on his own way without caring the hurdles he face. With his persistent efforts and without losing hope a farmer every year moves his steps forward in cultivating his land. He totally relies on his farm produce to repay his loans. Exactly at this juncture fortune plays hide and seek making his future uncertain. This is the tragic story of a farmer. Now Telanagana Government came forward to relieve the farmer from his burden of loans with its loan waiver scheme. By implementing this scheme, CM Revanth gave the farmer an opportunity to sleep without any tension of repayment of this loan. At the time of election campaign Congress party gave assurance to farmers to waiver of Rs.2lakh below loans. Now



Revanth Reddy kept his promise and relieved the farmers from their loans.

## Some faults may be there

In this process of repayment there is every possibility of some faults may occur. There are allegations that in some places no waiver of loans took place. All these problems will set right within few days. On the day of waiver of loans CM Revanth Reddy fell in some excitement. Speaking on this occasion 'this day remains in my life like remarkable achievement. With the repayment of these loans government is now able to create confidence among the people on implementing the six assurances given. Really speaking Revanth Reddy gave assurance to waive of Rs.2lakh below loans at a time. Now without analysing how it became possible for Revanth Reddy for waiving the loans at one time, the opposition parties began to make allegations on the government which is nothing but plucking the feathers on chicken's egg. Especially BRS party has losing its influence among the people by making such baseless allegations. It seems these opposition parties now unable to understand the loan waiver. Congress party gave its assurance to waive of Rs.2lakh below loans is the fact but all the farmers won't have the same amount of loan. Some may have Rs.10000 or Rs.20000. Like that the amount of loan taken by every farmer is different. The amount may vary from Rs.10000 to Rs.2lakh. At first state government waive off the loans up to Rs.1lakh. That means the farmers who has taken loans up to Rs.1lakh were get relief from their loans. Here what says Congress party saying is now up to Rs.1lakh loan waiver occurred at single time, if these loans repaid in two instalments then it will not come under single time settlement. Without understanding this logic BRS is unnecessarily making allegations against the government, Congress is making its counter attack.

## Rs.1lakh loans waiver completed

Without understanding the fact if BRS goes on making allegations they will create negative impact on it. The remaining loan waiver finishes by 15th, August. Among six promises given loan waiver is the most important one which assured by Revanth Reddy in his 84 election meetings last year. Immediately after coming to power it was not become possible for the government to implement this scheme because of Parliament elections held within three months after new government came into power. So at that time Revanth Reddy assured that by 15th August waiver of Rs.2lakh below loans will be implemented. Revath determined to implement this promise at any cost, which was not possible by BRS government in its ten years tenure. Total 40lakh above farmers have taken below Rs.1lakh loans. All these families get relieved from their loans. Without understanding this fact BRS wants to create problem for its political gain. Congress now is counter attacking the BRS for its baseless allegations.

Scan QR to hear and read this news in our Netidhatri

నేటిధాత్రి ® TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నిష్పక్షపాత వార్తల నిజరూపం
మంగళవారం 30-07-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 101 రూ॥ 6.00

## గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



7 లో



# పవర్ ఫైట్

## విద్యుత్ పై అసెంబ్లీలో మాటల యుద్ధం



### కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడే.. రేవంత్‌లా సంచులు మోసే చంద్రుడు కాదు

- మీటర్ల విషయంలో సీఎం రేవంత్ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి
- రేవంత్ రెడ్డి సంచులు మోసి జైలుకు పోయినప్పుడే ఈ సభలోనే ఉన్నా : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి
- హెల్ప్ లైన్‌కు ఫోన్ చేస్తే.. కేసులు పెట్టి జైలుకు పంపించే గొప్ప ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బావుల వద్ద మీటర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నిప్పులు చెరిగారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడారు. మొన్న ఇదే సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రూ. 30 వేల కోట్ల నష్టానికి సిద్ధపడ్డాం కానీ.. బోరు బావుల వద్ద మీటర్లు పెట్టలేదు అని గుర్తు చేశారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హరీశ్‌రావు మాట్లాడింది తప్పని చెప్పారు. కేసీఆర్, మోదీ సంతకాలు పెట్టారని కొలంబస్, వాస్కోడిగామా లాగా రేవంత్ రెడ్డి ఒక పత్రం పట్టుకొచ్చారు. కొన్ని పదాలు డిలీట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి చదివారు అని గుర్తు చేశారు.
హరీశ్‌రావు కేవలం ఉదయ్ పథకం గురించి చెప్పారు. ఈ పథకంలో 27 రాష్ట్రాలు చేరాయి. ఈ పథకం డిస్కలం ఆర్థిక పరిస్థితిని సరిదిద్దడానికి తీసుకొచ్చారు. ఉదయ్ పథకంలో మా కంటే ముందే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు చేరాయి. ఆ తర్వాత మేం కూడా చేరాం.. సీఎం ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.
2014కు ముందు 24 గంటల విద్యుత్ ఇస్తే.. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రం అంధకారం అయిందని రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఒక్క ట్రాన్స్‌ఫార్మర్, పోల్స్ పెట్టలేదని చెబుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత ఇండ్ల మీద నుంచి విద్యుత్ లైన్లు వెళ్లలేదు. 2014కు ముంద కరెంట్ లైన్ల

14 లో

### విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

- విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు
- కమిషన్ రద్దు చేయాలని కెసిఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు
- విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు
- అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు

14 లో

### విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టారు: రాజగోపాల్ రెడ్డి

- గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది
- వ్యక్తిగత దూషణలతో ఒక్కసారిగా అసెంబ్లీ వేడెక్కింది
- జగదీశ్‌రెడ్డికి క్రిమినల్ రికార్డు ఉంది: మంత్రి కోమటిరెడ్డి ఆరోపణ
- హత్యకేసులో జగదీశ్‌రెడ్డి 16 ఏళ్లు కోర్టు చుట్టూ తిరిగారు
- మంత్రి కోమటిరెడ్డి

14 లో

## మందబలంతో సీఎం రేవంత్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు



- రేవంత్ పీసీసీ చీఫ్ అయినా.. సీఎం అయినా అది కేసీఆర్ పుణ్యమే.. స్పష్టం చేసిన హరీశ్‌రావు
- పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా.. రేవంత్ అబద్దాలు మాట్లాడుతున్నారు
- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా.. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సభా నాయకుడు ఇతర సభ్యులకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.
గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా

7 లో



## ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌వన్నీ గొప్పలే..!

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ రంగంపై చర్చ కొనసా గుతోంది.

14 లో

## ఢిల్లీ ఐఎఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం

- సుప్రీంలో పిటిషన్ వేసిన విద్యార్థులు
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని

7 లో



## మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

### సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేల వినతి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేలు వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ టీ బ్రేక్ సమయంలో అద్దూరి లక్ష్మణ్, కవంపల్లి సత్యనారాయణ, మందుల సామ్యేల్, లక్ష్మీ కాంతారావు, వేముల వీరేశం.. సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలో

14 లో

## హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ ఎక్కడ..?

### ఒకే రోజు 3 హత్యలా..? రేవంత్ సర్కార్‌పై అక్బరుద్దీన్ ఓవైసీ ధ్వజం



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలం అయ్యాయని, రోజురోజుకు నేరాలు పెరిగిపోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ధ్వజమెత్తారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడారు.
హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య గురించి నిన్న నేను, హరీష్ రావు మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రి పేర్కొన్నారు. మళ్లీ నిన్న నగరంలో

7 లో

## తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం



- జిఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల గుర్తింపు
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌పై కేసు నమోదు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసారు. కమర్షియల్ ట్యాక్స్ ఇన్‌పుట్ ట్యాక్స్

7 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
30-07-2024 మంగళవారం

## పునరావాస కేంద్రాలను పర్యవేక్షించిన మండల కాంగ్రెస్ నాయకులు

**భద్రాచలం, నేటిధాత్రి :**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు చర్ల రోడ్ నన్నపనేని స్కూల్ నందు పునరావస కేంద్రాన్ని పర్యవేక్షించిన భద్రాచలం మండల కాంగ్రెస్ నాయకులు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఫోన్ ద్వారా నిర్వాసితులతో మాట్లాడినారు. భోజనం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా



రాము, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, బత్తుల శ్రీను, ఒగ్గే రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుని మృతి

**లక్షెట్టిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:**

పట్టణంలోని గోదావరిరోడ్డు రాంనగర్ కు చెందిన గాధనవేని తిరుపతి అనే 25సంవత్సరాల యువకుడు ఇంట్లో స్లాబ్ కింద ఉండే సీలింగు ఫ్యాన్ కొండికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతుడు ఇంటర్ వరకు చదివి ప్రస్తుతం సెంట్రిగ్ పని చేసుకుంటున్నాడు. తన అన్న ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడు కూడా రెండుసార్లు ఆర్మ్ ఉద్యోగ కోసం దరకాస్తూ చేసుకొని రన్నింగ్ లో క్వాలిఫై కాలేకపోయాడు. దానితో చాలా బాధపడుతూ దిగులుగా ఉండేవాడు. అన్నకి ఉద్యోగం వచ్చి సెటిల్ అయ్యాడు తనకి ఉద్యోగం రావడం లేదంటూ బాదపడితే ఇంట్లో వాళ్ళు నచ్చజెప్పేవాళ్ళు. అదేక్రమంలో నిన్న అనగా ఆదివారం రాత్రి కూడా బాధపడితే ఇంట్లో వాళ్ళు ఓదార్చి వెళ్లి పడుకోమని చెప్పగా గదిలోకి వేళ్లి గడియ పెట్టుకొని పడుకున్నాడు. ఈరోజు ఉదయం మృతుడు లెవలేదని ఇంట్లో వాలు తలుపు కొడితే తీయలేదు స్థానికులను పిలిచి తలుపు పగులకొట్టి చూసేసరికి ఉరికి వేలాడుతూ చనిపోయి ఉన్నాడు. మృతుడి తండ్రి కొమురయ్య పిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్సై సతీష్ కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంది.





# ఏజెన్సీ పల్లెల్లో విజృంభిస్తున్న విష జ్వరాల పంజా..

- పలుచోట్ల నమోదవుతున్న కేసులు
- వానకాలం సీజన్ కావడంతో గ్రామాలల్లో ప్రజల జాగ్రత్తగా ఉండాలి
- పగడిపూట కుట్టే దోమలతో తస్మాత్ జాగ్రత్త
- వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రజలకు ప్రధానం

**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**

ఏజెన్సీ ప్రాంతాలలో విష జ్వరాల పంజా మారు మోగిస్తున్నాయి మొన్నటి వరకు ఎండల తీవ్రతకు అల్లాడిపోయిన ప్రజలు ఒక్కసారి వాతావరణం మార్పు కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాలలో విష జ్వరాల కేసులు నమోదవుతున్నాయి వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రోగాల బారిన పడి ప్రజలు ఆస్పత్రులకు క్యూ లైన్లు కడుతున్నారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా చల్లబడిన వాతావరణం కారణంగా రోగకారకాలు ప్రజలకు పెనుముప్పుగా తయారవడంతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ ఫీవర్ వ్యాధులతో జనం ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు వర్షాకాలం సీజన్ కావడంతో ప్రజలు కనీస జాగ్రత్తలు తీసుకోకపోతే ఎక్కువ మొత్తంలో రోగాల బారిన పడే అవకాశం ఉంది

### పగటిపూట కుట్టే దోమలతో చాలా ప్రమాదం..

పగటిపూట కుట్టే దోమల్లో ఈ డేస్ ఈజీ అనే ఆడదోమా ప్రమాద బారిన పడే అవకాశం ఉందని తెలుస్తుంది దీని లార్వ ద్వారా చికెన్ గున్య వ్యాధి సోకి జ్వరం కీళ్ల నొప్పులు ఒళ్ళు నొప్పులు ప్రజలు మంచాన బారిన పడే అవకాశం ఉంటుంది

### వ్యాధులు సోకకుండా తగు నియమాలు పాటించాలి..

ఏజెన్సీలో ప్రతి మారుమూల గ్రామాలలో వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది ముఖ్యంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడంతో పాటు సైడ్ వీధులలో మురికి నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి.

రోడ్లపై అమ్ముతున్న తిను బండారాలను పిల్లలకు దూరంగా ఉంచి ఇంట్లో వండిన వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి త్రాగే నీరుని బాగా మరిగించి వడగట్టి చల్లార్చిన నీటిని త్రాగాలి వీలైనంత తాజా కూరగాయలను వాడటం వలన రోగాల బారిన పడకుండా అవకాశం ఉంటుంది..

## ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితుల పట్ల సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం

### ఆదుకోమంటూ ఎమ్మెల్యేను అభ్యర్థించిన గుత్తేదారు పల్లె భూనిర్వాసితులు

**జైపూర్, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని రామారావు పేట గ్రామపంచాయతీ అనుసంధాన గ్రామం గుత్తదారుపల్లె ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితులు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని కలిసి తమని ఆదుకోవాలి అంటూ వినతి పత్రం అందజేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే గుత్తేదారుపల్లె గ్రామం ప్రజలు సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు కింద తమ భూములను పూర్తిగా కోల్పోవడం జరిగిందని, ప్రభుత్వం నిర్వహించిన సర్వేలు నష్టపరిహారానికి తామంతా అర్హులుగా నిర్ధారించినప్పటికి సింగరేణి యాజమాన్యం చిన్నచిన్న కారణాలను చూపిస్తూ సుమారు 25 కుటుంబాలకు రావలసిన నష్టపరిహారాన్ని నిలిపివేయడం జరిగిందనీ, గ్రామంలోని 130 కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోయినప్పటికీ నష్టపరిహారం పొందని మా కుటుంబాలన్నీ ఎటు వెళ్లాలో తెలియక అక్కడే ఉండిపోయామని, ఓపెన్ కాస్ట్ నిర్వహణ వలన ప్రతినిత్యం చుట్టూ దుమ్ము ,ధూళి ,భీకర పేలుళ్ల శబ్దాలతో భయభ్రాంతులకు గురవుతున్నామని, బండ రాళ్లు ఇండ్లపై విరుచుకుపడుతుంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని



జీవిస్తున్నామని, నీటి వసతి లేక సరైన రోడ్డు సౌకర్యం, సక్రమమైన విద్యుత్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాలాగే నష్టపోయిన పక్క గ్రామం అయినటువంటి సింగపూర్ గ్రామస్తులకు కుటుంబానికి ఒక గుంట భూమి చొప్పున కేటాయించి సింగరేణి యాజమాన్యం వారిని ఖాళీ చేయించడం జరిగిందని, అదేవిధంగా మా కుటుంబాలకు కూడా ఒక గుంట భూమి చొప్పున భూమిని కేటాయించి ఆదుకోవాలని, స్థలం కేటాయిస్తే గ్రామాన్ని వదిలి వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. సింగరేణి వారు ప్రతిపాదించిన సింగరేణి క్వార్టర్స్ కుటుంబానికి ఒకటి చొప్పున తాత్కాలికంగా కేటాయించకుండా శాశ్వతంగా మా పేర్లు మీద అందించే విధంగా చూడాలని, నిరుపేద కుటుంబాలైనా మాకు తగు న్యాయం జరిగే విధంగా సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఆదుకోవాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి విన్నవించుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి సమస్యపై సానుకూలంగా స్పందించి వెంటనే మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ తో మాట్లాడడం జరిగింది. ఈ సమస్యపై చర్చించడానికి బాధితులకు కలెక్టర్ సమయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 25 కుటుంబాల గుత్తేదారుపల్లె భూ నిర్వాసితులు పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన టీఎస్‌జేయు

**భూపాలపల్లి, నేటిధాత్రి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కవరేజికి వచ్చిన ఓ జర్నలిస్ట్ పైవచ్చేసిన వాఖ్యలను,దురుసుగా ప్రవర్తించిన తీరును తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించారు.సోమవారం భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టి ఎస్ జేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి జల్దిరమేష్,రాష్ట్ర నాయకులు పావుశెట్టి శ్రీనివాస్ లు మాట్లాడుతూ కాళేశ్వరం సందర్శనకు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు గత శుక్రవారం పర్యటించిన నేపథ్యంలో కవరేజ్ కి వచ్చిన జర్నలిస్ట్ పై దురుసుగా ప్రవర్తించడం బాధాకరం




అన్నారు.ఎన్నో కష్టనష్టాలకోర్చి ప్రజల సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లేందు జర్నలిస్ట్ లు పాటుపడుతుంటే మాజీ మంత్రి,ఎమ్మెల్యే హొదా మరిచి జర్నలిస్టులను చులకనగా చూడటాన్ని జర్నలిస్ట్ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.సదరు జర్నలిస్ట్ పై జగదీష్ రెడ్డి చేసిన వాఖ్యలను భేరాషుతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జర్నలిస్ట్ ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా అసెంబ్లీలో జర్నలిస్ట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన జర్నలిస్టుల పక్షాన నిలిచిన కొత్తగూడెం ఎమ్మలే కూనంనేని సాంబశివరావుకు టీఎస్ జేయు పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో టీఎస్ జేయు నాయకులు మారపెల్లి చంద్రమౌళి,కనుకుల దేవేందర్,శేఖర్ నానీ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు చదువుకు..ప్రజలు వైద్యానికి...దూరమవుతున్నారు

- 5 కి.మీ వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది
- జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి.
- సీపీఐఎంఎల్, విసీకే పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో

**చిట్యాల, నేటిధాత్రి :**

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కైలాపూర్ గ్రామపంచాయతీ శివారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న శాంతి నగర్లో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చెయ్యాలని అంగవాడి పర్మినెంట్ బిల్డింగ్ మరియు హెల్త్ క్యాంపు నిర్వహించాలి, ప్రవేట్ స్కూల్స్ టాటాఏసీలను నిషేదిహించాలి ,మౌలికవసతులు కల్పించలని డిమాండ్‌తో శాంతినగర్ ప్రజలతో విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించడం జరిగింది, అని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, వీసీకే పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అంబాల అనిల్ అన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శాంతినగర్‌లో విద్య వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు వాళ్ళ పిల్లలను పాఠశాలలకు పంపించాలాంటి అటు 5 కిలోమీటర్ల దూరం లో ఉన్న చిట్యాలకు ఇటు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న టేకుమట్లకు ప్రాథమిక పాఠశాలకు పిల్లలు



బస్సుకు వెళ్తున్నారు బస్సులు కూడ ఆపడం లేదు ప్రైవేట్ స్కూల్స్ అయినాఅటవంటి యాజమాన్యం ప్రయివేట్ వాహనాల్లో విద్యార్థులను తీసుకెళ్తున్నారు ప్రయివేట్ యాజమాన్యం స్కూల్స్‌పై చెర్యలు తీసుకోవాలని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే స్థానిక ప్రజలతో విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దర్న నిర్వహిస్తామని తెలియేజెస్తున్నాము ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు చేరిపెల్లి విజయ్ వి సి కె గ్రామ అధ్యక్షులు పర్లపెల్లి శ్రీకాంత్ శాంతినగర్ గ్రామ ప్రజలు రాంబాబు నవీన్ కిషన్ లాసమయ్య శ్రీను ఇస్తారీ లక్ష్మి జేయమ్మ సరోజన అర్షణ విజయ కాంతమ్మ అనూష మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంచర్ల చంద్రశేఖర రావు దంపతులకు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**

కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన పరిషత్ పాలకవర్గ పదవీ వీడ్కోలు ఆత్మీయ సన్మానోత్సవంలో జడ్పీపీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు దంపతులను సన్మానించిన రాష్ట్ర మాల మహానాడు సెక్రటరీ జనరల్ మరియు



కాంగ్రెస్ పార్టీ నాయకులు . మధుసూదన్ రావు (చిన్ని ), బీసీ సంఘ నాయకులు జె . శ్రీనివాస్, మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంగం అధ్యక్షులు ముత్యాల హనుమంతరావు, మోదుగు వెంకట్ రెడ్డి, కృష్ణ, దేవస్వామి, నరేష్, సమ్మయ్య తదితరులు.

## ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అడిగితే కోర్టుకు వెళ్ళమన్న ఎమ్మార్వో

### బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్

**రామడుగు, నేటిధాత్రి:**

అవసరాలు నిమిత్తం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం గత కొద్ది రోజుల క్రితం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ గౌడ్ రామడుగు తాహశీల్దార్ కార్యాలయాన్ని అర్జీ పెట్టుకోగా తహశీల్దార్ భాస్కర్ కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ కావాలంటే కోర్టుకు వెళ్ళాలని ఉచిత సలహా ఇచ్చారని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గోపాలరావుపేట గ్రామంలో సోమవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన గోడును వెళ్ళపోశారు. కుటుంబ అవసరాల నిమిత్తం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అర్జీ పెట్టుకుంటే తహశీల్దార్ బ్యాంకు లావాదేవీల కోసమే కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ జారీ చేస్తామని, మరి ఏఇతర పనులకు సర్టిఫికెట్ జారీ చేయమని ఇతర పనులకు సర్టిఫికెట్ కావాలంటే కోర్టును ఆశ్రయించమనడం చాలా బాధాకరమన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో కోర్టులు ఆశ్రయిస్తే ఉన్న సమయం దానికి వృధా



అవుతుందని తరువాత సర్టిఫికెట్ వస్తే అది దేనికి పనిచేయదన్నారు. అధికారులు జారీ చేయాల్సిన సర్టిఫికెట్ దానిని కోర్టు ద్వారా తీసుకోమనడం ఎంతవరకు సమంజసమనన్నారు. దీనిపై ఇప్పటికైనా పైఅధికారులు స్పందించి మాసమస్యను పరిష్కరించగలరని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జయబేరి మోగిస్తుంది

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**

త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండలంలో అత్యధిక స్థానాలను గెలుచుకొని జయబేరి మోగిస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశామని అన్నారు. అలాగే జులై నెల చివరి వరకు లక్షన్నర రుణమాఫీ రైతులకు పూర్తి చేసి ఆగస్టు మాసంలో సంపూర్ణ రెండు లక్షల రుణమాఫీ అవుతుందని ఆగస్టు నెలలో అర్హులైన లబ్ధిదారుల పేర్లను ప్రకటించి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తామని అన్నారు. మహిళల ఆర్థిక స్వలంబన కొరకు ప్రతి నెల 2500 రూపాయల పథకాన్ని త్వరలో ప్రారంభించి ఎన్నికల హామీలను రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పూర్తి చేస్తారని, ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో



అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా పట్టం కడతారని ఎండి సాహెబ్ హుస్సేన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అక్రిడేషన్ లేని వారికి విలేకరుల సంఘం సిఫారసు లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**వనపర్తి, నేటిధాత్రి :**

అక్రిడేషన్ కార్డు సంబంధం విలేకరుల సంఘాల సీఫారస్ లేకుండా వివిధ దిన పత్రికలలో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే విలేకరుల అందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని . తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ రాష్ట్ర మంత్రివర్గం. తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం. ఎమ్మెల్యేలు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి వనపర్తి లో పనిచేసే విలేకరులందరికీ ఇండ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయించి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఉచితంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వనపర్తిలో ఖాదర్ విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. వనపర్తి పట్టణంలో గతంలో శ్రీనివాసపూర్ శివారులో విలేకరులకు ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలాలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డ్ కేటాయించారని తె.లిపార్. అప్పుడు అన్ని అర్హతలు ఉన్న సీనియర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకుండా అన్యాయానికి గురి చేశారని అయిన తెలిపారు . మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పి .ఏ కొంతమంది విలేకరుల సంఘాల కమిటీ నాయకులతో వివరాలు సేకరించి ఇళ్ల పట్టాలు పంపిణీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి పంపిణీ చేశారని అన్నారు. అప్పుడు కొంతమంది అక్రిడేషన్ ఉన్న విలేకరులకు ఇండిపెండెంట్ విలేకరులకు. అక్రిడేషన్ లేని సీనియర్ విలేకరు లకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా మొండి చేయిచూపారని ఆవేదన వ్యక్తంచేశారు . అప్పట్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై వనపర్తి విలేకరులు కొంత వ్యతిరేకతలో ఉన్నారని అన్నారు. ప్లాట్లు రాని విలేకరులు అప్పటి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కు ఫిర్యాదు చేశారని తెలిపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అప్పటికప్పుడు ప్లాట్లు రాని కొంతమంది విలేకరులకు పట్టాలు ఇప్పించారని ఖాదర్ తెలిపారు .అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తూడి మెగారెడ్డి అక్రిడేషన్ సంబంధం లేకుండా వనపర్తిలో విలేకరులందరికీ స్థలం కొనుగోలు చేసి ఇండ్ల స్థలాలు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వం ద్వారా 5 లక్షలు ఉచితంగా ఇప్పించి ఇల్లు నిర్మించుకోవడానికి ఆదుకుంటామని అప్పట్లో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి పత్రికా ప్రకటనలు ఇప్పించారని ఖాదర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వివిధ దినపత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే విలేకరుల అందర్నీ గుండెల్లో పెట్టుకుని ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం




అధికారము లోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని అయిన పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. విలేకరులకు ఇండ్ల స్థలాలు చిన్న పత్రికలకు అక్రిడేషన్ కార్డులు అక్రిడేషన్ కార్డు సంబంధం లేకుండా విలేకరులుగా దిన పత్రికలలో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే విలేకరులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని అదేవిధంగా హెల్త్ కార్డులు విలేకరుల కుటుంబ సభ్యులందరికీ అప్పట్లో టీపీసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. పక్క జిల్లా నాగర్ కర్నూల్ పట్టణంలో అక్రిడేషన్ కార్డు సంబంధం లేకుండా విలేకరుల సంఘాలకు సంబంధాలు లేకుండా విలేకరుల అందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ప్రభుత్వం పంపిణీ చేయించి ఆదుకున్నారని అన్నారు. అప్పట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పనిచేస్తున్న విలేకరులందరూ హర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. వనపర్తి లో విలేకరుల అందరికి విలేకరుల సంఘాలతో సంబంము లేకుండా విలేకరుల లు గా పని చేస్తునారా లేదా అని డీ. పీ ఆర్ ఓ ద్వార సమాచారం సేకరి%శీ%చి విలేకరులకు ఇండ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వై స్ చైర్మన్ చిన్నారెడ్డి కలెక్టర్ కు ఖాదర్ విజ్ఞప్తి చేశారు.

## దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గద్దల మహేందర్

**దూల్మిట్ట.. నేటిధాత్రి :**

దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గద్దల మహేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం కల్పించిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, మరియు చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి కి, ఈ ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల సాయిలు



కి, మరియు పార్టీ మిత్రులు ప్రజలకు, కృతజ్ఞతలు తెలుపుతూ, ఎన్నిక సందర్భంగా ప్రజలకు పార్టీకి అనుసంధానంగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పార్టీ ఎదుగుదలకు నిరంతరం శ్రమిస్తూ, ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తానని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**

జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో పలుగుగుట్టతండాకి చెందిన కేతావత్ చంద్రి(90) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఘునందన్, రాంగోపాల్, పరమేష్, మోహన్, సూర్య, రమేష్, చందు, గోపి సింగ్, సాక్రియా, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
30-07-2024 ఆదివారం

# రైల్వే బ్రిడ్జి వద్ద బారాసా కార్యకర్తల అరెస్ట్



**రామగుండము, నేటిధాత్రి :** గత కొన్ని నెలలుగా పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బారాసా నాయకుడు కౌశిక హరి బసంతనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ని సందర్శించి వారం రోజులోగా ప్రారంబించాలని డిమాండ్. సోమవారం ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వగా... కార్మిక సంఘాల నేత కౌశిక హరిని ఉదయమే పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కాగా ఆ పిలుపునందుకున్న బారాసా పార్టీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి అంతర్గం పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ వెంకన్నకు ఘన సన్మానం



**నేటిధాత్రి, వరంగల్ :** వరంగల్ మహానగరపాలక సంస్థలో అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్‌గా పనిచేస్తున్న భానోతు వెంకన్న నాయక్ వరంగల్ బల్దియా నుండి జిహెచ్ఎంసికి పదోన్నతిపై బదిలీ కావడంతో గ్రేటర్ వరంగల్ లోని గోర్ బంజారా పలు సంఘాలు శాలువాతో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆదివారం హన్మకొండ లోని జిఎస్ కన్వెన్షన్ హాల్లో గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర నాయకులు అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ., సిటీ ప్లానర్ వెంకన్న నాయక్ తన వృత్తిని దైవంగా భావించి , విశిష్ట సేవలు అందించి , గోర్ బంజారా జాతికి సైతం సేవలు అందిస్తూ, జాతి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్తూ , రానున్న రోజుల్లో జాతి ప్రాముఖ్యతను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.( గోర్ బోలీ) బంజార భాషను 8 వ షెడ్యూల్‌లో చేర్చె విధంగా బంజారాలు ఐక్యతగా ఉండి పోరాడాలని కోరారు.సన్మాన గ్రహీత అడిషనల్ చీఫ్ సిటి ప్లానర్ భానోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ... ఎక్కడ పుట్టిన ఎక్కడ పెరిగిన బంజారా జాతి సంప్రదాయాలను మరిచిపోకూడదని, గోర్ బోలిని, సీత్ల, తీజ్ పండగలను ప్రపంచంలోనీ అగ్రదేశాల్లో ఉద్యోగరీత్యా స్థిరపడిన వారు సైతం జరుపుకొని తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారని, రానున్న రోజుల్లో గోర్ బంజారాలు ఐక్యతగా ఉండి తమ హక్కులను రాష్ట్రం, కేంద్రంలో రావాల్సిన తమ యొక్క వాటాలను సాధించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాగ్య నాయక్, రాష్ట్ర తహసిల్దార్ ల సంఘం ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ చౌహన్, గోర్ సేనా రాష్ట్ర అధ్యక్షులు బాణోతు కిరణ్,గోర్ సిక్వాడి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కున్సోత్ హాట్య నాయక్, ఎస్బిఐ ఏజీఎం శంకర్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ తేజావత్ బాలాజీ నాయక్ , కో-ఆపరేటివ్ యాకుబ్ నాయక్, తెలుగు పీఠాధిపతి భూక్యా బాబురావు, మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధావత్ రాజు నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఎన్. నాయక్, భూక్యా సాంబయ్య నాయక్ ,జెడ్. రాందాస్, గోర్ మాటి మలావ్ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంఈఓ రాములు నాయక్, రవీందర్ నాయక్, భూఖ్య మల్సూర్ అసిస్టెంట్ ఇంజనీర్, మహేశ్వర్ నాయక్, ఎస్ ఐ గంగు నాయక్, వాల్య నాయక్, సన్మాన కార్యక్రమ నిర్వాహకులు గోరు బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం కోశాధికారి గుగులోతు తిరుపతి, సహాయ కార్యదర్శి వినేష్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్ ,బిజెపి నాయకులు మాలోతునాను నాయక్, గుగులోత్ మదన్, బాదా వత్ ప్రదీప్, ఆర్టీసి సజ్జన్ నాయక్, గోపాల్పురం సేవాలాల్ దేవాల కమిటీ సభ్యులు జవహర్లాల్, జవహర్, రామ్ చంద్రు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్లు జవహర్లాల్, ఉషన్ నాయక్ , డా.చందు,గోర్ బంజార ప్రముఖులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్ల ప్రైవేట్ దందా?





- రోజు రోజుకు పెరుగుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రైవేట్ వ్యాపారాలు?
- చేసేది ప్రభుత్వ టీచర్ ఉద్యోగం, నెల నెలా జీతం తీసుకుంటూ, కొందరు చిట్టీల పేరుతో అక్రమ దందా?
- వేలల్లో జీతం సరిపోనట్టు.., మరికొందరు మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం, చిట్స్ దందా, ఎలక్ట్రానిక్ వాహనాల మల్టీ మార్కెటింగ్, వాటర్ మిషన్ల ప్రమోట్, ఇంట్లో వాళ్ల పేరుతో ప్రైవేట్ ఇన్సూరెన్స్ ఏజెంట్లుగా చలామణి
- ప్రభుత్వ స్కూల్స్ లో కొరవడిన పర్యవేక్షణ, పాఠాలు బోధించే ఉపాధ్యాయులు వ్యాపారంలో దూసుకెళ్తున్న వైనం?
- కొందరు టీచర్లకు సైడ్ వ్యాపారంలో ఉన్న ఆసక్తి,.. తాను పనిచేసే స్కూల్లో, స్కూల్లో బోధించే పాఠాల మీద, స్కూల్ లో చదివే పిల్లల భవిష్యత్ పై లేదు అనే చెప్పొచ్చు
- జిల్లా స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, వార్తలు రాసే జర్నలిస్టుల పైన తమ అక్కసు వెళ్ళగక్కడం తప్ప చర్యలు శూన్యం
- ప్రైవేట్ స్కూళ్లలో పెట్టుబడులు..? యూనియన్ల ముసుగులో స్కూళ్లకు దుమ్మా.., మామూళ్ల మత్తే కారణమా..?
- నగరంలో ప్రభుత్వ టీచర్ చిట్టీల పేరుతో ఘరానా మోసం, కేసు నమోదు
- బాధితుడి పిర్యాదు మేరకు, టీచర్ కటకటాల పాలు. తాజాగా హానుమకొండ జిల్లాలో వెలుగులోకి వచ్చిన ఘటన

**నేటిధాత్రి, వరంగల్ :** వారంతా ఉపాధ్యాయులు, చేసేది ప్రభుత్వ ఉద్యోగం, నెల నెలా జీతం తీసుకుంటూ స్కూల్ కొరకు, స్కూల్లో ఉన్న పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడుతూ, వారు పనిచేసే స్కూల్ కు పేరు తీసుకొచ్చే విధంగా కష్టపడుతూ, సొంత డబ్బులు సైతం ఖర్చు చేసి పిల్లలకు సహాయం చేస్తున్న ఉపాధ్యాయులు కొందరు ఉన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు నిత్యం బోధించే విధానం, రోజు చెప్పే పాఠాలు, వారు బోధించే విధానం కాలానికి అనుగుణంగా నేర్చుకుంటూ నిత్యవిద్యార్థి లాగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొందరు ఉన్నారు వరంగల్లో..., కానీ మరో వైపు "చిట్టీ"ల వ్యాపారం పేరుతో కొందరు మాత్రం అక్రమ దందా చేస్తున్నారు. వేలల్లో వీళ్లకు వచ్చే జీతం సరిపోనట్టు.., ఇంకొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారం, చిట్స్ దందా, ఎలక్ట్రానిక్ వాహనాల మల్టీ మార్కెటింగ్, వాటర్ మిషన్ల ప్రమోట్, ఇంట్లో వాళ్ల పేరుతో ప్రైవేట్ ఇన్సూరెన్స్ ఏజెంట్లుగా చలామణి అవుతూ, వారు వ్యాపారులా? లేకా ప్రభుత్వ టీచర్లా? అనే విషయం కూడా మర్చిపోతున్నారు. దీనికి తోడు ప్రభుత్వ స్కూల్స్‌లో కొరవడిన పర్యవేక్షణ, జిల్లా స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, వార్తలు రాసే జర్నలిస్టుల పైన తమ అక్కసు వెళ్ళగక్కడం చేస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు అనేది వాస్తవం. ఇలాంటి అధికారులు ఉన్నంతవరకు ప్రభుత్వ పాఠశాలలో విద్య మెరుగుపడదు. పాఠాలు బోధించే ఉపాధ్యాయులు, వ్యాపారంలో దూసుకెళ్తున్న వైనం వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా వినిపిస్తున్నాయి. కొందరు టీచర్లకు సైడ్ వ్యాపారంలో ఉన్న ఆసక్తి, తాను పనిచేసే స్కూల్లో, స్కూల్లో బోధించే పాఠాల మీద, స్కూల్ లో చదివే పిల్లల భవిష్యత్ పై లేదు అనే చెప్పొచ్చు. ఇలాంటి వారి పట్ల తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యూనియన్ల ముసుగులో స్కూళ్లకు దుమ్మా..

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో యూనియన్ల పాత్ర అత్యంత కీలకమైంది. విద్యాశాఖలో యూనియన్లు ఎక్కువగానే ఉండగా ఈ సంఘాలు అన్ని ఎక్కువగా సమస్యల పరిష్కారానికి ఫైట్ చేస్తూ వస్తున్నాయి. అయితే కొంతమంది టీచర్లు ఈ సంఘాల ముసుగులో స్కూళ్లకు దుమ్మా కొడుతున్నట్లు తెలుస్తోంది. యూనియన్ల పేరు చెప్పి కనీసం పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు ఉన్నాయి. ఒకవేళ వచ్చినా థంబ్ వేసి వెళ్లిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలా సంఘాల ముసుగులో కొందరు చదువులు చెప్పడం మానేసి సొంత వ్యాపారాల్లో బిజీ అవుతున్నారు. మరికొందరు టీచర్లు అయితే ఏకంగా సెలవు పెట్టకుండానే పొలిటికల్ ప్రోగ్రామ్స్ లో ప్రత్యక్షమవుతున్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో పెట్టుబడులు..?

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో కొంతమంది ప్రభుత్వ టీచర్లు బినామీల పేరుతో ప్రైవేట్ స్కూల్స్ నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచాల్సిన బాధ్యతను మరచి, వారికున్న పలుకుబడితో సొంత స్కూళ్లలో అడ్మిషన్లు పెంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి వారికి కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు కూడా తోడవడంతో మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా వీరి వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి స్కూళ్లలో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్ వంటివి ప్యాకేజీ రూపంలో అమ్ముతున్నట్లుగా సమాచారం. అయితే ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

## మామూళ్ల మత్తే కారణమా..?

హనుమకొండ జిల్లాలో ఓ ప్రభుత్వ టీచర్ అక్రమ చిట్టి వ్యాపారం చేస్తూ పోలీస్ కేసు నమోదు అయి రిమాండ్ కి వెళ్ళిన విషయం వరంగల్ ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఇది ఇలా ఉంటే, మరొక ఉపాధ్యాయుడు అయితే పొలిటికల్ పార్టీలో తిరుగుతుండడం పలు వివాదాలకు తావిస్తోంది. గతంలో ఒక ఉపాధ్యాయుడు ఏకంగా చిట్ ఫండ్ సంస్థ ఓపెన్ చేసి కొన్ని రోజులకే మూసి వేసిన ఘటనలు చర్చనీయంశంగా మారాయి. ఇటువంటి ప్రైవేట్ దందాలు చేసే టీచర్లు నెల నెలా మామూళ్లు ఇవ్వడంతో వారి వైపు కన్నెత్తి చూడరనే విమర్శలు ఉన్నాయి. అయితే వెలుగులోకి వచ్చిన ఘటనలలో కూడా అధికారులు చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి సంఘటనలపై విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## ప్రభుత్వ టీచర్ చిట్టీల పేరుతో ఘరానా మోసం, కేసు నమోదు.. బాధితుడి పిర్యాదు మేరకు, టీచర్ కటకటాల పాలు. తాజాగా హనుమకొండ జిల్లాలో వెలుగులోకి వచ్చిన ఘటన..

వరంగల్ నగరంలోని, రాంనగర్ ప్రాంతానికి చెందిన కామ మాధవి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ప్రస్తుతం హనుమకొండ జిల్లా దామెర స్కూల్ లో పని చేస్తోంది. ఆమె తన విధి నిర్వహణలో భాగంగా 2011 నుంచి 2021 వరకు హసన్ పర్తి మండలం, మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేసింది. ఆమె పని చేస్తున్న కాలంలోనే ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న దుగ్గొండి మండలం, తొగర్రాయి గ్రామానికి చెందిన అమ్మ కృష్ణ తో, "లక్ష్మీసాయి చిట్స్" అనే తన సంస్థలో చిట్టీ వేయించింది. అంతే కాకుండా ఆమె వద్ద చిట్టీ వేస్తే ఒక నెల (చివరి నెల) డబ్బులు కట్టనవసరం లేదని, మంచి లాభంతో చిట్టి డబ్బులు ఇస్తానని నమ్మ బలికింది. దీంతో కృష్ణ ప్రతి నెల రూ. 12,500 చొప్పున మొత్తం 22నెలల పాటు రూ. 2.75 లక్షలు ఆన్ లైన్ పేమెంట్ ద్వారా మాధవి, ఆమె అసిస్టెంట్ వెంకట్ కు చెల్లించాడు. చిట్టీ కమిట్ మెంట్ ప్రకారం జూన్ 2023 నాటికి రూ. 3.95 లక్షలు తిరిగి ఇవ్వాల్సి ఉంది. కానీ కృష్ణకు ఇవ్వాల్సిన డబ్బులు ఇంత వరకు తిరిగి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేసింది. దీంతో తాను మోసపోయినట్లు తెలుసుకున్న కృష్ణ, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మాధవితో పాటు ఆమె అసిస్టెంట్ వెంకట్ ను పలుమార్లు నిలదీశాడు. అయినా వారి నుంచి సరైన సమాధానం లేకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాధితుడు కృష్ణ చివరకు పోలీసులను ఆశ్రయించాడు. తనను మోసం చేసిన మాధవితో పాటు, అసిస్టెంట్ వెంకట్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని హసన్ పర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు చిట్టీ పేరుతో మోసానికి పాల్పడిన కామ మాధవి, ఆమె అసిస్టెంట్ వెంకట్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు హసన్ పర్తి సీఐ జవ్వాజి సురేష్ తెలిపారు.

కాగా అక్రమంగా చిట్టీ వ్యాపారం నిర్వహించడం నేరమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సురేష్ అన్నారు. అక్రమంగా చిట్టీలు, వడ్డీ వ్యాపారం పేరున మోసాలకు పాల్పడిన ఘటనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు.

# ఐఏఎస్ స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి : ఎన్పిఆర్డీ ఇండియా



**పరకాల, నేటిధాత్రి :** దివ్యాంగులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిని స్మితా సబర్వాల్‌పై దివ్యాంగుల హక్కుల చట్టం (2016) సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఈరోజు ఎన్పిఆర్డీ ఇండియా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేసింది.పరకాల లోని అమరధామంలో ఎన్పిఆర్డీ ఇండియా హనుమకొండ జిల్లా అధ్యక్షులు సూదమల్ల ప్రశాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు,జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ జూలై 20, 2024న ఐఏఎస్ అధికారిని స్మితా సబర్వాల్ తన ట్విట్టర్ ద్వారా వైకల్యం కారణంగా దివ్యాంగులకు సివిల్ సర్వీస్‌లలో రిజర్వేషన్లు అవసరంలేదని దివ్యాంగుల ఆత్మగౌరవం దెబ్బతినేలా,కుట్ర పూరిత వ్యాఖ్యలు చేశారని, భారత రాజ్యాంగాన్ని, పార్లమెంటు చేసిన చట్టాలను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగిన ఐఏఎస్ హోదాలో పనిచేస్తున్న స్మితా సబర్వాల్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం దివ్యాంగులను అవమానించి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయటమే అన్నారు. భారత పార్లమెంటు వికలాంగుల చట్టంను (2016) ఆమోదించి దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, వీటిని సక్రమంగా అమలుకు కృషి చేయాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారిని దివ్యాంగులను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. సమాజంలో ఇప్పటికే చులకన భావానికి గురి అవుతున్న దివ్యాంగులు ఇలాంటి వాళ్ల వల్ల మరింత క్షోభ కు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దివ్యాంగుల సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని,కుట్ర పూరిత వ్యాఖ్యలు చేసి దివ్యాంగులను అవమానపరిచిన స్మిత సబర్వాల్ పై వికలాంగుల చట్టం 2016,సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నడికుడ మండల అధ్యక్షులు గూడ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి దొగ్గెల కుమారస్వామి, తిరుపతి,నాయకురాలు శిరీష పాల్గొన్నారు.

# వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్‌పై ఆరోపణలు ఖండిస్తున్నాం

## టీఆర్విఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ మున్నా.



**నర్సంపేట, నేటిధాత్రి :** ఇటీవల తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ చర్చల్లో రాష్ట్ర మంత్రి హరీష్ రావు ఆసరా పెన్షన్ల గురించి అడగగా అందుకు మంత్రి సీతక్క ఆసరా పెన్షన్ల గురించి చెప్పకుండా అసెంబ్లీలో మాజీ వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిఆర్విఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ మున్నా ఒక ప్రకటనలో తెలిపారు. పత్రిక ప్రకటన విడుదల ద్వారా ఆయన మాట్లాడుతూ నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి పోలియో సోకి దివ్యాంగుడిగా పుట్టడమే ఆయనకు శాపమా? అని ఆవేదన వ్యక్తం చేశారు.వికలాంగుడై ఉండి రాజకీయంగా ఎదుగుతున్న సందర్భంలో చూసి ఓర్వలేక వాసుదేవారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు.విద్యార్థి నాయకునిగా గతంలో కాకతీయ యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి కీలక భూమిక పోషించి అనేకసార్లు జైలు, కేసులపాలై ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.ఆయన చైర్మన్ కాకముందు నుండి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పటి నుండి దివ్యాంగుడిగా పెన్షన్ తీసుకుంటున్నాడని రాష్ట్ర ప్రభుత్వానికి ఆసరా పెన్షన్లు సరిగా ఇవ్వడం చేతకాక కొత్తగా పెంచి ఇస్తామని చెప్పి పెన్షన్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవడానికి మార్గాలు వెతుకుతుందని మున్నా ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో తాను చైర్మన్‌గా ఉన్న సమయంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి దివ్యాంగుల పెన్షన్ రూ. 3 వేలకు అదనంగా వెయ్యి రూపాయలు కలిపి పెంచడంలో వాసుదేవరెడ్డి కృషిని వికలాంగులజాతి మరిచిపోదని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో వాసుదేవరెడ్డి ముఖ్యమంత్రి సహకారంతో దివ్యాంగుల సంక్షేమానికి దాదాపు పదివేల కోట్లకుపైగా ఖర్చుపెట్టిన చరిత్ర ఆయనకు ఉందని కార్పొరేషన్ చైర్మన్ గా తనకు వచ్చే గౌరవ వేతనాన్ని కూడా దివ్యాంగుల సమాజానికి ఖర్చు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ప్రజా సమస్యల గురించి మీడియాలో చర్చల్లో గొంతు విప్పుతున్నాడు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై కక్ష కట్టిందని రాజకీయ కుట్రలకు పాలు పడుతుందని అన్నారు.ఇలాంటి తప్పుడు ఆరోపణలకు ఆయన భయపడే వ్యక్తి కాదని సీతక్క ఆరోపణలు చేస్తే గురివింద గింజ సామెత గుర్తుకు వస్తుందని ఇతరుల మీద బురద చల్లే ముందు ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రి హోదాలో సీతక్క ప్రభుత్వంలో నిజాయితీ గానే పనిచేస్తున్నారా? అని ప్రశ్నించారు.క్యాబినెట్ మంత్రిగా ఉండి అందులో పెన్షన్ల శాఖ మంత్రిగా ఉంటూ మీ కుటుంబంలో మీ తండ్రి జగ్గయ్యపేట గ్రామంలో ధనసరి సమ్మయ్యకు ఆసరా పెన్షన్ నెలకు 2016 ఎలా తీసుకుంటున్నారు? అని ప్రశ్నించారు. అంతేకాకుండా వాళ్ళ తండ్రి మీద ఒక ఎకరం 17 గుంటల భూమికి పోడు పట్టా పాస్ పుస్తకాన్ని 13 జూలై 2023లో ఎట్లా తీసుకున్నారని అడిగారు. ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి గత 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉంటూ ప్రభుత్వ పథకాలు వారి కుటుంబ సభ్యులు తీసుకోవడం లేదా? అని ప్రశ్నించారు.రాజకీయాల్లో పూర్తి సమయాన్ని కేటాయిస్తూ ఏదో సాధించాలని దృక్పథంతో చేస్తున్న పనులు తనపై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక దివ్యంగుడిగా రాజకీయాల్లో స్థానం సాధించే వారే తక్కువ సాధించే వారిని సహకరించాలని సీతక్కకు ఉపదేశించారు.

# కార్యచరణ పై క్షేత్రస్థాయి ఉద్యోగులతో సమావేశం



## సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం

**వర్ధన్నపేట, నేటిధాత్రి :** గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి పథకాలను పరిశీలించి అధ్యయనం చేయుటకు గాను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం సోమవారం మండలంలోని ఇల్లంద గ్రామాన్ని చేరుకున్నట్లు వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. 05 గురు సభ్యులతో కూడిన ఈ బృందం 29 జూలై నుండి 03 ఆగస్టు వరకు గ్రామంలో సందర్శించి పలు ప్రభుత్వ శాఖల పనితీరును పరిశీలించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుటకుగాను ఈరోజు మండల గ్రామస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది అంతేకాకుండా గ్రామపంచాయతీ నిర్వహించే పలు రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటరత్నం ఎంపీఈఓ ధనలక్ష్మి ఏపీఓ నాగేశ్వరరావు ఏపిఎం వేణు సీసీ గోలి కొమురయ్య టిఏ రాజు పంచాయతీ కార్యదర్శి రామారావు సెర్ప్ వివోఏలు శోభ రమ్య స్రవంతి రమ అంగన్వాడి ఆశా కార్యకర్తలు మాధవి భారతి ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య విషయంలో యాది మరిచిన అధికారులు

- దోమల వ్యాప్తితో ప్రజలకు ఇబ్బందులు
- నివారణ చర్యలు చేపట్టని గ్రామపంచాయతీ అధికారులు
- స్పెషల్ ఆఫీసర్ లను నియమించిన ఫలితం శూన్యం

**పరకాల, నేటిధాత్రి :** వర్షాకాలం ప్రారంభమై నెలరోజులుగడుస్తున్నా హనుమకొండ జిల్లా పరకాల మండలంలో ఉన్న రూరల్ గ్రామాలలో ఎలాంటి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంలేదు భారీగా వర్షాల కారణంగా కొన్ని గ్రామాలలో కాలనీలు బురదమయంతో నిండిపోయాయి.మురికి కాలువలల్లో,గుంతలు పడి ఉన్న ప్రదేశాలలో నీరు నిలువఉండటం వలన ఆ ప్రదేశాలలో దోమలు ఎక్కువగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఎక్కువగా ఈ వర్షాకాల సమయంలో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెంది టైఫాయిడ్ మలేరియా లాంటి సీజనల్ జ్వరాలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంది.సర్పంచుల పదవీకాలం ముగియకముందైన అప్పుడప్పుడు బ్లీచింగ్ పౌడర్ గాని దోమల నివారణకు స్ప్రేలు గాని చేసేవారు. సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు ఆరు నెలలు గడుస్తున్న కొన్ని గ్రామాలలో ఇప్పటివరకు ఎటువంటి బ్లీచింగ్ పౌడర్లు గాని దోమలు నివారించడానికి ఎలాంటి మందులు గాని స్ప్రే చేయలేదని తమ బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్లు మరియు గ్రామపంచాయతీ అధికారులు ఎవరు కనీసం పట్టించుకున్న దాఖలు లేవని పట్టణానికి పల్లెలే పట్టుకొమ్మలని చెప్పుకోవచ్చే అధికారు లే ప్రజల ఆరోగ్యాలను పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అనారోగ్యాల భారిన పడకుండా కాపాడాలని కోరుకుంటున్నారు.



# తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసారు. కమర్షియల్ ట్యాక్స్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపులో అక్రమాలు జరిగాయని గుర్తించిన అధికారులు కేసు నమోదుచేశారు. ఈ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌తో పాటు పలువురు కీలక పాత్ర పోషించారని కేసులు నమోదు చేశారు. ఈ కుంభకోణంలో వందకోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు భావిస్తున్నారు. దాదాపు 75 కంపెనీలు ఇందులో భాగమై ఉన్నట్టు తేల్చారు. సాఫ్ట్‌వేర్ లో మార్పులు చేసి కుంభకోణానికి పాల్పడినట్టు ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలింది. ఇందులో తెలంగాణల బేవరేజెస్ కార్పొరేషన్ కూడా ఉందని సమాచారం. ఇందతా అప్పట్లో సీఎస్‌గా ఉన్న సోమేష్‌కుమార్ సూచనలతోనే ట్యాక్స్ పేమెంట్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు ఇతర చర్యలు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. అందుకే ఈ కేసులో సోమేష్‌కుమార్‌తోపాటు ఐఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, కమర్షియల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, పిలాంటో టెక్నాలజీస్‌పై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ.వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఒక్క తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారానే వాణిజ్యపన్నుల శాఖకు రూ.1,000కోట్లకుపైగా నష్టం వాటిల్లగా.. మరో 11 ప్రైవేటు సంస్థలు సుమారు రూ.400కోట్లు ఎగవేసినట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాల మేరకు.. మానవ వనరులను సరఫరా చేసే బిగ్‌లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పన్ను చెల్లించకుండానే రూ.25.51కోట్ల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుని మోసానికి పాల్పడినట్లు తేలిన నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ అంతర్గతంగా విచారణ జరిపింది. వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే ఐటీ రిటర్న్‌ల్లో అక్రమాలను గుర్తించడంతోపాటు డేటాను విశ్లేషించడం సర్వీస్‌ప్రొవైడర్ చేయాల్సిన పని. పన్నుచెల్లింపు దారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్క్రూటినీ మాడ్యూల్' గుర్తించాల్సి ఉంటుంది. కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ గుర్తించలేదు. వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత విచారణలో తీగ లాగితే డొంక కదిలింది. బిగ్‌లీప్ అక్రమాల నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ నియమించిన ఓ అధికారి గతేడాది డిసెంబరు 26న ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో విచారణ జరిపారు. అప్పటి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీతోపాటు ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల మౌఖిక ఆదేశాల మేరకు అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. ఐజీఎస్టీలో అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలోని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు నివేదికలో వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాణిజ్యపన్నుల శాఖ వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో



మార్పులు చేయాలని సూచించినట్లు వారిద్దరు వివరణ ఇచ్చారు. వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈనేపథ్యంలో తమ శాఖకు, ఐఐటీ హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నులశాఖ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలు లోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఇచ్చింది. డేటా అంతా ఐఐటీ హైదరాబాద్ నియంత్రణలోనే ఉన్నట్లు.. డేటాలో అవసరమైనప్పుడు మార్పులు చేసేందుకు అవకాశముందని వెల్లడించింది. మరోవైపు ఐఐటీ హైదరాబాద్ నిర్వహణలో ఉన్న డేటాబేస్, ఆడిట్ అప్లికేషన్ల గురించి సీడాక్ నుంచి సైతం వాణిజ్యపన్నుల శాఖ నివేదిక తెప్పించింది. ఈనేపథ్యంలో సీడాక్, ఐఐటీ హైదరాబాద్, వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారుల మధ్య జనవరి 30న ఒక సమావేశం జరిగింది. 'స్పెషల్ ఇనిషియేటివ్స్' పేరిట ఏర్పాటైన వాట్సప్ గ్రూప్ నుంచి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ప్రొ.శోభన్‌బాబుకు తరచూ ఆదేశాలు వచ్చేవని ఆ సమావేశంలో వెల్లడైంది. ఆ గ్రూప్‌లో సోమేశ్‌కుమార్, కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్ సభ్యులుగా ఉన్నట్లు తేలింది. వాట్సప్ గ్రూప్ ఏర్పాటు వెనక ఉద్దేశం గురించి వాణిజ్యపన్నుల శాఖ మరోసారి కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల నుంచి వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ పర్యవేక్షణలోనే ఏర్పాటైన ఆ గ్రూప్‌ను 2022 డిసెంబరులోనే నిలిపివేశామని వారిద్దరు సమాధానమిచ్చారు. అయితే 2024 ఫిబ్రవరి వరకు ఆ వాట్సప్ గ్రూప్‌లో కార్యకలాపాలు నడిచాయని తేలడంతో ఫొటోలు, వీడియోలతో కూడిన చాట్ హిస్టరీని సమర్పించాలని వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు వారిద్దరికి అత్యవసర మెమో జారీ చేశారు. ఐజీఎస్టీ నష్టాలకు సంబంధించిన పలు నివేదికలను వాటిలో గుర్తించారు. అలాగే జీఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల కేసుల్లోనూ రిజిస్ట్రేషన్లను రద్దు చేయొద్దనే ఆదేశాలున్నట్లు తేలింది. వారిద్దరి సెల్‌ఫోన్లను ఉన్నతాధికారులు జప్తు చేశారు. వారిద్దరు హైకోర్టును ఆశ్రయించగా వారి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మరోవైపు ఫోరెన్సిక్ ఆడిట్ సక్రమంగా జరిగేలా చూసేందుకు ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్‌ను మార్చాలని ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నుల శాఖ లేఖ రాసింది. అలాగే అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎప్పటికప్పుడు ఇచ్చిన సూచనల మేరకే తాము నడుచుకున్నామని పేర్కొంటూ అందుకు సంబంధించిన కొన్ని ప్రతుల్ని వాణిజ్యపన్నుల శాఖకు ఐఐటీ హైదరాబాద్ పంపించింది. ఎస్‌జీఎస్టీ, సీజీఎస్టీలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటీసుల గురించి మాత్రమే ఆ ప్రతుల్లో ఉన్నట్లు తేలింది. కాశీవిశ్వేశ్వరరావు చెప్పినట్లు ఐజీఎస్టీకి సంబంధించి లేకపోవడం గమనార్హం. ఫోరెన్సిక్ ఆడిట్‌కు సంబంధించి సీడాక్ తుదినివేదిక ప్రకారం.. 75 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన కార్యకలాపాల్ని ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు గుర్తించారు. పన్ను ఎగవేతకు సహకరించేందుకే ఇలా చేసినట్లు తేలింది. చివరకు కాశీవిశ్వేశ్వరరావుపై తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరోపణలు చేస్తూ వాణిజ్యపన్నుల శాఖకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరగగా అక్రమాలు వెలుగుచూశాయి.

# ఢిల్లీ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం



న్యూఢిల్లీ,నేటిధాత్రి:

ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడించారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు.

# తెలంగాణలో రెండో విడత రైతు రుణమాఫీ ఎప్పుడంటే..

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది కూడా. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటి మొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. రేపే(మంగళవారం) రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

### తొలి విడతలో ఇలా...

మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల



మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నేటిధాత్రి:

రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం రాజభవన్‌కు వెళ్లిన ఆయన గవర్నర్‌తో భేటీ అయ్యారు. తాజాగా సీపీ రాధాకృష్ణన్‌ను మహారాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపత్తి ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆయన త్వరలో అక్కడ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్‌ను కలిసిన ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ఇక తెలంగాణ కొత్త గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. మరో రెండు రోజుల్లో జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన ఆయన.. ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో రానున్నారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. 2018-23 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, త్రిపుర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

# హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ ఎక్కడ..?

హైదరాబాద్,నేటిధాత్రి:

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలం అయ్యాయని, రోజురోజుకు నేరాలు పెరిగిపోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ధ్వజమెత్తారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య గురించి నిన్న నేను, హరీష్ రావు మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రి పేర్కొన్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు చోటు చేసుకున్నాయి. టాస్క్ ఫోర్స్ పోలీసుల పని నేరస్థులను పట్టుకోవడం కానీ వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ పగటి పూట పడుకుంటున్నారు. దీంతో హత్యలు పగటిపూట జరుగుతున్నాయని అక్బరుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో ఆస్పత్రులకు వెళుతున్న వారిపై పోలీసులు లాఠీలు ఝులిపిస్తున్నారు. ఐటీ ఉద్యోగుల మీద కూడా పోలీసులు విరుచుకుపడుతున్నారు. హైదరాబాద్‌లో ఫ్రెండ్లీ పోలిసింగ్ లేదు. కనిపించిన వారిని కనిపించినట్టే కొడుతున్నారు. క్రిమినల్స్‌ను మాత్రం పట్టుకోవడం లేదు. వారిని శిక్షించడం లేదు. గంజాయి, డ్రగ్స్ తరలిస్తున్న వారి పట్ల పోలీసులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. సామాన్యులపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారని ఓవైసీ తెలిపారు.

హైదరాబాద్‌లో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు వెళ్తున్నాయి. ఒక ఏసీపీ నాకు ఫోన్ చేసి మీ ఏరియాలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డబ్బులు సాయం చేయమని అడిగితే, నేనెందుకు ఇవ్వాలి మీకు లంచాలు వస్తున్నాయి కదా దానితో కట్టండి అని చెప్పాను. ఈ లంచాలపై ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలి. విచ్చలవిడిగా గంజాయి సేవిస్తూ చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిని పట్టుకుని కఠినంగా శిక్షించండి. అసలు హైదరాబాద్‌లో ఎక్కడుంది లా అండ్ ఆర్డర్ అని అక్బరుద్దీన్ ఓవైసీ రేవంత్ సర్కార్‌ను నిలదీశారు.

# మందబలంతో సీఎం రేవంత్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు



హైదరాబాద్,నేటిధాత్రి:

పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా.. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సభా నాయకుడు ఇతర సభ్యులకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ఈ అంశంపై మేము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చాము. సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ఇస్తాం. నేను వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు అంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారు అని హరీశ్‌రావు తెలిపారు.

పోతిరెడ్డిపాడుపై వైఎస్ హాయాంలో మేము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ మాపై ఆరోపణలు చేశారు. పోతిరెడ్డిపాడుపై జీవో రాకముందే మేము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగాము. మేము రాజీనామా చేయడానికి పోతిరెడ్డిపాడు సహా అనేక అంశాలు కారణం. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారు..? కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఆర్ఎస్ ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారు.. ఇప్పుడేం చేస్తున్నారు.. అన్నీ ద్వంద్వ ప్రమాణాలే. రేవంత్ ఇప్పటికే మూడు సార్లు అబద్ధపు అంశాలతో సభను తప్పుదోవ పట్టించారు. మీడియా కూడా రేవంత్ అబద్దాలను ఎండగట్టాలి. రుణమాఫీపై రేవంత్‌ది గోబెల్స్ ప్రచారం. రూ. 31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని చెప్పి చివరకు రూ. 25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

మందబలంతో కుర్చీలో కూర్చొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ నుంచి వాటర్ లిఫ్టింగ్ వ్యవహారంలో రిటైర్డ్ ఇంజినీర్‌ల రిపోర్టులను తప్పుగా చదివారని ఆరోపించారు. మోటర్లకు మీటర్లు అంటూ లెటర్‌లైన్ మొత్తాన్ని తప్పించి చదివి అబద్ధాలు చెప్పారన్నారు. ఉదయ్ స్కీమ్‌తో రూ.30వేలకోట్లు వస్తుండే అని చెప్పే టైమ్‌లో సీఎం కలుగజేసుకొని ఆఫీసర్లు సంతకాలు పెట్టారని లెటర్ చదివారన్నారు. మందబలంతో శాసనసభను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. పోతిరెడ్డిపాడును దగ్గరుండి బొక్క పెట్టించారని అని రేవంత్ ఆరోపణ చేస్తున్నారని.. ఉమ్మడి రాష్ట్రంలో తాము రాజీనామా చేసిన తర్వాతనే పోతిరెడ్డిపాడుకు జీవో విడుదలైందన్నారు. పులిచింతల ప్రాజెక్టు, నక్సలైట్లతో చర్చలు తెలంగాణ ప్రయోజనాల కోసం ఆనాడు 2005లో మంత్రి పదవులను ఒదులుకున్నామన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ ఎల్ఆర్ఎస్ ఉచితంగానే చేయాలని గతంలో కోర్టులో కేస్ వేశారని గుర్తు చేశారు. ఎల్ఆర్ఎస్‌కు డబ్బులు వసూలు చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇప్పుడేమో రూ.14వేలు ఉన్న ఎల్ఆర్ఎస్ ధరలను రూ.18వేలకు పెంచి వసూలు చేద్దాం అనుకుంటున్నారన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీనామాకు సిద్ధపడితే రేవంత్ జిరాక్స్ పేపర్ కూడా స్పీకర్‌కు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా రైఫిల్ పట్టుకుని బెదిరించిన వ్యక్తి.. రైఫిల్ రెడ్డి అయ్యాడన్నారు. ఒక్కనాడైన జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ పుణ్యం, దయతోనే రేవంత్ పదవులను అనుభవించాడన్నారు. బీఆర్ఎస్ పని ఖతం అంటున్నారని.. ఎన్నటికైనా మళ్లీ బీఆర్ఎస్ వస్తుందన్నారు. 1984 తర్వాత నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్‌కు ఫుల్ మెజారిటీ రాలేదని.. పొత్తులతోనే నెట్టుకొస్తోందని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు వెళ్లినట్టు అసలు కాంగ్రెస్ వాళ్లకు పదవులు లేవంటూ ధ్వజమెత్తారు.

### రేవంత్ పీసీసీ చీఫ్ అయినా.. సీఎం అయినా అది కేసీఆర్ పుణ్యమే.. స్పష్టం చేసిన హరీశ్‌రావు

రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అయినా, ఇప్పుడు సీఎం అయినా అది కేసీఆర్ పుణ్యమే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు.

తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే మేము రాజీనామా చేశాం.. రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదు. రేవంత్ లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయి. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుంది. కేసీఆర్ లాగా రాజీనామాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా? కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ప్రకటన వచ్చింది. 14 యేండ్ల తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ రేవంత్ చంద్రబాబుతోనే ఉండేవారు. రేవంత్ తెలంగాణ ఉద్యమకారులపై దాడికి రైఫిల్‌తో బయలుదేరారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్‌ను తానే అని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు అయినా ఇపుడు సీఎం అయినా అది తెలంగాణ వచ్చిన ఫలితమే.. కేసీఆర్ పుణ్యమే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### తెలంగాణ ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఏ పార్టీనైనా ఒప్పించారా?

జైపాల్ రెడ్డి పెద్ద తెలంగాణ వాది తాను చిన్న తెలంగాణ వాది అని రేవంత్ మాట్లాడుతున్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఏ పార్టీనైనా ఒప్పించారా? కేసీఆర్ 36 పార్టీలను ఒప్పించారు. తెలంగాణ వస్తుంది అనే వాతావరణం ఏర్పడ్డాకే రేవంత్ తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని సీఎం రేవంత్ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌కు గతంలో దేశంలో రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా రాలేదు అయినా ఆ పార్టీ పని అయిపోయిందా..? రెండు సార్లూ కాంగ్రెస్ పార్టీని మేమే ఓడించాం.. కాంగ్రెస్ పని అయిపోయిందా..? ఎంపీ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ పార్టీ 18 రాష్ట్రాల్లో ఖాతా తెరవలేదు..కాంగ్రెస్ పని అయిపోయిందా..? ఇండియా కూటమి 28 పార్టీలతో ఏర్పడ్డది. కాంగ్రెస్ అందులో గెలిచిన సీట్లు 99. తమకు కూడా మంచి రోజులు వస్తాయని, మళ్లీ అధికారం చేపడుతామని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి : మాజీ మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్,నేటిధాత్రి:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందన్నారు.

తాను కాంగ్రెస్‌లోకి వెళుతున్నట్లు ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసాకు దిక్కులేదని, అందరికీ రుణమాఫీ జరగలేదన్నారు. ఆసరా పింఛన్లను పెంచడంలో విఫలమైందన్నారు. సీఎంతో సహా మంత్రులు స్కాంలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎనిమిది నెలల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఎర్రబెల్లి సూచించారు.



# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్‌గా నియామకం




**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చెందిన మద్దెబోయిన రాజుని హైదరాబాదులోని తెలంగాణ సార్వత్రిక పరిషత్ అబిడ్స్ వేదికగా డెలిగేట్స్ గ్రేట్ అండ్ మీట్ కన్స్యూమర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్గా నియమించి నియామక పత్ర సంస్థ ఐడి కార్డ్ అందించారు ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం వి ఎల్ నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ అండ్ శ్రీకాంత్, పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగుమందుల డీలర్స్ దేశీ కోర్సుకి దరఖాస్తు చేసుకోవచ్చు

**జమ్మికుంట, నేటిధాత్రి :** ఎరువులు మరియు పురుగుమందుల డీలర్స్ దేశీ కోర్సు కి దరఖాస్తు చేసుకోవచ్చు. డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట 2024-25 సంవత్సరములో దేశీ (డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్) కోర్సులో చేరేందుకు ఆసక్తి గల లైసెన్స్ కలిగిన విత్తన,పురుగుమందుల మరియు ఎరువుల డీలర్ల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఈ కోర్సు ఏడాది కాలము నిర్వహించబడుతుంది.(40 తరగతి శిక్షణ మరియు 8 క్షేత్ర సందర్శనలు) ఉంటాయి.కావున 31 ఆగస్టు 2024 లోపు కృషి విజ్ఞాన్ కేంద్రం, జమ్మికుంట కార్యాలయంలో చేరే విధంగా, పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించగలరు.దరఖాస్తు ఫారం ,ఇతర వివరములకు, కృషి విజ్ఞాన్ కేంద్రం, జమ్మికుంట,కార్యాలయంలో సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: డా..ఎల్ .మహేష్ (విస్తరణ విభాగ శాస్త్రవేత్త) 8790271377.. ఈ కోర్సును నిర్వహించేందుకు , విశ్రాంత వ్యవసాయ అధికారులు ఫెసిలిటేటర్ కొరకు దరఖాస్తు చేసుకోగలరు.

# ఉదయం 5.30 గంటల నుంచే మెట్రో సేవలు

**డెస్క్, నేటిధాత్రి :** నగరంలో మెట్రో రైళ్ల రాకపోకలు ఉదయం 5.30 గంటల నుంచే మొదలవుతాయని మెట్రో అధికారులు తెలిపారు. మెట్రో రైళ్లలో ప్రయాణించే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. దానికి తోడు ప్రస్తుతం ఉన్న సమయాలను పొడిగించాలని నగర వాసులు కోరుతున్నారు. ఈనేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మెట్రో రైళ్ల వేళలను పొడిగించాలని మెట్రో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా సోమవారం నుంచి శుక్రవారం ఐటీ ఉద్యోగులు మెట్రో రైళ్లలోనే ఎక్కువగా ప్రయాణిస్తుండడంతో ప్రయోగాత్మకంగా శుక్రవారం ఉదయం 5.30 నుంచే మెట్రో రైలును నడిపామని, ఆ సమయంలో ప్రయాణి కుల ఆదరణ ఉండడంతో ఇక నుంచి ప్రతి రోజు ఉదయం 5.30 గంటల నుంచే అందించాలని నిర్ణయిం చామని తెలిపారు. మెట్రో రైళ్లు నగర వాసులకు ఎక్కువ సమయం అందుబాటులో ఉండేలా టైమ్ టేబు ల్స్‌ను మారుస్తున్నామని, ప్రయాణికుల నుంచి ఇచ్చే డిమాండుకు అనుగుణంగా మార్పులు ఉంటాయని అధికారులు తెలిపారు. మూడు కారిడార్‌లలోని టర్మినల్ మెట్రో స్టేషన్ల నుంచి మెట్రో రైళ్లు ఉదయం 5.30 నుంచే అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు.

# ఆగస్టు 9 ని సెలవుదినంగా ప్రకటించాలి

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



**భూపాలపల్లి, నేటిధాత్రి :** ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కాటారం కేంద్రంగా జరిగే బహిరంగ సభ జయప్రదం కోసం చేసే ప్రచారంలో భాగంగా భూపాలపల్లి మండలంలోని నందిగామ గ్రామంలో ఆగస్టు 9 అంతర్జాతీయ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1994 సంవత్సరం నుంచి 2014 వరకు రెండు దశాబ్దాల కాలంలో ఆదివాసులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాలకు సూచించినప్పటికీ అభివృద్ధి చేయకపోగా కనీసం ఆదివాసి దినోత్సవం సందర్భంగా నైన ఆరోజునే సెలవు దినంగా ప్రకటించక పోవడం అత్యంత బాధాకరమని వారన్నారు, ఈ ప్రభుత్వానికైనా ఆదివాసుల పట్ల వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఏమైనా ఉంటే ఆగస్టు 9న అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు ఆ సెలవు దినంగా ప్రకటించి నప్పుడే ఆదివాసులలో ఉన్న ఉద్యోగులు, మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు స్వేచ్ఛగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి, ఆస్కారం ఉంటుందని వారు గుర్తు చేశారు అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డి టి డి ఓ ఆఫీసుని వెంటనే ఏర్పాటు చేయాలని , అటవీ పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తైనేని శంకర్, తై నేని.రవి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం.చిన్న రాజేందర్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి గణేష్,తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు తైనేని శ్రీరామ్,సంఘం సభ్యులు బొడ్డు సదానందం, లక్ష్మయ్య కాల్వపల్లి మల్లయ్య,తైనేని నాగేష్ గుండ్ల నారాయణ, సంఘం చిలుకల రాజయ్య,గంజి.గట్టయ్య, తేనెని సుధాకర్, కోలకని.నర్సిమ్ములు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి రాష్ట్ర నామినేషన్‌కు తరలిన పద్మశాలీలు

## జనగామ 13 మండలాల నుండి పెద్ద ఎత్తున తరలిన పద్మశాలీలు.



**రఘునాథ పల్లి (జనగామ), నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నామినేషన్ సందర్భంగా సోమవారం జనగామ జిల్లా వ్యాప్తంగా పద్మశాలి కులస్తులు తరలి వెళ్లారు.జనగామ జిల్లాలోని 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు పద్మశాలి కులస్తులు వివిధ వాహనాల్లో హైదరాబాద్కు తరలి వెళ్లారు. నామినేషన్ సందర్భంగా సందడే సందడి నెలకొంది జై పద్మశాలి జై జై పద్మశాలి అంటూ పద్మశాలి కులస్తులు నినాదాలు తో భారీ వ్యాలీగా నామినేషన్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనగామ పో ప పట్టణ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు నేత, కాముని శ్రీనివాస్ నేత,రఘునాథపల్లి మండల అధ్యక్షులు కరింకొండ వెంకటేశ్వర్ నేత, గజ్జల దామోదర్ నేత, చింతకింది కృష్ణమూర్తి,దోర్నాల కుమారు, కుమార్, లక్ష్మీనారాయణ, మంగళపల్లి జనార్ధన్,బత్తిని శ్రీను,వంగ యుగంధర్, భువన రమేష్,కోడం శ్రీనివాస్, కాముని సమ్మయ్య,బొంతపల్లి నాగరాజు, బత్తిని కిషోర్, కుందారపు లక్ష్మందాస్,ఏనగందుల కృష్ణ,మాదాస్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన




## వీణవంక ఎస్సై తిరుపతి

**వీణవంక, నేటిధాత్రి :** వీణవంక మండల ప్రజలకు సోమవారం సైబర్ క్రైమ్ మరియు ఆన్లైన్ మోసాల గురించి అవగాహన రాహిత్యంగా జరిగే మోసాల గురించి వీణవంక మండల ఎస్సై ఏఎస్ఐ మరియు ఇతర సిబ్బంది అవగాహన సదస్సును పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం నందు ఎస్సై మాట్లాడుతూ పిల్లలను తగిన జాగ్రత్తలతో స్కూలుకు పంపాలి అని చెప్పడంతో పాటు వారు స్కూల్ కి వెళ్ళు సమయము వచ్చు సమయంలో అబ్జర్వేషన్ చేయగలరని తల్లిదండ్రులకు చెప్పడంతో పాటు వారి యొక్క దినచర్యలో వారు చేయు పనులను కూడా చూడగలరు మరియు మాదకద్రవ్యాలు వాడకం వలన కలిగే నష్టాలను గురించి చెప్పటం జరిగింది ముఖ్యంగా మొబైల్ వాడకంలో ఆన్లైన్ మోసాలు మన యొక్క బ్యాంక్ డీటెయిల్స్ గాని ఓటీపీలు గాని చెప్పకూడదని యువతకు మాదకద్రవ్యాల నివారణకై అలాగే మాదకద్రవ్యాలు ఉపయోగిస్తే శారీరకంగా మానసికంగా ఆర్థికంగా యువతకు నష్టం జరుగుతుందని తద్వారా వారిపై ఎంతో నమ్మకం పెంచుకున్నటువంటి తల్లిదండ్రులకు కూడా నష్టం జరుగుతుంది గనుక యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై తిరుపతి తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి ఏఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందించాలి

➤పోలీసు అధికారులు శాఖపరమైన తప్పులు చేస్తే పరిష్మెంట్ తప్పనిసరి..

➤జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్..



**మహబూబ్ నగర్ జిల్లా ,నేటిధాత్రి :** మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కవాతు మైదానంలో సోమవారం రోజు జిల్లాలోని బ్లుకోట్ మరియు పెట్రో కార్ల తనిఖీ జిల్లా ఎస్పీ నిర్వహించరు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రతిరోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నయని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. అలాగే పోలీసు సిబ్బందికి అందరూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు, సిబ్బంది ఎవరైనా మంచిపని చేస్తే మంచి రివార్డ్ ఇస్తానని, ఒకవేళ తప్పుడు పనులు చేస్తే శాఖా పరమైన పరిష్మెంట్ ఇస్తానని అన్నారు. సిబ్బందికి సంబంధించి శాఖా పరమైన ఎలాంటి పనులైన తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఎం టీ ఓ /ఆర్ ఐ నగేష్, ఐటీ కోర్ సిబ్బంది మరియు పీఆర్ఓ, ఏంటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఐఆర్ఎస్ జీవన్ లాల్ పుట్టినరోజు వేడుకలు

## జీవన్ లాల్ పుట్టిన రోజున రక్తదానం చేసిన అభిమానులు ఆజ్మీర వీరన్న





**కారేపల్లి, నేటిధాత్రి :** తెలంగాణ ఆంధ్ర రాష్ట్రల ఇన్కమ్ టాక్స్ కమిషనర్ వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ఝ తనయుడు లావుడియా జీవన్ లాల్ మంచి మనసున్న మహారాజని జీవన్ లాల్ యువ సేన నాయకులు అజ్మీరా వీరన్న అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని జీవన్ లాల్ పుట్టినరోజు వేడుకలు సోమవారం వారి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. తమ నాయకుడు లావుడియా జీవన్ లాల్ మార్గంలో ప్రజాసేవే పరమావధిగా సమాజ శ్రేయస్సు కోసం తమ నాయకుడి మాటలో తలసేమియా వ్యాధి బాధితులు అవసరంలో రక్తం దొరకక చాలా మంది ఇబ్బంది పడుతున్నా విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో వారి అభిమానులు అజ్మీర వీరన్న మూడ్ మోహన్ బత్తుల శ్రీనివాస్ వాంకుడొత్ నరేష్ భూక్య రాంకిషోర్ నాయక్ గుగులోత్ హారు బాణోత్ మంగిలాల్ నాయక్ భూక్య రాంకి వాంకుడొత్ కరణ్ సింగ్ బాణోత్ హనుమ పప్పుల నిర్మల భూక్య చాందని అంగోత్ మాత్ర బాణోత్ చక్రం సింగర్ నాగేంద్ర బాబు వాంకుడొత్ విజయ్ ధరవత్ హిరలాల్ అంగోత్ కుమార్ జగన్ తక్కెళ్లపల్లి శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజన ఉన్నతాధికారి జన్మదిన కార్యక్రమాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :** సింగరేణి సీ.ఎం.ఎండి బలరాం నాయక్ ఐ ఆర్ ఎస్ మరియు ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ ఐ ఆర్ ఎస్ జన్మదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ధన్బాద్ లక్ష్మీదేవి పల్లి ప్రశాంతి నగర్ కాలనీ పినపాక టేకులపల్లి అశ్వరావుపేట బూర్గంపాడు ఖాళీ ప్రదేశాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి గిరిజన ఉన్నత అధికారులకు సెల్ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్ పాల్గొని మారుమూల గిరిజన తండాలలో పుట్టి ఎంతో కష్టపడి ఈరోజు రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన బాధ్యతలు నిర్వహించడం ఎందరికో గర్వకారణం అని ప్రకృతి ప్రేమికుడు బలరాం నాయక్ గారు లక్షల మొక్కలు నాటి జాతీయ స్థాయిలో అవార్డులు పొంది ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు పొందడం ఎందరికో ఆదర్శమని సింగరేణి సంస్థ దేశంలోనే అగ్రస్థానంలో ఎన్నో విజయాలు అందుకోవడంలో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం సమిస్తూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనతో సరికొత్త నిర్ణయాలతో ముందుకు సాగడంలో బలరాం కృషి ఎంతో ఉందని అదేవిధంగా రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్‌గా ఉంటూనే జీవన్ లాల్ తనకు ఉన్నటువంటి కొద్దిపాటి సమయాన్ని గిరిజనుల అభ్యున్నతి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు ఇటువంటి ఆదర్శవంతుల జన్మదిన సందర్భంగా సుమారు 1000 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం ఎందరికో ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పెనుబల్లి ఎంపీటీసీ భూక్య రుక్మిణి గరీబ్ పేట ఎంపీటీసీ భద్రం పిచ్చేటి శ్రీకాంత్ (బాచి) బోధసు కనకరాజు ధన్బాద్ మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ టూ ఇంక్లైన్ మాజీ సర్పంచ్ నగేష్ ప్రశాంతి నగర్ మాజీ సర్పంచ్ హలవత్ రుక్మిణి రంజిత్ నాయక్ ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాలోత్ అశోక్ బాబు నాయక్ జిల్లా బాధ్యులు అరుణ్ మురళి శ్రీనివాసు కిరణ్ వీరేందర్ ప్రతాప్ శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో రైలు ఢీకొని వ్యక్తి మృతి

**కాచిగూడ, నేటిధాత్రి :** పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(45)ఆదివారం రాత్రి ఫలక్‌నామా-ఉందానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో ఎదురుగా వచ్చిన రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై పసుపుపచ్చ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పల్లె ప్రజలకు వైద్య సేవలు చేయడమే మహాభాగ్యం

➤తల్లిదండ్రుల ఆశయం మేరకే వైద్య వృత్తి : డాక్టర్ నవత

➤మొగుళ్లపల్లి మండలంలో ఆదర్శ వైద్యాధికారిణిగా మంచి గుర్తింపు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :** కాసుల వర్షం కురిపించే కార్పొరేట్ వైద్యాన్ని కాదని..పల్లెల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించి..వారి ఆరోగ్యాన్ని కాపాడడమే మహాభాగ్యంగా భావించి..తల్లిదండ్రుల ఆశయం మేరకు వైద్య వృత్తిని ఎంచుకుని.. దృఢమైన సంకల్పంతో..తన కలలను సాకారం చేసుకుంటున్న మొగుళ్లపల్లి సీనియర్ వైద్యాధికారిణి డాక్టర్ గొడిశాల నవత-శ్రీనివాస్ గౌడ్‌ల సేవలు అభినందనీయమంటున్నారు మొగుళ్ళపల్లి మండల ప్రజలు.. డాక్టర్ గొడిశాల నవత ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల ప్రాంతంలో గల నడికుడలో గొడిశాల నీలావతి-పరమేశ్వర్ దంపతులకు మూడవ సంతానంగా జన్మించింది. చిన్నప్పటినుండే చదువులో ముందంజలో ఉండేది. నవత తండ్రి పరమేశ్వర్ నడి కూడా గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ గా ప్రజలకు వైద్య సేవలను అందించేవారు. ఈ క్రమంలో అతి సామాన్య గౌడ సామాజిక కుటుంబ నేపథ్యం కలిగిన పరమేశ్వర్ చదువులో ముందంజలో ఉన్న చిన్న కూతురు నవతను ఎలాగైనా ఉన్నత చదువులు చదివించి..డాక్టర్ ను చేయాలనే ఉద్దేశంతో కష్టపడి చదివించారు. తల్లి ఆశయాలను నెరవేర్చేందుకు నవత అంకుటిత దీక్షతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించింది. గొడిశాల నవత 1వ తరగతి నుండి 3వ తరగతి వరకు నడికూడలోని ప్రైమరీ స్కూల్లో, 4 నుండి 10 వరకు ఆదర్శ హైస్కూల్ హన్మకొండలో, ఎస్వీఎస్ హన్మ కొండలో ఇంటర్ విద్యనభ్యసించిన ఆమె 2010లో ఎంబిబిఎస్లో చేరి 2016లో మెడికల్ విద్యను పూర్తి చేశారు. అనంతరం సిద్దిపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో 4 సంవత్సరాలు పీడీ యార్టికల్ పిల్లల సంరక్షణ విభాగంలో పనిచేశారు. అనంతరం 2023 జనవరిలో మొగుళ్లపల్లి ప్రాథమిక వైద్యశాలలో రెండవ వైద్యాధికారిణిగా విధుల్లో చేరారు. అప్పటినుండి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో గల ప్రజలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలను నిర్వహిస్తూ..ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే తన సంకల్పాన్ని కార్యరూపంలో అమలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లుగా కొనసాగుతున్న కొందరు..సంపాదనే లక్ష్యంగా ఆసుపత్రులను ఏర్పాటు చేసుకుంటున్న తరుణంలో..ఆమెను కూడా ప్రైవేట్ క్లినిక్ ఏర్పాటు చేసుకోవాలని సన్నిహితులు సలహాలు ఇస్తున్నప్పటికీ, తనకు అలాంటి ఉద్దేశం లేదని..పల్లె ప్రజలకు సేవ చేయడమే తనకు దక్కిన భాగ్యంగా భావిస్తున్నానని డాక్టర్ నవత సన్నిహితుల సలహాలను తిరస్కరించడం గమనార్హం. అదేవిధంగా డాక్టర్ నవత భర్త శ్రీనివాస్ గౌడ్ కూడా ఆర్థోపెటిక్ లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ..పలువురు ప్రముఖుల ప్రశంసలను పొందుతున్నారు. ఈ దంపతుల జంట పలువురికి ఆదర్శనీయమని, పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గర్వకారణమని మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, తోటి ఉద్యోగులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# నూతన ప్రిన్సిపల్ ని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**జైపూర్, నేటి ధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలకు బదిలీపై నూతనంగా వచ్చినటువంటి ప్రధానోపాధ్యాయులు కోలా నాగేశ్వరరావుని సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఒక మనిషిని ముందుకు తీసుకెళ్ళేది కేవలం ఒక చదువు ఒక్కటే అని, చదువును మనం ఎంత మంచి ఏకాగ్రతతో, క్రమశిక్షణతో,పట్టుదలతో, సంస్కారంతో నేర్చుకుంటే ఆ విద్య అనేది మనల్ని తప్పకుండా ఉన్నత స్థాయిలో నిలబెడుతుందనీ తెలిపారు. అలాగే మంచి విద్యార్థులు తయారు చేయడానికి అహర్నిశలు తన సాయ శక్తుల కష్టపడతానని, మంచి విద్యార్థులను తయారు చేయడం వలన సమాజానికి మేలు జరుగుతుందని,తద్వారా దేశానికి ఎంతో అభ్యుదయ ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల నాగేశ్వరరావు, జైపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రామగిరి రాము, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు రామగిరి మధు, రామగిరి రంజిత్,వేల్పుల శివకుమార్, గంగాధరి సాయి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్

# ఆధ్వర్యంలో ప్లేట్స్, పండ్ల పంపిణీ



**మంచిర్యాల, నేటిధాత్రి :** మంచిర్యాల జిల్లాలో నేషనల్ హ్యూమన్ రైట్స్%ఢ% జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో గత ఆదివారం లక్షట్ పెట్ లోని గవర్నమెంట్ హాస్పటల్ సందర్శించడం జరిగింది అక్కడ హాస్పిటల్ స్టాఫ్ మరియు పేషెంట్స్ భోజనం చేయడానికి ప్లేట్స్ మరియు వాటర్ లేవని మా దృష్టికి తీసుకురాగా తక్షణమే మేము స్పందించి భోజనానికి ప్లేట్స్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రేగుంట ప్రవీణ్ కుమార్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ గణేష్ కుమార్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ బత్తిని కృష్ణ లీగల్ సెల్ అడ్వకేట్ పెసర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పట్టించుకోని వార్డెన్



**ములుగు (టౌన్), నేటిధాత్రి :** ములుగు జిల్లాలో ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కులవృత్తి రేక పోరాట సమితి కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల నాయకులు జన్ను దేవేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలు ఉండడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు సరైన వసతులు లేక పిల్లల ఇబ్బందులు పడుతున్నారని వర్షం వచ్చినప్పుడు చుట్టుపక్కల మొత్తం వర్షం నీరు నిల్వ ఉండడం వల్ల విద్యార్థులకు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు అదేవిధంగా భవనంలో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు బాత్రూంలో మరుగుదొడ్లు సరిగ్గా లేక విద్యార్థులు సమస్యలతో సహజీవనం చేస్తున్నారని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ వార్డెన్ మాత్రం స్థానికంగా ఉండకుండా విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని వార్డెన్ పైన చర్యలు తీసుకుని వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేయాలి మెడికల్ క్యాంపు నిర్వహించాలి డిమాండ్ చేశారు లేనియెడల %ఎజజూం% ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %ఎజజూం% నాయకులు భిక్షపతి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేగాన్ని అరికట్టడానికి స్పీడ్ బ్రేకర్స్‌ను వేయండి



**కూకట్‌పల్లి, నేటిధాత్రి :**
స్థానిక 124 డివిజన్ భవ్య తులసి వనం అపార్ట్మెంట్స్ ఎదురుగా తరచూ జరుగుతున్న ప్రమాదాలని దృష్టిలో పెట్టుకొని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ మన ప్రియతమ నాయకులు శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కి విన్నవిం చుకోవడం జరిగింది. విషయం తెలుసు కున్న జగదీష్ గౌడ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి, జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్ సభ్యులంతా తులసివనం చేరుకొని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అపార్ట్మెంట్ ఎదురుగా వేగంగా వచ్చి పోయే వాహనాలను అరికట్టడానికి గాను స్పీడ్ బ్రేకర్స్ డివైడర్లను ఏర్పాటు చేయాల్సిందిగా శిరీష సత్తూర్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి వెంకట య్యా,సి ఐ,ఎస్సై, జిహెచ్ఎంసి స్టాఫ్,తులసి వనం వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో వంట కార్మికుల పొట్టలు కొట్టే విధానాన్ని విరమించుకోవాలి



**ములుగు (టౌన్), నేటిధాత్రి :**
ములుగు జిల్లాలో ఈ, నెల 31వ, తేదీన చలో–హైధరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలి ఏఐటియుసి ముఖ్యమంత్రి హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రతినిధులతో చర్చించి, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో, కొడంగల్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా విధ్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పడం వల్ల, రాష్ట్రంలో 5400,వేల పాఠశాల వంట కార్మికుల జీవితాలపై దెబ్బ కొట్టేందుకు సిద్ధమైనట్లుగా ఉంది అని, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధ), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు,22, సంవత్సరాలుగా ఈ పథకం ద్వారా వంటలు చేస్తూ, విద్యార్థులకు స్వంత డబ్బులు పెట్టి, పాఠశాలలో వంటలు చేస్తూ ,వంట బిల్లులు వచ్చినప్పుడు తీసుకుని, నాణ్యమైన భోజనం అందిస్తూ, అనేక ప్రభుత్వాలు వచ్చినా ప్రైవేటీంచకుండా చూస్తూ, కార్మికులకు న్యాయం చేయాలని చూసారు,కానీ ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం కార్మికులకు పెంచుతామన్న వేతనాల విషయంలో ఆలోచించకుండా, హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడానికి ప్రయత్నించడం చాలా అన్యాయం అని, జంపాల రవీందర్ అన్నారు, కనుక ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, రాష్ట్రంలో ఉన్న 54000, వంట కార్మికులు, వారి కుటుంబాలను ,రోడ్డున పడకుండా పునరాలోచన చేయాలని కోరారు, పాఠశాల వంట కార్మికులు చేసిన అనేక పోరాటాలలో ,ప్రస్తుతం ఉన్న మంత్రులు, స్వయంగా రేవంత్ రెడ్డి కూడా పాల్గొని సంఘీభావం తెలపడమేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో ఒక్క వంట కార్మికరాలుకి అన్యాయం చేయం ఎవ్వరినీ తొలగించకుండా జిఓ కూడా తీసుకు వస్తామని చెప్పి, వేతనం కూడా రూ,, 10 000/-, అందిస్తామని చెప్పారు ఆ విషయాన్ని మరిచి పోకూడదు అన్నారు,అన్నివర్గాలకు అన్యాయం చేస్తేనే గత ప్రభుత్వం కూలిపోయింది అన్నారు. ఈ విషయం పై వంట కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# సర్వే నెం.121 ప్రభుత్వ భూమిపై రహస్య ఒప్పందపత్రాన్ని ప్రజల ముందు పెట్టాలి

- పెండ్యాల యాదగిరి, మండల శ్రీనివాస్,ఓం ప్రకాష్‌పై దళిత సంఘాల నాయకుల డిమాండ్.
- ప్రభుత్వ భూములను కాపాడాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం.
- ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘాల నాయకులు, దళితులు.





**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు 365 జాతీయ రహదారికి పక్కన గల సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమి పట్ల రోజుకో మలుపుతో ప్రజల్లో మరింత కన్ఫ్యూజన్ మొదలైంది.గత 15 సంవత్సరాలగా ఆ ప్రభుత్వ భూమిపై వివాదం కొనసాగుతున్నది.2011లో పట్టణానికి చెందిన దళితులు అదే ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోగా అప్పటి అధికారులు ఆ గుడిసెలు తొలగించి పలువురి దళితులపై కేసులు పెట్టగా జైలుకు వెళ్లి వారి జీవితాలను శాసనం చేసుకున్నారు.4 ఎకరాల 6 గుంటల ఈ ప్రభుత్వ పట్ల దళితులకు, మరి కొంత ఇతరులకు వివాదం కొనసాగుతూనే ఉన్న.సుమారు 10 సంవత్సరాల పాటు గుమ్మున ఉన్న భూమి సమస్య నర్సంపేట పట్టణంలో భూముల రేట్లు అమాంతం కోట్లలో పెరుగడంతో గత సంవత్సరంనర కాలంగా మరిన్ని ప్రకంపనలు ముదురుతున్నాయి.అదే భూమిలో రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలు తమవద్ద ఉన్నాయి ఆ భూమి మాదే అని కొందరు వ్యక్తులు,ముమ్మాటికీ అది ప్రభుత్వ భూమి అది దళితులకు మాత్రమే చెందాలి అని బహిరంగంగా ఆయా కులాల సంఘాల ప్రతినిధులు ప్రెస్ మీట్ పెట్టీ ధర్నాలు,నిరసన కార్యక్రమాలు దళిత మహనీయులకు మెమోరాండాలు ఇస్తున్నారు.ఈ నేపధ్యంలో నర్సంపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెండ్యాల యాదగిరి, మండల శ్రీనివాస్,ఓం ప్రకాష్ పట్ల నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ దళిత సంఘాల జేఏసి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, డిపిఆర్పిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి ధర్నా నిర్వహించారు.121 ప్రభుత్వ భూమిపై రహస్య ఒప్పంద పత్రాన్ని ప్రజల ముందు పెట్టాలని వారిపై నిరసన వ్యక్తం చేశారు.డ్యాగల శ్రీనివాస్ అనే వ్యక్తి బడుగ,దళిత నేతలపై విష ప్రయోగ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు.ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు,మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,దళిత ప్రజా సంఘాల జేఏసీ కోకన్వీనర్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కోకన్వీనర్ గుంటివీర ప్రకాష్, మంద ప్రకాష్ లు మాట్లాడుతూ 2010 నుండి 2024 వరకు సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిని రక్షిస్తున్న దళితులపై అక్రమ నోటీసులు,కేసులను పెట్టి మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్న యాదగిరి శ్రీనివాసులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుండి 15 రోజులలో స్వాధీనం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డిపిఆర్పిఎస్ అణగారిన ప్రజలతో గుడిసెలు వేస్తామని ప్రజా సంఘాల ప్రతినిధుల డిమాండ్ చేశారు.సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకపోతే 15 రోజులలో దళిత ప్రజా సంఘాల జేఏసీ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తాం 121 ప్రభుత్వ భూమిని 2010 నుండి 2024 వరకు రక్షణ కాపాడుతున్న దళితులపై అక్రమ నోటీసులు కేసులుపెట్టి మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.సర్వే నంబర్ 121 ప్రభుత్వ భూమిపై యాదగిరి, శ్రీనివాస్ ఓంప్రకాష్ రహస్య ఒప్పంద పత్రాన్ని పట్టణ ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు.129 సర్వే నెంబర్ అనేది పాత సర్వే నంబర్ అని కొత్త సర్వే నెంబర్ 121 అని దానిని సర్వే అధికారి (ఏ.డి) నిర్ధారించాలని దానికి భిన్నంగా అక్రమ దారులు 121 ని 129 గా సృష్టించి దానిపై మున్సిపాలిటీ కార్యాలయ అధికారులు ఇండ్లు కట్టుకోవడానికి పర్మిషన్ తీసుకున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ భూమిపై కన్నువేసి మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ తో పాటు నర్సంపేట పట్టణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పెండ్యాల యాదగిరి,మండల శ్రీనివాసుపై ప్రభుత్వ భూఅక్రమ కేసు నమోదు చేయాలని వారు కోరారు.సర్వే నంబర్ 121 ప్రభుత్వ భూమి చరిత్ర 2010 నుండి ప్రారంభమై 20024 వరకు కొనసాగుతుందన్నారు. అనేక సమస్యలను ఆటుపోట్లను ఇబ్బందులను ఎదుర్కొంటున్న దళిత నేతలపై డ్యాగల శ్రీనివాస్ ఈ భూమి చరిత్ర తెలియకుండా దళిత నేతలపై అవాకులు చివాకులు చేయడం తీరును ఖండిస్తున్నట్లు వారు ప్రకటించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు. దళిత రత్న కేదారి, ఆగారపు స్వామి,బాణాల శ్రీను, మాదాసి రవి,కోడి భాస్కర్, చింతం సిద్ధూ, గునిగంటి ఈశ్వర్, గద్ద అఖిల్, ఇస్రం కుమార్ గద్ద సారంగం, వేల్పుల సురేష్,మల్లయ్య, మిట్ట గడుపుల మల్లయ్య,దామెర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద తీవ్రతను పరిశీలించిన ఎస్పీ

- కిష్టాపురం బ్రిడ్జి వద్ద గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ
- భారీ వర్షాల దృశ్య మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన



**ములుగు జిల్లా, నేటిధాత్రి :**
ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఏటూర్ నాగారం రామన్నగూడెం వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించి స్థానిక అధికారులతో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అత్యవసరమైతే వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలియజేశారు ఎన్ హెచ్ 163 తెలంగాణ నుండి భూపాలపట్నం చత్తిస్గఢ్ వెళ్లే రాకపోకలకు అంతరాయం కలిగించిన కడెకల్ వంతెన వద్ద వరద తీవ్రతను ఎస్పి పరిశీలించారు అనుకోని విధంగా వరద తీవ్రత పెరిగితే ప్రమాదానికి గురయ్యే గ్రామాల వివరాలను ఎస్పి అడిగి తెలుసుకున్నారు.అధికారులందరు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరద తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అత్యవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు తెలియజేస్తూ భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు వారికి సమాచారం అందించాలని సురక్షిత లేదా ఎత్తైన ప్రాంతాలలో ఉండాలని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి ఏటూరునాగారం శివమ్ ఉపాధ్యాయ ఐపిఎస్ సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ ఎస్ఐ ఏటూరునాగారం తాజుద్దీన్ ఎస్ ఐ పేరూరు కృష్ణ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ పోతే ఆందోళన వద్దు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్
- మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in CEIR అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.
- సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు.
- జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 411 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత.



**జగిత్యాల, నేటిధాత్రి :**
జగిత్యాల జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం జిల్లాలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 411 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ (https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి %జజు×=% వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని %జజు×=% వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో CEIR ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా %×వీజు×% నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

## త్వరలో ఇంటింటికి ఆర్‌టీసీ కార్గో సేవలు




**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బస్టాండ్ వరకు మాత్రమే అందు బాటులో ఉన్న ఆర్టీసీ కార్గో సేవలు ఇళ్ల వరకూ చేరనున్నాయి. మంత్రి పొన్నం ఆదేశాలతో ఇంటి నుంచి ఇంటి వరకు లాజిస్టిక్ విభాగాన్ని ఆర్టీసీ బిల్డప్ చేసుకోనుంది. ఇళ్ల వద్ద బుకింగ్ తీసుకునేలా కసరత్తు ప్రారంభించింది. మాజీ ఉద్యోగులను దీనిలో భాగస్వామ్యం చేసేలా ఆలో చిస్తోంది. తొలుత హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆ తర్వాత మిగతా ప్రాంతాలకు విస్తరించే ఛాన్స్ ఉంది.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



**ముత్తారం, నేటిధాత్రి :**
ఎంబీఏ పూర్తి చేసి మూడు సంవత్సరాలైనా ఉద్యోగం రాక వ్యవసాయం పనులు చేసుకోలేక మండల కేంద్రానికి చెందిన మారం రమేష్ రెడ్డి (30) పురుగుల మందు తాగి మృతి చెందాడు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రమేష్ రెడ్డి ఎంబీఏ పూర్తి అయిపోయి మూడు సంవత్సరాలు అవుతున్న ఎలాంటి ఉద్యోగం చేయకుండా ఇంట్లోనే ఉంటూ వ్యవసాయ పనులకు కూడా రావడం లేదని తండ్రి రాజిరెడ్డి మందలించారు ఉద్యోగం రాకుంటే ఏదో ఒక పని చేసుకుని బ్రతకాలి అని ఇంట్లో చర్చించుకునేవారు సోమవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో తండ్రి రాజిరెడ్డి కొడుకును పొలం పనికి రావాలని కోరగా రమేష్ ఇంటిలోనే ఉండిపోయా డు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఉండగా గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా పెద్దపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారన్నారు రమేష్ మృతిపై ఎవరి పైన ఎలాంటి అనుమానం లేదు అని తల్లి మారం పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

## మానవ అక్రమ రవాణా హేయమైన చర్య

**మానవ అక్రమ రవాణాపై గోడ పత్రిక ఆవిష్కరణ**

**ఖమ్మం, నేటిధాత్రి :** మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని దానిని అందరం కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం(జూలై 30)ను పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను డీసీపీ నరేష్ కుమార్ ఖమ్మం కమిషనరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% , మానవ అక్రమ రవాణాపై ప్రతి సంవత్సరం జూలై 30న అవగాహన పెంచడానికి, అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం, దోపిడీని నియంత్రించడానికి కృషిచేయాలని అన్నారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ యొక్క జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1098, 112, 87126 56858 తదితర నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం స్థాపించబడి 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు, కో–ఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్, ఏ.హెచ్.టి.యు సభ్యులు నరసింహారావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మార్నెని రవీందర్ రావు



**ఐనవోలు, నేటిధాత్రి :**
ఐనవోలు మండల కేంద్రానికి చెందిన టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పల్లకొండ చిన్న మల్లయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం అదే గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ పాషా కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మరియు పల్లెకొండ సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతు వుండగా వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు.

## అలుగు వాగులో కొట్టుకుపోయిన బొలెరో ట్రాలీ వాహనం



**కాటారం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగపురి–మల్లారం గ్రామాల మధ్య అలుగు వాగులో రాత్రి బొలెరో ట్రాలీ వాహనం కొట్టుకుపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ట్రాలీ డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు చేర్చారు. అయితే బొలెరో వాహనంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా నిన్న మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు గ్రామాల్లో జనజీవనం అస్తవస్తంగా మారింది. కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హర్, పలిమెల మండలాల్లోనిలో లెవెల్ వంతెనలు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహాముత్తారం మండలంలోని పెగడపల్లి– కేశవపూర్ గ్రామాల మధ్య పెద్దవాగులో లెవల్ వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాటారం– మేడారం రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో పత్తి, వరి నార్లు నీట మునిగిపోవడంతో వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో నివాసితులు ఇబ్బందులకు గురయ్యారు. కాగా భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నేపథ్యంలో ములుగు, భద్రాద్రి–కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది..

## నేడు హైదరాబాద్ జిల్లాల్లో త్రాగు నీటికి అంతరాయం



**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రేపు మంగళ వారం ఉదయం 6 గంటల నుంచి 31వ తేదీ ఉదయం 6 గంటల వరకు మంజీరా నీటి సరఫరాకు అంతరా యం కలుగుతుందని జలమండలి ప్రకటించింది. పటాన్‌చెరులో జంక్షన్ పనుల వల్ల నగరంలోని పలు ప్రాంతాల్లో మంచి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జలమండలి తెలిపింది. మరమ్మతు పనుల కారణం గా కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా తాగునీటి సరఫరా నిలిచిపోనుంది.

**నీటి అంతరాయం కలుగనున్న ప్రాంతాలు..**
బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, పటాన్‌చెరు ఇండస్ట్రియల్ ఏరియా, పటాన్‌చెరు టౌన్, రామచంద్రాపురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, హఫీజ్‌పేట, డోయెన్స్ కాలనీ, ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్ ప్రాంతాలకు మంచి నీటి సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని జలమండలి తెలిపింది. కాగా, వాటర్ పైప్ లైన్ మరమ్మతుల కారణంగా నీటి సరఫరాకు అంత రాయం ఏర్పడిందని, ప్రజలు సహకరించాలని హైదరా బాద్ జలమండలి కోరింది. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు..

## ఆగస్టు 1 నుంచి పెరగనున్న పాదరక్షణల ధరలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఆగస్టు 1 నుంచి 'చెప్పులు, షూ'ల రేట్లు పెరగబోతు న్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ విడుదల ప్రకారం.. మార్కెట్లో విక్రయించే బూట్లు, చెప్పులు కొత్త నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తయారు కావాలి. BIS ప్రకారం. మార్కెట్లో విక్రయించే బూ ట్లు, చెప్పులు ఇకపై నూతన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. పాదరక్షల తయారీదారులు IS 6721, IS 10702 మార్గదర్శకాలను అనుసరించాలని బీఐఎస్ నిబంధనలు జారీ చేసింది. ఈ నిబంధనలు (QCO) ఆగస్టు 1, 2024 నుంచి అమల్లోకి వస్తాయి.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## ▸▸ సోతుకు ప్రవీణ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని సంక్షేమ హాస్టల్స్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పెరిగిన ధరలకు అనుకూలంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతమని హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీని వెంటనే నిలుపుకోవాలని కోరారు. ఎస్సి బాలుర వసతి గృహాల్లో మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాకాలంలో విద్యార్థులకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. విద్యార్థులు అందరికీ దుప్పట్లు పంపిణీ చేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచేం తవరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల




ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, హరీష్, వినయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:** జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన మంగలి పార్వతమ్మ సోమవారం రోజు అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అనిరుద్ రెడ్డి యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొన్నింటి బాలయ్య, రియాజ్ షరీఫ్, సి.రామస్వామి, కోస్గి శ్రీనివాసులు, సి. ఆంజనేయులు,యాదయ్య, ఎం రవి, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ వంగపల్లి దీక్ష కరపత్రం ఆవిష్కరణ

## ♦ ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలికటి రాజయ్య మాదిగ

**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ-వంగపల్లి దీక్ష కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ హాజరైనారు అనంతరం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి ఏబిసిడి కుల వర్గీకరణ కోసం మాదిగల పోరాటం కొనసాగిస్తున్నా కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు... బీజేపీ ప్రభుత్వం 2014 ఎన్నికల ముందు 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ పూర్తి చేస్తామని చెప్పి 3 సార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చినా కూడా నిమ్మకు నీరెత్తినట్లు కాలయాపన



చేస్తున్నారని తెలియజేసారు.బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండ కడుతూ ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఆగష్టు 6న జంతర్ మంతర్ వద్ద దీక్షను తలపెట్టారు. ఢిల్లీలో జరిగే ఇట్టి దీక్షకు పెద్ద ఎత్తున మాదిగ,మాదిగ ఉప కులాలు హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల దేవరాజ్ మాదిగ, మండల నాయకులు రేణుకుంట్ల రాజు కుమార్, మారపెల్లి మహేందర్, సరికొమ్ముల ప్రభాకర్, ఎలుకటి. కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఎల్లమ్మ బండలో అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు




**కూకట్పల్లి, నేటిధాత్రి:** హైదరాబాద్ బోనాల ఉత్సవాల సంద ర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలోని భక్తులు,స్థానిక మహి ళలే కాకుండా మహాత్మాగాంధీ నగర్ కి చెందిన బిందు గౌడ్, స్నేహ గౌడ్, శ్వేత గౌడ్ అనే విద్యార్థినులు కుటుంబ సమేతంగా బోనం సమర్పించి సందడి చేసారు. తెలంగాణ సంస్కృతి ఒట్టిప డేలా అమ్మాయిలు బోనమెత్తి డప్పు దరువులతో ఊరేగింపుగా కనక దుర్గ ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించిన దృశ్యాలు స్థానికులను అబ్బురపరచాయి.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**గణపురం నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా గణపురం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రేఖ అశోక్ ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసి పని చేద్దాం అని అన్నారు పార్టీలకు అతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ కావటి రజిత-రవీందర్ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మండల



వాణిజ్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్ చెల్పూరు గ్రామ మాజీ వార్డు సభ్యుడు దారకొండ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

## ▸▸ 105 గ్రాముల గంజాయి,రెండు మొబైల్స్ స్వాధీనం

**రాజన్న సిరిసిల్ల జిల్లా, (నేటిధాత్రి):** ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ శ్రీకాంత్ తో కలసి వివరలు వెల్లడించిన రూరల్ సి.ఐ మొగిలి. ఈ సందర్భంగా సి.ఐ మొగిలి మాట్లాడుతూ%. ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామానికి చెందిన శివ కుమార్ అనే వ్యక్తి పొత్తూరు గ్రామంలోని బేకరీ లో నిర్వహిస్తున్నాడు. శివ కుమార్ గత కొద్ది రోజులుగా సిగరెట్లు త్రాగడానికి అలవాటు ఉండగా మెల్లిమెల్లిగా అందులో గంజాయి సిగరెట్లు తాగడం అలవాటు కాకా,బేకరిలో కేకులు తీసుకరవడానికి గన్నేరువరం వెళ్ళినప్పుడు అక్కడ బుర్ర ప్రణయ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి,ఇద్దరు కలసి అపుడపుడు కరీంనగర్ లో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి సిగరెట్ లలో పెట్టుకొని తాగేవాళ్ళని,శివ కుమార్ కి బేకరీ ద్వారా వచ్చే డబ్బులు జల్సాలకు సరిపడక గంజాయి తీసుకవచ్చి ఎక్కువ ధరకు అలవాటు ఉన్న వాళ్లకు అమ్మలని అనుకోని ఇదే విషయాన్ని ప్రణయ్ కి చెప్పగా ఇద్దరు కలసి ఈ రోజు ఉదయం 09:00 గంటల సమయంలో ఇల్లంతకుంట మండలం



వంతడుపుల రోడ్ లో గల బతుకమ్మ తెప్ప వద్దకు అమ్మడానికి రాగ నమ్మదగిన సమాచారం మేరకు వారిద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 105 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రతి పోలీస్ స్టేషన్ లలో రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందని,ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం డయల్100 లేదా టాస్క్ఫోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించగలరని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు.

# ఎస్ హెచ్ ఓ ను కలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రానికి నూతన ఎస్ హెచ్ ఓ గా ఇటీవలే బాధ్యతలు తీసుకున్న రేఖ అశోక్ గారిని మర్యాదపూర్వకంగా దళిత బహుజన సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో గణపురం మండలం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరుముళ్ళ ఎల్ల స్వామి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ పాల్గొన్నారు



# జడ్చర్ల లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:** నాటి నిజాం కాలంలో పేద ప్రజలను దోచుకున్న, భూస్వాములకు , పెత్తందారులను, అధికారులను, సంపన్నులను ఎదిరించి నాడు వారు దోచుకున్న పేద ప్రజల సొమ్మును గుంచుకొచ్చి పేద ప్రజలకు పంచిన ముదిరాజ్ ల ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పండుగ సాయన్న జయంతినీ సోమవారం రోజు జడ్చర్ల మున్సిపల్ పరిది కావేరమ్మ పేట బొడ్రాయి చౌరస్తా లో ముదిరాజ్ కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి అంగరంగా వైభోగంగా పండుగ సాయన్న చిత్ర పటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల బంధువులు, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూపీలో దారుణం పంచాయతీ పెద్దల అనాగరికం

## ♦ వివాహితను చెట్టుకు కట్టేసి, మెడలో చెప్పుల దండ వేసి..!

**డేస్క్, నేటిధాత్రి:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. ప్ర తాప్‌గఢ్ జిల్లాలోని హతిగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఛోటీ్క ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ పెద్దలు అనాగరికంగా వ్యవహరించారు. పరాయి వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే కారణంతో ముగ్గురు పిల్లల తల్లి అయిన వివాహితను చెట్టుకు కట్టేశారు. ఆమె మెడలో చెప్పుల దండ వేశారు. ముఖానికి పూర్తిగా నలుపు రంగు సిరా పూశారు. జట్టు కత్తిరించారు. మైనర్‌లు అయిన తన ముగ్గురు పిల్లల కళ్ల ముంగిటే ఈ తతంగం అంతా చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బాధితురాలి భర్త బతుకుదెరువు కోసం ముంబైకి వెళ్లాడు. మహిళ స్వగ్రామంలోనే ఉండి పిల్లలను పోషించుకుంటోంది. ఈ క్రమంలో ఆమె మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంపై గ్రామంలో ఆగ్రహం పెల్లుబికింది. దాంతో విషయం గ్రామంలోని పంచాయతీ పెద్దల దృష్టికి వెళ్లింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పంచాయతీ



పెద్దలు ముంబైలో ఉన్న బాధితురాలి భర్తకు విషయం చెప్పారు. వెంటనే పంచాయతీకి రావాలని పిలిపించారు. భర్త, ముగ్గురు పిల్లల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. భర్త వివాహేతర సంబంధం నిజమేనని రుజువు చేశారు. ఆపై ఆమెను చెట్టుకు కట్టేసి మెడలో చెప్పుల దండ వేయాలని, ముఖానికి నల్లరంగు పూయాలని, జుత్తు కత్తిరించాలని తీర్పు చెప్పారు. పంచాయతీ పెద్దల తీర్పు మేరకు గ్రామస్తులలో కొందరు బాధితురాలి ముగ్గురు పిల్లల ముందే ఆమెను చెట్టుకు కట్టేశారు. మెడలో చెప్పుల దండ వేశారు. ముఖానికి నల్లరంగు పూసి, జుత్తు కత్తించారు. కన్న పిల్లలు, కట్టుకున్న భర్త ముందు ఆమె ఘోరంగా అవమానించారు. ఈ తతంగాన్నంతా గ్రామస్తుల్లో ఒకరు వీడియో తీశారు. ఈ వీడియోను దళిత్ వాయిస్ అనే పేరుతో ఉన్న ఎక్స్ హ్యాండిల్లో పోస్టు చేశారు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలిపై దుశ్చర్యకు పాల్పడిన గ్రామ పెద్దలు సహా 15 మంది గ్రామస్తులను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఐదుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# తీస్ హజారీ కోర్టుకు నిందితులు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ




**డేస్క్, నేటిధాత్రి:** దేశ రాజధాని ఢిల్లీలోని ఓల్డ్ రాజెందర్ నగర్ లోగల సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు చేరి ముగ్గురు యూపీఎస్సీ విద్యార్థులు మృతిచెందిన ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్నది. ఈ కేసులో కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్ సహా మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు ఇవాళ తీస్ హజారీ కోర్టు లో ప్రవేశపెట్టారు. కేసుకు సంబంధించి పలు వివరాలు రాబట్టాల్సి ఉన్నందున నిందితులను రెండు వారాల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని ఢిల్లీ పోలీసులు కోర్టును కోరారు. దాంతో కోర్టు ఐదుగురు నిందితులకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కాగా, ఈ నెల 27న సాయంత్రం ఢిల్లీలో భారీ వర్షం కురిసింది. దాంతో వరదలు పోటెత్తాయి. ఈ క్రమంలో ఓల్డ్ రాజేందర్ నగర్‌లోని రవూస్ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో సెల్లార్‌లోకి భారీగా వరద నీరు చేరింది. సెల్లార్‌లోని లైబ్రరీలో చదువుకుంటున్న 33 మంది విద్యార్థులు ఈ వరదలో చిక్కుకున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 30 మంది విద్యార్థులను ప్రాణాలతో బయటికి తీసుకొచ్చారు. కానీ అప్పటికే ముగ్గురు విద్యార్థులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఇద్దరు యువతులు, ఒక యువకుడు ఉన్నారు.

# డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన భర్త కత్తితో భార్యపై దాడి చేశాడు. అయితే తల్లిని రక్షించే క్రమంలో తండ్రి కత్తితో పొడవడంతో కుమార్తె మరణించింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శనివారం అర్ధరాత్రి తర్వాత నజాఫ్‌గఢ్ ప్రాంతానికి చెందిన దంపతులైన అబాస్ అలీ, సుఫియా మధ్య డబ్బు విషయంలో గొడవ జరిగింది. ఆగ్రహించిన అబాస్ తన భార్య సుఫియా తలపై కత్తితో పొడిచాడు. కుమార్తె అయిన 22 ఏళ్ల రష్మీనా ఖాతూన్ తల్లిని కాపాడేందుకు ప్రయత్నించింది. దీంతో కుమార్తె తలపైనా కత్తితో తండ్రి పొడిచాడు. ఈ నేపథ్యంలో ఆమె స్పృహతప్పి పడిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా ఆ యువతి



చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. గాయపడిన యువతి తల్లికి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఆ దంపతుల రెండో కుమార్తె అయిన 13 ఏళ్ల బాలిక పొరుగువారి సహాయంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ ఇంటికి చేరుకున్న పోలీసులకు జరిగిన సంగతి చెప్పింది. తన అక్కను కత్తితో పొడిచి తండ్రి చంపినట్లు తెలిపింది. దీంతో కుమార్తెను హత్య చేసిన తండ్రిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న అబాస్ అలీని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# వరద నీటిలో వేగంగా వాహనం నడిపిన డ్రైవర్ అరెస్ట్

**ఢిల్లీ, నేటిధాత్రి:** ఢిల్లీ కోచింగ్ సెంటర్ విషాద ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసులు ఇప్పటికే ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ముందుగా అరెస్టయిన ఐదుగురు నిందితులను సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టు లో హాజరుపర్చారు. కోర్టు ఆ ఐదుగురు నిందితులకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తాజాగా కోచింగ్ సెంటర్ ముందు భారీగా నిలిచిన వరద నీటిలో ని వేగంగా నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. దాంతో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన నిందితుల సంఖ్య 7కు చేరింది. ఈ నెల 27న సాయంత్రం భారీ వర్షం కారణంగా రోడ్లపై వరద నిలిచింది. ఈ క్రమంలో రవూస్ కోచింగ్ సెంటర్ ముందు నుంచి లో వెళ్లిన ఓ వ్యక్తి వాహనాన్ని వేగంగా నడిపారు. దాంతో ఆ వరద తాకిడికి కోచింగ్ సెంటర్ గేటు ఊడిపోయింది. దాంతో రోడ్డుపై ఉన్న నీరు వేగంగా సెల్లార్‌లో వెళ్లింది. దాంతో సెల్లార్‌లో చిక్కుకున్న విద్యార్థులు బయటికి రావడం కష్టమైంది. నిర్లక్ష్యంగా వాహనం నడిపి పరోక్షంగా విద్యార్థుల మృతికి కారణమైనందున సోమవారం సాయంత్రం పోలీసులు ఆ వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ నెల 27న సాయంత్రం ఢిల్లీలో భారీ వర్షం కురిసింది. దాంతో వరదలు పోటెత్తాయి. ఈ క్రమంలో ఓల్డ్ రాజేందర్ నగర్‌లోని రవూస్ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో సెల్లార్‌లోకి భారీగా వరద నీరు చేరింది. సెల్లార్‌లోని లైబ్రరీలో చదువుకుంటున్న 33 మంది విద్యార్థులు ఈ వరదలో చిక్కుకున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 30 మంది విద్యార్థులను ప్రాణాలతో బయటికి తీసుకొచ్చారు. కానీ అప్పటికే ముగ్గురు విద్యార్థులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఇద్దరు యువతులు, ఒక యువకుడు ఉన్నారు.



# దేశంలో పాముకాటుతో ఏటా 50 వేల మంది మృతి

**డేస్క్, నేటిధాత్రి:** భారత్‌లో పాముకాటు మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. విష సర్పాల కారణంగా దేశంలో ఏటా వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ మేరకు పాముకాటు మరణాలపై బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ లో చర్చ సందర్భంగా బీహార్ రాష్ట్రం సరన్ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ ఈ విషయాన్ని లేవనెత్తారు. దేశంలో పాము కాటు కారణంగా ఏటా 50 వేల మంది మరణిస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమన్నారు. 'భారత్‌లో ఏటా 30 నుంచి 40 లక్షల మంది ప్రజలు పాము కాటుకు గురవుతున్నారు. అందులో 50 వేల మంది మరణిస్తున్నారు. ఇది ప్రంపంచలోనే అత్యధికం' అని సభలో పాము కాటు మరణాలపై ఆందోళన వ్యక్తం చేశారు. సభలో సమస్యలపై చర్చ సందర్భంగా వేలూరు ఎంపీ ఎం.కతీర్ ఆనంద్ బీడీ కార్మికుల దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. బీడీ కార్మికుల్లో ఎక్కువ మంది మహిళలు ఉన్నారన్నారు. కేంద్రం నిధులు సరిపోవడం లేదని, వారి



వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులు దుమ్ము, ఇతర వృత్తిపరమైన ప్రమాదాలకు గురికావడాన్ని గమనించి బడ్జెట్ కేటాయింపుల్లో పరిగణనలోకి తీసుకుని 60 ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ అందించాలని కేంద్రాన్ని కోరారు.




# అయోధ్య మసీదు స్థలం నాది

▸▸ ఢిల్లీ మహిళ వెల్లడి.. ఖండించిన మసీదు ట్రస్ట్

లక్నో, నేటిధాత్రి:
అయోధ్యలో మసీదు నిర్మాణానికి కేటాయించిన 5 ఎకరాల భూమి తనదని రాణి పంజాబీ అనే మహిళ వాదిస్తున్నారు.



సుప్రీంకోర్టును ఆశ్రయించి తన భూమిని తాను స్వాధీనం చేసుకుంటానని ప్రకటించారు. ఆ భూమి తన కుటుంబానికి చెందినదని, పత్రాలన్నీ తన వద్ద ఉన్నాయని రాణి అన్నారు. ఆమె వాదనను మసీద్ ట్రస్ట్ హెడ్ ఫారూకీ ఖండించారు. భూమిపై ఆమె హక్కుల్ని 2021లో అలహాబాద్ హైకోర్టు తిరస్కరించిన సంగతిని ఆయన గుర్తుచేశారు.

## ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంలో హర్యానా యువకుడు మృతి



న్యూఢిల్లీ మాస్కో, నేటిధాత్రి:
ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా ఆర్మీ తరఫున పోరాడిన హర్యానా యువకుడు మరణించాడు. 22 ఏళ్ల రవి మౌన్ యుద్ధంలో చనిపోయినట్లు మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ధృవీకరించినట్లు అతడి కుటుంబం తెలిపింది. హర్యానాలోని కైతాల్ జిల్లా మాటౌర్ గ్రామానికి చెందిన రవి ఈ ఏడాది జనవరి 13న ట్రాన్స్‌పోర్ట్‌లో ఉద్యోగం కోసం రష్యా వెళ్లాడని సోదరుడు అజయ్ మౌన్ తెలిపాడు. దీని కోసం ఎకరం భూమిని విక్రయించి రూ. 11.50 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పాడు. అయితే రవిని బలవంతంగా రష్యా సైన్యంలో చేర్చారని, జైలులో బంధిస్తామని బెదిరించి ఉక్రెయిన్ దళాలకు వ్యతిరేకంగా పోరాడటానికి సరిహద్దుకు పంపారని ఆరోపించాడు. కాగా, మార్చి 12 వరకు రవితో టచ్‌లో ఉన్నట్లు అతడి సోదరుడు అజయ్ తెలిపాడు. ఆ తర్వాత ఎలాంటి సమాచారం లేకపోవడంతో జూలై 21న మాస్కోలోని భారత రాయబార కార్యాలయానికి లేఖ రాసినట్లు చెప్పాడు. రష్యా యుద్ధంలో అతడు చనిపోయినట్లు రాయబార కార్యాలయం తమకు చెప్పిందన్నాడు. అలాగే మృతదేహాన్ని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్ష కోసం కుటుంబ సభ్యుల నమూనాలను రష్యా కోరినట్లు భారత ఎంబసీ సమాచారం ఇచ్చిందని వెల్లడించాడు. సోదరుడి మృతదేహాన్ని భారత్‌కు తెచ్చేందుకు అవసరమైన డబ్బు తమ వద్ద లేదని వాపోయాడు. ఈ నేపథ్యంలో దీనికి సహకరించాలని ప్రధాని మోదీని అభ్యర్థించాడు. మరోవైపు ఇటీవల ప్రధాని మోదీ రష్యాలో పర్యటించారు. రష్యా ఆర్మీలో పని చేస్తున్న భారతీయులను త్వరగా విడుదల చేయాలని ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌ను కోరారు. దీనికి ఆయన అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆర్మీ నుంచి భారతీయ పౌరులందరినీ త్వరగా విడుదల చేస్తామని రష్యా హామీ ఇచ్చింది.

## మానవాళి చరిత్రలోనే భారీ మూలకం

న్యూయార్క్, నేటిదాత్రి:
మానవళి చరిత్రలో ఇప్పటివరకు చూడని భారీ మూలకాన్ని సృష్టించేందుకు ఒక్క అడుగు దూరంలో ఉన్నట్టు అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు తెలిపారు. టైటానియం పార్టికల్ బీమ్ ఉపయోగించి నివర్‌మోరియం, 'ఎలిమెంట్ 116' నుంచి రెండు పరమాణువులను సృష్టించినట్టు లారెన్స్ బెర్కెలే నేషనల్ ల్యాబొరేటరీ(బెర్కెలే ల్యాబ్) శాస్త్రవేత్తలు న్యూక్లియర్ స్ట్రక్చర్ 2024 సదస్సులో ప్రకటించారు. 120వ మూలకాన్ని సృష్టించడంలో ఇది కీలకమైన అడుగు అని చెప్పారు. ఈ మూలకాన్ని సృష్టించడం అంత సులువు కాకపోయినా, సాధ్యమేనని బెర్కెలే ల్యాబ్



న్యూక్లియర్ సైన్స్ విభాగం డైరెక్టర్ రీయర్ క్రూకెన్ తెలిపారు. కాగా, ఇప్పటివరకు శాస్త్రవేత్తలు కనుగొన్న 118 మూలకాల్లో ఈ ల్యాబ్‌లోనే 16 మూలకాలను కనుగొన్నారు.

## హిప్పోపొటామస్ దాడి జూ కేర్‌టేకర్ మృతి



రాంచీ, నేటిధాత్రి:
నీటి ఏనుగు లేదా నీటి గుర్రంగా పిలిచే హిప్పోపొటామస్ దాడి చేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన సంరక్షకుడు మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ జూలోని మిగతా కేర్‌టేకర్లు నిరసన వ్యక్తం చేశారు. జార?ండ్ రాజధానిలో ఈ సంఘటన జరిగింది. రాంచీలోని భగవాన్ బిర్సా బయోలాజికల్ పార్క్‌లో ఒక హిప్పోపొటామస్ ఇటీవల ఒక పిల్లకు జన్మనిచ్చింది. శుక్రవారం 54 ఏళ్ల జంతు సంరక్షకుడు సంతోష్ కుమార్ మహతో ఆ ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లాడు. పుట్టిన పిల్లను అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో తల్లి హిప్పోపొటామస్ అతడిపై దాడి చేసింది. కాగా, తీవ్రంగా గాయపడిన జూ కేర్‌టేకర్ సంతోష్ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. జూ డైరెక్టర్ జబ్బర్ సింగ్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. విధుల్లో ఉండగా మరణించిన సంతోష్ కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. మరోవైపు నిబంధనల ప్రకారం అడవి జంతువుల దాడిలో మరణించిన వ్యక్తికి రూ. 4 లక్షల పరిహారం కూడా లభిస్తుందని జూ డైరెక్టర్ జబ్బర్ సింగ్ తెలిపారు. సంతోష్ ఆసుపత్రి ఖర్చులను జూ అథారిటీ భరిస్తుందని చెప్పారు. అలాగే అతడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కూడా ప్రయత్నిస్తామని అన్నారు. కాగా, హిప్పోపొటామస్ దాడిలో జూ కేర్‌టేకర్ సంతోష్ కుమార్ మరణించడంపై మిగతా జూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. జూ అథారిటీకి వ్యతిరేకంగా ప్రధాన గేటును మూసివేశారు. పర్మినెంట్, క్యాజువల్ సహా సుమారు 112 మంది సిబ్బంది ఆ జూలో పనిచేస్తున్నారు.

## స్మార్ట్‌ఫోన్ల నీలి కాంతితో చర్మానికి ముడతలు!

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
స్మార్ట్‌ఫోన్లు అతిగా వాడితే కళ్లు ఒత్తిడికి గురవుతాయని, నిద్రకు భంగం వాటిల్లుతుందని తెలిసిందే. అయితే ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు, టీవీల నుంచి వెలువడే నీలి కాంతి వల్ల చర్మంపై ముడతలు ఏర్పడుతాయని తాజా అధ్యయనంలో తేలింది. మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ, డెట్రాయిట్‌లోని హెన్రీ ఫోర్డ్ దవాఖాన పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. నీలి కాంతి కొల్లాజెన్ ప్రోటీన్‌పై ప్రభావం చూపుతుందని, ఇది చర్మంపై ముడతలకు దారితీస్తుందని పరిశోధకులు వెల్లడించారు.



## విదేశాల్లో 633 మంది భారతీయ విద్యార్థులు మృతి



న్యూఢిల్లీ: నేటిధాత్రి:
విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల్లో 633 మంది మరణించారు. కెనడా, అమెరికాలో మరణాల సంఖ్య అత్యధికంగా నమోదయ్యాయి. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. కేరళ ఎంపీ కొడికున్నిల్ సురేష్ శుక్రవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సమాధానమిచ్చారు. గత ఐదేళ్లలో 633 మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో మరణించినట్లు తెలిపారు. ప్రమాదాలు, వైద్య పరిస్థితులు, దాడులు వంటి కారణాల వల్ల 2019 నుంచి 41 దేశాల్లో 633 మంది భారతీయ విద్యార్థులు చనిపోయినట్లు చెప్పారు. కాగా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం కెనడాలో అత్యధికంగా 172 మంది భారతీయ విద్యార్థుల మరణించారు. ఆ తర్వాత 108 మరణాలతో అమెరికా రెండో స్థానంలో ఉంది. బ్రిటన్‌లో 58, ఆస్ట్రేలియాలో 57, రష్యాలో 37, జర్మనీలో 24, పాకిస్థాన్‌లో ఒక భారతీయ విద్యార్థి మరణాలు నమోదయ్యాయి. మరోవైపు విదేశాల్లో జరిగిన దాడుల్లో 19 మంది భారతీయ విద్యార్థులు మరణించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. కెనడాలో జరిగిన దాడుల్లో అత్యధికంగా తొమ్మిది మంది, అమెరికాలో ఆరుగురు మరణించారు. ఆస్ట్రేలియా, చైనా, బ్రిటన్, కిర్గిజ్‌స్థాన్‌లో జరిగిన దాడుల్లో ఒక్కరు చొప్పున ఇండియన్ స్టూడెంట్స్ చనిపోయారు. గత మూడేళ్లలో 48 మంది భారతీయ విద్యార్థులను అమెరికా నుంచి బహిష్కరించినట్లు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. వారి బహిష్కరణకు గల కారణాలను అమెరికా అధికారులు అధికారికంగా ప్రకటించలేదని చెప్పారు. అయితే విదేశాల్లోని భారతీయ విద్యార్థులకు భద్రత కల్పించడం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతలలో ఒకటని అన్నారు.

## అడవిలో మహిళ ఆర్తనాదాలు

ముంబై, నేటిధాత్రి:
ఒక మహిళను అడవిలోని చెట్టుకు గొలుసులతో కట్టేశారు. గొర్రెలు కాసుకునే వ్యక్తి ఆమె ఆర్తనాదాలు విన్నాడు. ఆ మహిళ వద్దకు చేరుకున్నాడు. ఆమె దీనస్థితి చూసి షాకయ్యాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఆ మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం సాయంత్రం సోనూర్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి అటవీ ప్రాంతంలో మహిళ కేకలు విన్నాడు. ఆమె వద్దకు చేరుకున్న అతడు, గొలుసులతో చెట్టుకు కట్టేసి ఉన్న మహిళను చూసి షాక్ అయ్యాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. కాగా, పోలీసులు ఆ అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. ఇనుప గొలుసులతో చెట్టుకు కట్టేసిన 50 ఏళ్ల మహిళను కాపాడారు. అమెరికా పాస్‌పోర్ట్ ఫొటో కాపీ, తమిళనాడు చిరునామాతో ఆధార్ కార్డు, ఇతర పత్రాలు ఆమె వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఆ మహిళను తొలుత



రెండు ఆసుపత్రులకు తరలించారు. ఆమె మానసిక, ఆరోగ్య పరిస్థితి నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం గోవా మెడికల్ కాలేజీకి తరలించారు. ఆ మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు డాక్టర్లు చెప్పారు. మరోవైపు ఆ మహిళను లలితా కయీగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నదని చెప్పారు. ఆ మహిళ పదేళ్లుగా భారత్‌లో ఉంటున్నదని, ఆమె వీసా గడువు ముగిసినట్లు గుర్తించామన్నారు. ఆ మహిళ జాతీయతను నిర్ధారించడానికి ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. కాగా, తమిళనాడుకు చెందిన భర్త ఆమెను అడవిలోని చెట్టుకు గొలుసులతో కట్టేసి పారిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఆమె ఎన్ని రోజులు ఆ అడవిలో అలాంటి దీనస్థితిలో ఉన్నదో తెలియదన్నారు. తమిళనాడు, గోవాలోని ఆ మహిళ బంధువులను గుర్తించి ఆమె సమాచారం సేకరించేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.

## పాత సోడా క్యాన్లతో స్వచ్ఛ ఇంధనం

న్యూయార్క్, నేటిధాత్రి:
శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా పాత సోడా క్యాన్లు, సముద్ర జలాలతో స్వచ్ఛ ఇంధనాన్ని తయారుచేయవచ్చని చెప్తున్నారు అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ)కి చెందిన పరిశోధకులు. అల్యూమినియం సోడా క్యాన్లు సముద్రపు నీటిలో పడినప్పుడు బుడగలు ఉత్పత్తి అవుతాయని, సహజంగా హైడ్రోజన్ తయారవుతుందని వీరు కనుగొన్నారు. ఈ గ్యాస్‌ను ఇంజిన్లు, ఫ్యూయెల్ సెల్‌లకు ఉపయోగించవచ్చని, దీని



ద్వారా కర్బన ఉద్గారాలు ఉత్పత్తి కావని వీరు తెలిపారు.

## తరగతి గదిలో ప్రిన్సిపల్ దర్జాగా నిద్ర

♦ పిల్లలతో గాలి విసిరించుకుంటూ సేవలు

**అలీగఢ్, నేటిధాత్రి:** విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ప్రిన్సిపాల్ కమ్ టీచర్ ఒకరు ఏకంగా క్లాస్ రూమ్‌లోనే హాయిగా నిద్రపోయారు. తరగతి గదిలో నేలపై చాప వేసుకొని సేదతీరారు. పైగా ఆమె నిద్రకు ఎలాంటి భంగం కలగకుండా విసనకర్రతో విసిరే బాధ్యతను విద్యార్థులకు అప్పగించారు. దీంతో వంతులవారీగా పిల్లలు ఆమెకు సేవలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లా ధనిపూర్ ప్రాంతంలోని గోకుల్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో చేటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. దీంతో ప్రాథమిక విద్యాశాఖ అధికారి రాకేశ్ కుమార్ సింగ్.. క్లాసులో నిద్రపోయిన డింపుల్ బన్సాల్ అనే ఆ మహిళా ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి



విచారణకు ఆదేశించారు. ఆమె విద్యార్థులను కొడుతున్న మరో వీడియో కూడా వైరల్ అయ్యింది. దీనిపై కూడా విచారణ చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

## న్యూయార్క్ పార్క్‌లో కాల్పుల కలకలం



డేస్క్, నేటిధాత్రి: అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. న్యూయార్క్ రాష్ట్రంలోని ఓ పార్క్ లో కాల్పుల మోత మోగింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. రోచెస్టర్ నగరంలోని మాపుల్‌వుడ్ పార్కులో ఆదివారం సాయంత్రం 6:20 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రోచెస్టర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ కెప్టెన్ గ్రెగె బెల్లో తెలిపిన వివరాల ప్రకారం.. మాపుల్‌వుడ్ పార్క్ వద్ద ప్రజలు పెద్ద ఎత్తున గుమిగూడిన సమయంలో కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఓ వ్యక్తి విచక్షణా రహితంగా కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో 20 ఏళ్ల యువకుడు మరణించగా.. ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న రోచెస్టర్ పోలీసులు.. నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు న్యూయార్క్ మీడియా నివేదించింది.

## నేతాజీ అస్థికలను భారత్‌కు తెప్పించండి



కోల్‌కతా, నేటిధాత్రి:
ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారత్‌కు తెప్పించాలని ఆయన మనుమడు చంద్రకుమార్‌బోస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీకి ఒక లేఖ రాశారు. జపాన్ రాజధాని టోక్యోలోని రెంకోజీ దేవాలయంలో భద్రపర్చిన నేతాజీ అవశేషాలను ఆగస్టు 18వ తేదీ కల్లా భారత్‌కు రప్పించాలని కోరారు. బోస్ మరణంపై ఉన్న తప్పుడు కథనాలకు తెరదించుతూ కేంద్రం నిజాలు వెల్లడిస్తూ ప్రకటన చేయాలని కోరారు. పరాయి గడ్డపై నేతాజీ అస్థికలు ఉండటం దేశానికి ఎంతో అవమానమని ఆయన పేర్కొన్నారు.






# పవన్‌తో మూవీపై నిర్మాత రామ్ తాళ్లూరి

పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా క్షణం తీరిక లేకుండా ఉన్నారు. మరి చేతిలో ఉన్న సినిమాలు ఎప్పుడు పూర్తి చేస్తారు? అనేది మాత్రం మిలియన్ డాలర్ల ప్రశ్నే. ప్రస్తుతం హరిహరవీరమల్లు, ఓజీ, ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటిలో హరిహరవీరమల్లు, ఓజీ దాదాపు పూర్తకావచ్చాయి. 'ఉస్తాద్ భగత్‌సింగ్' చాలా షూటింగ్ చేయాల్సివుంది. ఓవైపు వీటిని ఎప్పుడు పూర్తి చేస్తారా.. అని అభిమానులు ఎదురు చూస్తుంటే.. మరోవైపు పవన్‌కల్యాణ్ నాలుగో సినిమాకు సంబంధించిన అప్‌డేట్ రీసెంట్‌గా వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే.. సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ హీరోగా రామ్ తాళ్లూరి ఓ చిత్రాన్ని గతంలో అనౌన్స్ చేశారు. మూడేళ్ల క్రితం ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్ కూడా విడుదల చేశారు. ఆ తర్వాత చడీచప్పుడూలేదు. ఆదివారం విశ్వక్‌సేన్ 'మెకానిక్ రాకీ' సినిమా ప్రెస్‌మీట్‌కి విచ్చేసిన నిర్మాత రామ్ తాళ్లూరిని పవన్ సినిమా గురించి విలేకరులు ప్రశ్నించగా, ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ఏం జరుగుతుందో మీకు తెలుసు. ఇప్పుడేదీ మన చేతుల్లో లేదు. మాసైడ్ వర్క్ పూర్తయింది. స్క్రిప్ట్ కూడా లాక్ చేశాం. పూజా కార్యక్రమం కూడా ముగించాం. రీసెంట్‌గా ఆయన్ని కలిశా. 'వీలు చూసుకొని సినిమా చేయొచ్చు..' అన్నారు. ఇక అంతా ఆయన చేతిల్లోనే ఉంది. ఆయన ఎప్పుడంటే అప్పుడే..' అంటూ చెప్పుకొచ్చారు రామ్ తాళ్లూరి.

# తెలుగులో దుల్కర్ సల్మాన్ వరుస సినిమాలు



మలయాళంతో సమానంగా తెలుగు సినిమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు నటుడు దుల్కర్ సల్మాన్. తెలుగులో ఆయన చేసిన మహానటి, సీతారామం, రీసెంట్ పానిండియా హిట్ 'కల్కి 2898ఏడీ' సినిమాలు బ్లాక్‌బాస్టర్స్‌గా నిలిచాయి. ప్రస్తుతం దుల్కర్ చేస్తున్న తెలుగు సినిమా 'లక్కీభాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకుడు. 1980-90 మధ్య కాలంలో అసాధారణ విజయాన్ని సాధించిన ఓ సాధారణ బ్యాంక్ క్యాషియర్ ప్రయాణమే ఇతివృత్తంగా ఈ సినిమా తెరకెక్కుతున్నది. దుల్కర్ కెరీర్‌లో చిరస్మరణీయంగా నిలిచే పాత్ర ఇదని మేకర్స్ చెబుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. దుల్కర్‌సల్మాన్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ ట్రాక్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. 'శభాష్ సోదరా.. కాలరెత్తి తిరగరా.. కరెన్సీ దేవి నిను వరించెరా..' అంటూ సాగే పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, జి.వి.ప్రకాశ్‌కుమార్ స్వరపరిచారు. ఉషా ఉతుప్ ఆలపించారు. సెప్టెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఇదేరోజున దుల్కర్ తెలుగులో చేస్తున్న తాజా సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ కూడా వచ్చేసింది. సినిమా పేరు 'ఆకాశంలో ఒక తార'. పవన్ సాధినేని దర్శకుడు. దుల్కర్ పుట్టినరోజు సందర్భంగానే ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ లుక్‌లో దుల్కర్ రైతులా కనిపిస్తున్నారు. పోస్టర్‌లో ఓ పాప కూడా స్కూల్ బ్యాగ్‌తో కనిపిస్తున్నది. దీన్ని బట్టి ఇది ఛైల్డ్ సెంటిమెంట్ మూవీ అని చెప్పొచ్చు. గీతాఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్ బాక్స్ మీడియా సమర్పణలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో షూటింగ్ మొదలుకానుంది. మొత్తానికి తెలుగు హీరోలతో సమానంగా బిజీ అయిపోయారు దుల్కర్.

# వారి పాత్రలపై ఆసక్తిని పెంచేలా విడాముయర్చి పోస్టర్



అజిత్‌కుమార్ కథానాయకుడిగా కోలీవుడ్‌లో రూపొందుతోన్న పాన్ఇండియా చిత్రం 'విడాముయర్చి'. మగిళ్ తిరుమేని దర్శకుడు. అజిత్, లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో యాక్షన్‌కింగ్ అర్జున్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆదివారం అర్జున్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ లుక్‌లో రోడ్‌పై అర్జున్ ట్కస్టైలిష్‌గా నిలబడివున్నారు. నేపథ్యంలో అజిత్ షాడోగా కనిపిస్తున్నాడు. అర్జున్, అజిత్ పాత్రలపై ఆసక్తిని పెంచేలా ఈ పోస్టర్ ఉంది. 'ఎఫర్ట్స్ నెవర్ ఫెయిల్'(కష్టం ఎప్పటికీ వృథాకాదు) అని అర్థం వచ్చేలా ఓ వాక్యం కూడా ఈ పోస్టర్‌పై కనిపిస్తున్నది. త్రిష ఇందులో కథానాయిక. ఈ చిత్రానికి కెమెరా: ఓంప్రకాశ్, సంగీతం: అనిరుథ్.

# అంత ప్రేమను ఊహించలేదు

ప్రస్తుతం రష్మిక క్రేజ్ మామూలుగా లేదు. కేవలం ఆమె కోసమే టిక్కెట్స్ తెగే స్థాయికి ఎదిగింది నేషనల్ క్రష్ రష్మిక. అలాంటి స్టార్ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొంటే ఏమన్నా ఉందా!? అభిమానుల్ని కంట్రోల్ చేయడం చిన్న విషయం కాదు కదా.. రీసెంట్‌గా కేరళలో ఇలాంటి పరిస్థితే ఎదురైంది రష్మిక కేరళలోని కరునాగపల్లిలో ఓ పబ్లిక్ ఈవెంట్‌కి హాజరైంది. దాంతో వేలాదిగా అభిమానులు



తరలివచ్చారు. కంట్రోల్ చేయడం కేరళ పోలీసులకు పెద్ద టాస్క్‌గా మారింది. దీనిపై రష్మిక తన ఎక్స్(ట్విటర్) ద్వారా స్పందించింది. జూలై 25 నా జీవితంలో మర్చిపోలేను. కేరళ కరునాగపల్లి ప్రజానీకం నాపై చూపించిన ప్రేమ మాటల్లో చెప్పలేకపోతున్నా. అంత ప్రేమను అస్సలు ఊహించలేదు. నా హృదయం ఆనందంతో నిండిపోయింది. ఇంత ఆరాధింపబడటానికీ.. ఇంత ప్రేమను పొందటానికీ నేనేం చేశాను? కేవలం ఒక నటిని ఇంతగా అభిమానిస్తారా? సంతోషంలో మాటలు రావడంలేదు. మిమ్మల్ని ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటా' అంటూ భావోద్వేగానికి లోనయ్యింది రష్మిక.



# మలక్‌పేట్ రాకీ హంగామా

'ఇది బ్యూటిఫుల్ ట్రైయాంగిల్ లవ్‌స్టోరీ. అలాగే రొమాంటిక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్ కూడా. శ్రద్ధా శ్రీనాథ్, మీనాక్షి చౌదరి ఇద్దరూ వండర్‌ఫుల్ కో స్టార్స్. పనిచేసిన అందరికీ గుర్తుండిపోయే సినిమా ఇది. సంగీతం, కెమెరా, ఆర్ట్, స్క్రిప్ట్.. ఇలా అన్ని విధాలా సినిమా ఆకట్టుకుంటుంది. మలక్‌పేట్ నేపథ్యంతో కూడిన ఈ కథలో నా పాత్ర మాస్ మెచ్చేలా ఉంటుంది. సినిమా చూసిన అందరూ బాగా ఎంజాయ్ చేస్తారు' అని హీరో విశ్వక్‌సేన్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతోన్న చిత్రం 'మెకానిక్ రాకీ'. రవితేజ ముళ్లపూడి దర్శకుడు. రామ్ తాళ్లూరి నిర్మాత. అక్టోబర్ 31న దీపావళి కానుకగా సినిమా విడుదల కానుంది. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ని ఆదివారం హైదరాబాద్‌లో మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వక్‌సేన్ మాట్లాడారు. 'దర్శకుడు రవితేజ చాలా ట్యాలెంటెడ్. సినిమాను ప్రేమిస్తాడు. ఆ ప్రేమంతా తన టేకింగ్‌లో కనిపించింది. అద్భుతంగా తీశాడు. జేక్స్ బిజోయ్ న్యూ ఏజ్ మ్యూజిక్ ఇచ్చాడు. పాటలన్నీ బావున్నాయి. దీపావళి కానుకగా విడుదలవుతున్న ఈ సినిమా తప్పకుండా దీవాలీ క్రాకర్ అవుతుంది.'అని నమ్మకం వ్యక్తం చేశారు విశ్వక్‌సేన్. 'మెకానిక్ రాకీ' మంచి మాస్ ఎంటర్‌టైనర్ అని, అందరికీ నచ్చుతుందని నిర్మాత నమ్మకం వెలిబుచ్చారు. ఇందులో తన పాత్ర రిలేటబుల్‌గా ఉంటుందని మీనాక్షి చౌదరి చెప్పింది. ఇంకా దర్శకుడుతోపాటు చిత్ర యూనిట్ సభ్యులు కూడా మాట్లాడారు.

# ఫిలిం సిటీలో 'పుష్ప 2' క్లైమాక్స్..

ఫ్యామిలీతో కలిసి ట్రిప్‌కు వెళ్లిన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియా తిరిగి వచ్చేశాడు. గత కొన్ని రోజులుగా అల్లు అర్జున్‌కు, దర్శకుడు సుకుమార్‌కి మధ్య గొడవలు అయినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పుష్ప 2 షూటింగ్ చివరి దశలో ఉన్న క్రమంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు.. దీంతో అల్లు అర్జున్ సుకుమార్ మీద ఉన్న కోపంతో తన గడ్డం తీసేసి ట్రిప్‌కు చెక్కేసారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలు ఫేక్ అని చిత్రబృందం తర్వాత క్లారీటి ఇచ్చింది. ఇదిలావుంటే తాజాగా హైదరబాద్‌కు వచ్చిన అల్లు అర్జున్ పుష్ప షూటింగ్‌లో పాల్గొనడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం అందింది. రామోజీ ఫిలిం సిటీలో ఇప్పటికే పుష్ప షూటింగ్ జరుగుతుండగా.. ఇతర నటులపై కొన్ని సీన్స్? తెరకెక్కిస్తున్నారు. అయితే వచ్చే నెల కొత్త షెడ్యూల్‌తో పాటు క్లైమాక్స్ సీన్స్ షూటింగ్ జరగబోతుండగా.. అల్లు అర్జున్ జాయిన్ కాబోతున్నట్లు సమాచారం. బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.



# ధనుష్ లుక్‌కి లేని సంబంధం



'రాయన్'తో నటుడిగా ప్రశంసలందుకుంటున్నారు హీరో ధనుష్. ఆయన రాబోతున్న మరో పాన్‌ఇండియా సినిమా 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకుడు. నాగార్జున ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. నేడు ధనుష్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమాలో ధనుష్ పాత్రకు సంబంధించిన పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'కుబేర' అనే టైటిల్‌కీ.. విడుదల చేసిన లుక్‌కి సంబంధమే లేదని చెప్పాలి. మాసిన గడ్డంతో, బికారిగా పోస్టర్‌లో కనిపిస్తున్నారు ధనుష్. నటుడిగా ధనుష్‌ని మరోస్థాయిలో నిలబెట్టే సినిమా అవుతుందని మేకర్స్ చెబుతున్నారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్‌రావు.

ఆరోగ్య ధాత్రి



# కుంకుమ పువ్వును ఇలా వాడితే.. డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు..!

కుంకుమపువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. నిజానికి కుంకుమ పువ్వును క్రోకస్ సాటివస్ అనే మొక్క పువ్వు పుప్పొడి నుంచి సేకరిస్తారు. ఈ పుప్పొడి రేకులను ఎండబెట్టి కుంకుమ పువ్వుగా చేస్తారు. కుంకుమపువ్వును ఆంగ్లంలో సాఫ్రాన్ అంటారు. కుంకుమపువ్వును రకరకాల స్వీట్లను తయారు చేయడం వాడుతారు. ఆయుర్వేదం పరంగా కూడా దీన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. కుంకుమపువ్వులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, థయామిన్, ఫోలేట్, విటమిన్ బి6, కాపర్ వంటి పోషకాలు లభిస్తాయి. కుంకుమ పువ్వు ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన ఔషధ మూలిక. అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడేందుకు కుంకుమపువ్వును తీసుకుంటారు. కుంకుమ పువ్వు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు

### నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది:

కుంకుమపువ్వులో ఒత్తిడిని తగ్గించే చాలా శక్తివంతమైన పదార్థాలు ఉన్నాయి, ఇవి మీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. మీరు బాగా ఎక్కువసేపు నిద్రపోవడానికి సహాయపడతాయి. మీకు నిద్రలేమి వంటి సమస్యలు ఉంటే, మీరు ప్రతిరోజూ కుంకుమపువ్వును తీసుకోవాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

### జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం:

ఔషధ గుణాలు కలిగిన కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు నయమవుతాయి. గ్యాస్, అజీర్ణం ఆమ్లత్వం మొదలైన వాటి నుండి ఉపశమనం వంటిది. కాబట్టి రోజూ పాలతో కుంకుమపువ్వును తినండి.

### కుంకుమపువ్వు కంటి చూపును మెరుగుపరుస్తుంది:

కుంకుమపువ్వు కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వయసు పెరిగే కొద్దీ దృష్టిలోపం ఉన్నవారు కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఇందులో క్రోసిన్ సఫ్రానల్ వంటి కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

### జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది:

ఆయుర్వేద వైద్య పద్ధతుల ప్రకారం, కుంకుమపువ్వు మానసిక శక్తిని పెంపొందించడంలో చాలా ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. ఇందులో కుంకుమపువ్వులో ఉండే ప్రత్యేక యాంటీఆక్సిడెంట్లు అల్జీమర్స్



వ్యాధి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి.

### బరువును తగ్గిస్తుంది:

ఒక చిటికెడు కుంకుమపువ్వు మీ ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది, తద్వారా మీకు అతిగా తినే అలవాటు ఉంటే దానిని దూరం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కుంకుమపువ్వు తీసుకోవడం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. .

### చర్మ సౌందర్యం పెంచుతుంది:

కుంకుమపువ్వులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి.

### కుంకుమపువ్వు ఎలా తీసుకోవాలి?

కుంకుమపువ్వును అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. పాలలో కుంకుమపువ్వు కలిపి త్రాగడం ఒక మంచి పద్ధతి. కుంకుమపువ్వులో అనేక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్షణాలు ఉన్నాయి, కాబట్టి దీనిని అనేక సాంప్రదాయ ఔషధాలలో కూడా ఉపయోగిస్తారు. అయితే కుంకుమ పువ్వు అతిగా వాడితే అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి కుంకుమపువ్వు ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించండి.



# వర్షాకాలంలో ఇమ్యూనిటీని పెంచే సూపర్ ఫుడ్స్ ఇవే..!

వర్షాకాలంలో బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్, ఇన్ఫెక్షన్‌లు దాడితో అస్వస్థతకు లోనయ్యే అవకాశం ఉంటుంది. ఈ కాలంలో మెరుగైన ఆహారం తీసుకోవడం ద్వారా ఇమ్యూనిటీని పెంచుకుని వ్యాధుల బారినపడకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పులతో మన రోగనిరోధక శక్తి బలహీనపడే అవకాశం ఉండటంతో జలుబు, ఫ్లూ, కడుపుబ్బరం, డయేరియా వంటి అనారోగ్యాలు తలెత్తుతుంటాయి.

ఇక పోషకాలతో కూడిన కొన్ని సూపర్ ఫుడ్స్ ద్వారా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో ప్రధానంగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉండే అల్లం ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే జింజెరాల్ వంటి పదార్థాలు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ నిరోధిస్తాయి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే కర్కుమిన్ అనే పదార్థం పసుపులో ఉండటంతో ఇది మన ఇమ్యూనిటీని బలోపేతం చేస్తుందని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఇక యాంటి మైక్రోబల్, యాంటీవైరల్ పదార్థాలు కలిగిన వెల్లుల్లి

అల్లం
వెల్లుల్లిజి
పసుపుజి
సిట్రస్ పండ్లు
పెరుగుజి
బాదం
పాలకూరజి
గ్రీన్ టీ
పపాయజి
మష్రూమ్స్‌జి

కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వర్షాకాలంలో తీసుకోవాల్సిన సూపర్ ఫుడ్స్ విషయానికి వస్తే..

# జింక్ లోపంతో ఇమ్యూనిటీ ఇబ్బందులు

శరీరంలో పలు కీలక విధులను నిర్వర్తించడంలో అత్యవసర పోషకం జింక్ అత్యంత అవసరం. జింక్ పలు మొక్కలు, జంతు సంబంధిత ఆహారాల్లో సహజంగా లభిస్తుంది. జింక్ సరైన రీతిలో శరీరానికి అందితే రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు గాయాలు సత్వరమే మానతాయి.

చర్మ ఆరోగ్యం మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు కణాల వృద్ధిలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. పాల ఉత్పత్తులు, గుడ్లు, తృణధాన్యాలు, చేపలు, నట్స్, మాంసం, పప్పుధాన్యాలు, కొన్ని కూరగాయల్లో జింక్ సమృద్ధిగా లభిస్తుంది.

జింక్ రోజువారీ అవసరాలకు తగినంతగా తీసుకోకుంటే ఆరోగ్యంపై పెనుప్రభావం చూపుతుంది. జింక్ లోపంతో తలెత్తే లక్షణాలను, లోపాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటిస్తూ జింక్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి.

### రోజూ జింక్ ఎంత పరిమాణంలో తీసుకోవాలి..!

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులు రోజుకు 11ఎంజీ, మహిళలు 8ఎంజీ చొప్పున రోజుకు జింక్‌ను తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు 11ఎంజీ, 12ఎంజీ తీసుకోవాలి.

### జింక్ లోపిస్తే తలెత్తే లక్షణాలు

జుట్టు ఊడిపోవడం
గాయాలు త్వరగా మానకపోవడం
లైంగికాసక్తి సన్నగిల్లడం
నిస్సత్తువజి
డయేరియాజి
కంటిచూపు సమస్యలు




# వర్షాకాలంలో పసుపు పాలు తాగితే లభించే బెనిఫిట్స్ ఇవే..

వర్షాకాలంలో ఎప్పుడు ఎటువంటి అనారోగ్యం వస్తుందో తెలియని పరిస్థితి. ఒకవైపు వర్షం కురుస్తుండటంతో మరోవైపు ఆఫీసుకు వెళ్లాలంటే బద్దకించే పరిస్థితి ఉంటుంది. తప్పని సరి పరిస్థితులు బ్యాగు భుజానికి తగిలించుకుని బయలుదేరితే.. మధ్యలోకి రాగానే వచ్చే వర్షంలో తడిసి ఆఫీసుకు చేరుకుంటాం. ఇలా వర్షంలో తడవడం వల్ల జలుబు చేస్తుంది.. అటుపై జ్వరం వస్తుంది. జ్వరం వస్తే మెడికల్ లీవ్ పెట్టొచ్చు. కానీ ఎక్కువ రోజులు సిక్ అయ్యే పరిస్థితి రావద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు.

రోజువారీగా వంటకాల్లో వాడే పసుపులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో తరుచుగా వైరల్ ఇన్ ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, నేత్ర సమస్యలు వస్తుంటాయి. పసుపు పాలల్లో కలిపి తీసుకుంటే అందులో ఔషధ గుణాలు రెట్టింపవుతాయని పలు పరిశోధనల్లో తేలింది. పాలలోని పోషకాలు, పసుపులోని ఔషధగుణాలు కలగలిపి అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. కనుక ప్రతి రోజూ ఒక గ్లాస్ పాలల్లో ఒక స్పూన్ పంచదార, చిటికెడు పసుపు కలుపుకుని తాగితే పలు బెనిఫిట్లు ఉంటాయి.

పసుపులో యాంటి సెప్టిక్, కర్కు మిన్ అనే పోషకాలు ఎక్కువ. పాలల్లో పసుపు కలిపి తీసుకోవడంతో ఊపిరితిత్తుల్లో కఫం కరిగిపోయి శ్వాస తీసుకోవడం తేలికవుతుంది. ముక్కు దిబ్బడతో తల పట్టేస్తే వేడివేడిగా పసుపు కలిపిన పాలు తాగితే రిలీఫ్ పొందొచ్చు. యాంటీ యాక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా గల పసుపు తల నొప్పి, ఇతర నొప్పుల నుంచి రిలీఫ్ లభిస్తుంది.



మహిళలు నెలసరి వేళ అధిక రక్త స్రావం సమస్యతో బాధ పడుతుంటారు. అటువంటి వారికి పసుపు కలిపిన పాలు మంచి ఔషధం. శరీరంలో విడుదలయ్యే హార్మోన్ల వల్ల పొత్తి కడుపులో నొప్పి, ఇతర ఒంటి నొప్పులతో బాధ పడుతుంటారు. ఈ సమస్యల నుంచి రిలీఫ్ కావాలంటే రోజూ క్రమం తప్పకుండా పసుపు కలిపిన పాలు తాగితే అతి తక్కువ టైంలోనే రుతుస్రావ బాధలు తగ్గుతాయి. నిద్రలేమితో బాధ పడుతున్న వారికీ పసుపు కలిపిన పాలు స్లీపింగ్ టానిక్. పాలల్లోని సెరటోనిన్, మెలటోనిన్ లు, పసుపులోని వైటల్ న్యూట్రియెంట్స్ కలిసి మానసిక ఒత్తిడి తగ్గించడంతో హాయిగా నిద్ర పోవచ్చు.



# పరగడుపునే వెల్లుల్లి కలిపిన నీటిని సేవిస్తే సరి..

వెల్లుల్లి.. ప్రతి ఇంట్లో ప్రతి వంటలోనూ వాడతారు. చాలా మంది వెల్లుల్లి తినడానికి ఇష్ట పడరు కొందరికైతే దాని వాసన కూడా పడదు.. కానీ మనిషి ఆరోగ్యానికి వెల్లుల్లి దివ్యమైన ఔషధంగా పని చేస్తుంది. ఇందులో యాంటీ యాక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ వంటి పలు హెల్త్ బెనిఫిట్లు ఉన్నాయి. మానవుడిలో రోగ నిరోధక శక్తిని పెంపొందించడంతోపాటు శరీరాన్ని ఆరోగ్యకరంగా ఉంచడంలో వెల్లుల్లిలోని యాంటీ యాక్సిడెంట్లు కీలకంగా వ్యవహరిస్తాయి. జీర్ణక్రియకు మేలు చేసే వెల్లుల్లి గ్యాస్ వంటి సమస్యలను దరి చేరనివ్వదు.. అధిక రక్తపోటుతో బాధ పడే వారికి ఎంతో మేలు చేస్తుంది.

వెల్లుల్లిలోని ఎక్కువ పరిమాణంలో అడ్రినలైన్ రిలీజ్ చేయడంతో నాడీ వ్యవస్థ ఎంతో ఉత్తేజితం కావడంతో శరీరంలో జీవ క్రియ మెరుగు పరుస్తుంది. శరీరంలో పేరుకుపోయే క్యాలరీలను కరిగించేస్తుంది. కనుక ప్రతి రోజూ ఉదయం లేవగానే పరగడుపుతోనే వెల్లుల్లి రెబ్బలు నూరుకుని గోరు వెచ్చని నీటిలో కలుపుకుని తాగితే ఎంతో ప్రయోజనంగా మారుతుంది. వెల్లుల్లిలో ఉండే అలిసిన్ కెమికల్.. ఇన్‌ఫెక్షన్లతో పోరాడటంలో తోడ్పాటునిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు

# చేప కళ్లను తీసిపారేస్తున్నారా.. అయితే మీరు ఇది తెలుసుకోవాల్సిందే..!

చేపలు ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిలో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్, ప్రొటీన్లు, విటమిన్లు ఇలా ఇంకా ఎన్నో పోషకాలు ఉంటాయి. అందుకే వైద్యులు చేపలను ఎక్కువగా తీసుకోవాలని చెబుతుంటారు. ఇది తెలిసి కూడా చాలామంది నాన్ వెజ్ ప్రియులు చేపల కంటే చికెన్, మటన్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కొందరు ముళ్ళు ఉంటాయని భయపడితే, ఇంకొందరు ఇల్లంతా కవుసు వాసన వస్తుందని దూరం పెడుతారు. ఇగ కొందరు చేపలు తిన్నా దాని తల భాగాన్ని పడేస్తారు. వాస్తవానికి చేపల తలలో అధిక పోషక విలువలు ఉంటాయి.

కొంత మంది చేప తల తింటారు. కానీ, ఆ తలలో ఉండే కళ్లను ఛీ అంటూ వదిలేస్తారు. నిజానికి ఆ కళ్ళల్లో కూడా అద్భుతమైన పోషకాలు ఉంటాయి. చేప కళ్లను తింటే కంటిచూపు మెరుగుపడుతుంది. కళ్లకు మాత్రమే కాదు, గుండె ఆరోగ్యానికి కూడా చేప కళ్లు చాలా మంచిది. చేప కళ్లలోని పోషకాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండెపోటు లాంటి సమస్యలను దూరం చేస్తాయి. అంతేగాక మెదడులో రక్త ప్రసరణను క్రమబద్ధీకరించడం ద్వారా పక్షవాతం లాంటి సమస్యలు రాకుండా తోడ్పడుతాయి.

ఆటిజం లాంటి మానసిక సమస్య నుంచి బయటపడేందుకు కూడా చేపల కళ్లు సహకరిస్తాయి. ఆటిజం ఉన్న వ్యక్తులు ఊరికెనే అలసిపోతారు. ప్రతి చిన్న విషయానికి ఆత్రుతను ప్రదర్శిస్తుంటారు. వీరిలో ఆసక్తి లోపం కూడా ఉంటుంది. అలాంటి వారు చేపల కళ్లు తింటే అందులో ఉన్న ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాదు మెదడు పనితీరు మెరుగై జ్ఞాపకశక్తి పెరుగుతుంది. భావోద్వేగాలను సమతౌల్యమవుతాయి. కడుపులో ఉండే దీర్ఘకాలిక యాసిడ్ మంట తగ్గుతుంది.



అదేవిధంగా చేపల కళ్లల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ప్రశాంతమైన నిద్రకు విటమిన్ డి ఉపకరిస్తుంది. ఇక ట్యూనా, సాల్మన్ చేపలు ఆరోగ్యానికి చాలా మంచివి. పైగా వాటిలో విటమిన్ డి మోతాదు మరింత ఎక్కువగా ఉంటుంది. చేపలు క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయి. జీర్ణ క్రియను మెరుగుపరుస్తాయి. నోరు, స్వర పేటిక, పెద్ద పేగు, క్లోమం వంటి అవయవాలకు వచ్చే క్యాన్సర్‌ను చేప మాంసం తగ్గిస్తుందని అమెరికన్ జర్నల్ ఆఫ్ టెక్నికల్ న్యూట్రిషన్ అధ్యయనం తెలిపింది.

# జొన్నలు మధుమేహులకే కాదు, హృద్రోగులకూ మేలు చేస్తాయి.. ఎలాగంటే..!

ఆరోగ్యం బాగుండాలంటే చిరుధాన్యాలకు మించిన ప్రత్యామ్నాయం లేదు. మధుమేహం, బీపీ లాంటి దీర్ఘకాలిక రోగుల సంఖ్య ఏటికేడు పెరిగిపోతుండటంతో చిరుధాన్యాలకు డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా కొర్రలు, అరికలు, జొన్నలు, రాగులు, సజ్జలు వంటి వాటిని జనం ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిలో అన్నింటి కంటే ఎక్కువ ప్రయోజనకరమైనవి, మిగతావాటితో పోల్చితే తక్కువ ధరకు లభ్యమయ్యేవి జొన్నలు మాత్రమే. జొన్నలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో తెలుసుకుందాం..

జొన్నలతో లాభాలు..

1. జొన్నలతో చేసే ఏ పదార్థమైనా బలవర్ధకమైనదే. బియ్యం, గోధుమలతో పోల్చితే జొన్నల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. రోజూ జొన్నపిండితో చేసిన రొట్టెలు తినడంవల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అదేవిధంగా జొన్న గటక, జొన్న జావ, జొన్న అన్నం ఇలా ఏ రకంగా తీసుకున్నా జొన్నలతో మేలే జరుగుతుంది.

2. జొన్నల్లో ఇనుము, ప్రోటీన్లు, పీచు పదార్థాల్లాంటి పోషకాలు ఎక్కువ. కాబట్టి గుండె జబ్బులు రాకుండా అడ్డుకునే గుణం జొన్నల్లో ఉంది. గుండె జబ్బులు ఉన్నవాళ్లకు కూడా సమస్య తీవ్రం కాకుండా చూడటంలో జొన్నలు తోడ్పడుతాయి.



3. ఆరోగ్యానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్స్ జొన్నల్లో పుష్కలంగా ఉంటాయి. శరీరంలో ఉండే చెడు కొవ్వును తగ్గించే శక్తి జొన్నలకు ఉంది.

4. ఎముకలను బలిష్టంగా ఉంచేందుకు కావాల్సిన ఫాస్పరస్ జొన్నల్లో లభిస్తుంది. నరాల బలహీనతను తగ్గించే గుణం కూడా జొన్నలకు ఉంది.

5. రోజూ జొన్నలతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడంవల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వయసు పెరిగేకొద్దీ వచ్చే మతిమరుపు, కంటిచూపు మందగించడం లాంటి సమస్యలు కూడా జొన్నలు ఎక్కువగా వాడటంవల్ల తగ్గుతాయి.

6. జొన్నల్లో పిండి పదార్థం ఎక్కువగా ఉండటంవల్ల జీర్ణశక్తి పెంపొందుతుంది. జొన్నలు ఆహారంగా తీసుకోవడంవల్ల జీర్ణశక్తికి కావాల్సిన హార్మోన్‌లు కూడా వృద్ధి చెందుతాయి.




# కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడే..

# రేవంత్‌లా సంచులు మోసే చంద్రుడు కాదు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బావుల వద్ద మీటర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నిప్పులు చెరిగారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడారు.
మొన్న ఇదే సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రూ. 30 వేల కోట్ల నష్టానికి సిద్ధపడ్డాం కానీ.. బోరు బావుల వద్ద మీటర్లు పెట్టలేదు అని గుర్తు చేశారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హరీశ్‌రావు మాట్లాడింది తప్పని చెప్పారు. కేసీఆర్, మోదీ సంతకాలు పెట్టారని కొలంబస్, వాస్కోడిగామా లాగా రేవంత్ రెడ్డి ఒక పత్రం పట్టుకొచ్చారు. కొన్ని పదాలు డిలీట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి చదివారు అని గుర్తు చేశారు.
హరీశ్‌రావు కేవలం ఉదయ్ పథకం గురించి చెప్పారు. ఈ పథకంలో 27 రాష్ట్రాలు చేరాయి. ఈ పథకం డిస్కలం ఆర్థిక పరిస్థితిని సరిదిద్దడానికి తీసుకొచ్చారు. ఉదయ్ పథకంలో మా కంటే ముందే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు చేరాయి. ఆ తర్వాత మేం కూడా చేరాం.. సీఎం ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.
2014కు ముందు 24 గంటల విద్యుత్ ఇస్తే.. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రం అంధకారం అయిందని రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఒక్క ట్రాన్స్‌ఫార్మర్, పోల్స్ పెట్టలేదని చెబుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత ఇండ్ల మీద నుంచి విద్యుత్ లైన్లు వెళ్లలేదు. 2014కు ముంద కరెంట్ లైన్ల కింద ఇండ్లు కట్టుకున్నారు. చాలా వరకు అలాంటి కనెక్షన్లను తొలగించాం. తెలంగాణ ఏర్పాటు నాటికి 7 వేల మెగావాట్లు.. 2024 నాటికి 19483 మెగావాట్లు.. అంటే పదేండ్లలో 11 వేలు పెరిగింది. సోలార్ కెపాసిటీ.. 60 ఏండ్లలో 74 మెగావాట్లు. మేం వచ్చిన తర్వాత 6132 మెగవాట్లు ఇచ్చాం. 2014కు ముందు విద్యుత్ పీక్ డిమాండ్ 5661 మెగవాట్లు.. మేం అధికారంలోకి వచ్చాక పీక్ డిమాండ్ 15497 మెగావాట్లు అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

**రేవంత్ రెడ్డి సంచులు మోసి జైలుకు పోయినప్పుడే ఈ సభలోనే ఉన్నా : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

రేవంత్ రెడ్డి ఇక్కడ సభలో మాట్లాడుతున్నప్పుడు నేను మీ తుపాకి గుండ్లకు బలైన అమరవీరుల కొరకు తిరుగుతున్నా.. కానీ రేవంత్ రెడ్డి సంచులు మోసి జైలుకు పోయినప్పుడు నేను ఇక్కడే ఈ సభలో ఉన్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. వాస్తవానికి విద్యుత్ పద్దులపై డిప్యూటీ సీఎం ఇవ్వాల్సిన సమాధానం సీఎం రేవంత్ ఇచ్చారు. సీఎం 20 నిమిషాలు మాట్లాడారు. నన్ను ఒక్క నిమిషంలో పూర్తి చేయాలంటే ఎలా..? డెమోక్రటిక్‌గా ఎంత సేపైనా మాట్లాడొచ్చు అంటున్నారు. తమరు దయచేసి అవకాశం ఇవ్వండి.. 10 నిమిషాలు ఇస్తే కంప్లీట్ చేయగలుగుతా 20 నిమిషాలు ఆరోపణలు చేస్తే 10 నిమిషాలైనా సమాధానం చెప్పాలి కదా..? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ పద్దుల సందర్భంగా సీఎం చాలా విషయాలు ప్రస్తావించారు. కమిషన్, కోర్టు విషయం ప్రస్తావించింది వారే.. వారు మాట్లాడితే తప్పు లేదు కానీ.. మేం మాట్లాడితే తప్పు అంటున్నారు. కిషన్ రెడ్డి పేరు నేను ప్రస్తావించలేదు.. రాగోపాల్ రెడ్డి ప్రస్తావించారు. ఒక్క అక్షరం కూడా తప్పు మాట్లాడలేదు.. వారే సభను తప్పుదోవ పట్టించారు. వారు మాట్లాడిన దాని మీదనే మాట్లాడాను. నేను ఈ సభలో మాట్లాడుతున్నప్పుడు నేను ఎక్కడున్నారు అని రేవంత్ అడిగారు. నిజమే.. మీరు సభలో మాట్లాడుతున్నప్పుడు మీ తుపాకీ గుండ్లకు బలైన అమరవీరుల కొరకు తిరుగుతూ అక్కడున్నా.. మీరు సంచులు మోసి జైలుకు పోయినప్పుడు నేను ఇక్కడే ఉన్నానన్న విషయాన్ని గుర్తు చేస్తున్నా అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

**హెల్ప్ లైన్‌కు ఫోన్ చేస్తే.. కేసులు పెట్టి జైలుకు పంపించే గొప్ప ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

రాష్ట్రంలోని అన్ని రంగాలకు అద్భుతంగా విద్యుత్ ఇస్తున్నామని డిప్యూటీ సీఎం మాట్లాడుతున్నారు.. వారు అద్భుతంగా ఇస్తుంటే తాము అబద్ధాలు మాట్లాడుతున్నట్లు వారు చెబుతున్నారు.. కానీ విద్యుత్ కోతలపై హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేస్తే.. కేసులు పెట్టి జైలుకు పంపించే గొప్ప ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ సరఫరా ఆగిపోతే.. పది నిమిషాలు రాకపోతే స్వయంగా నాకే ఫోన్లు వచ్చేవి. ఈ క్రమంలో సాయం లభిస్తుందని మేము హెల్ప్ లైన్ పెడితే.. ఆ హెల్ప్ లైన్ వాళ్ల మీద కేసులు పెట్టడానికి ఉపయోగపడుతుందని మేము అనుకోలేదు. హెల్ప్ లైన్‌లో హెల్ప్ చేయమని ఫోన్ చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపించే గొప్ప ప్రభుత్వం వచ్చిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. చివరికి జర్నలిస్టుల మీద కేసులు పెడుతున్నారు.. ఎక్కడైనా పోస్ట్ పెడితే ఆ ప్రాంతంలో విద్యుత్ సరి చేస్తారు కానీ, ఆ లైన్‌మెన్ ఇంటికి పోయి మీరు పెట్టిన పోస్ట్ తీసేయాలి లేకుంటే కరెంట్ కట్ చేస్తామని బెదిరిస్తున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు.
చివరకు గాంధీ భవన్‌లో కూడా కరెంట్ పోయింది. కరెంట్ పోయిందని మాట్లాడడం నేరమైతే.. కరెంట్ కోతలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కరెంట్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.. వారిపై కోపం చేశారు. మరి ఆయన మీద కేసు పెడుతారా..? ఇదేనా ప్రభుత్వం నడిపే విధానం..? మెదక్ జిల్లాలో కరెంట్ కోసం ధర్నాలు చేస్తే హరీశ్‌రావు చేయించిండు అంటరు. మేం చెప్తే అధికారులు వింటారా..? ఎంజీఎం, భువనగిరి ఆస్పత్రుల్లో కరెంట్ పోతే సెల్ ఫోన్ల లైట్ మధ్య వైద్యం చేస్తున్నారని నేషనల్ మీడియాలో కథనాలు వచ్చాయి. కరెంట్ పోకున్నా వారు వార్తలు రాస్తున్నారా..? అని జగదీశ్ రెడ్డి నిలదీశారు.

**కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడే.. రేవంత్‌లా సంచులు మోసే చంద్రుడు కాదు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముమ్మాటికీ సత్యహరిశ్చంద్రుడే అని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. రేవంత్‌లా సంచులు మోసే చంద్రుడు కాదు అని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సత్యహరిశ్చంద్రులు అయితే ఎందుకు విద్యుత్ జ్యుడిషియల్ కమిషన్‌కు అడ్డు వస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై జగదీశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.
విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగతనం దొరికిపోయింది కాబట్టే రేవంత్ రెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని జగదీశ్ రెడ్డి నిలదీశారు. మా అధినేత కేసీఆర్ హరిశ్చంద్రుడే. రేవంత్ రెడ్డిలా సంచులు మోసే చంద్రుడు కాదు.. చంద్రుడికి సంచులు మోసి జైలుకు పోయింది రేవంత్ రెడ్డినే అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. నేను విద్యుత్ విషయంలో నిజనిజాలు మాట్లాడుతుంటే.. రేవంత్ రెడ్డినే వడివడిగా సభలోకి వచ్చి నాకు అడ్డు తగిలారు. సీఎం సభలో అడుగు పెట్టగానే తప్పుదోవ పట్టింది. కేసీఆర్ కాలు గోటికి మీరు సరిపోతారా..? కేసీఆర్ గురించి మాట్లాడింది రికార్డుల నుంచి తొలగించండి.. సభను హుందాగా నడిపించాలి. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల మీరు ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్లు అని జగదీశ్ రెడ్డి అధికారపక్షాన్ని నిలదీశారు.

# విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘఢ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్ముకుండా చేశారని కొనియాడారు. నాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్ మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల అవినీతి జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు.
400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని.. అక్కడ 18 శాతం లెస్‌కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ కూడా 18 శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు రూ. 8 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో
ఉన్నా ఉల్లంఘించారని విమర్శించారు. ఇండియా బుల్స్ నుంచి రూ. వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారని, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని, వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్‌పై ఆరోపణలు చేశారన్నారు. కావాలన్నది వాళ్లేనని.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనని పేర్కొన్నారు. తిన్నింటి వాసాలు లేక్కబెట్టే లక్షణాలు తమకు లేవని.. మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలన్నారు. ఈరోజు సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ ఫాలాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని అన్నారు.

# విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టారు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. భారాస ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానపుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు? ప్రతిపక్ష నేత హోదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ఫాలాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ఫాలాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. అక్కడ కాకుండా యాదాద్రిలో ఎందుకు నిర్మించారు?' అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. వ్యక్తిగత దూషణలతో ఒక్కసారిగా అసెంబ్లీ వేడెక్కింది. నల్లగొండలో జగదీశ్‌రెడ్డికి క్రిమినల్ రికార్డు ఉందని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. దీంతో మంత్రి ఆరోపణలపై సవాల్‌కు సిద్ధమని జగదీశ్‌రెడ్డి అన్నారు. తాను కూడా ఛాలెంజ్‌కి సిద్ధమేనంటూ మంత్రి సవాల్ చేశారు. హత్యకేసులో జగదీశ్‌రెడ్డి 16 ఏళ్లు కోర్టు చుట్టూ తిరిగారని, నిరూపించలేకపోతే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కోమటిరెడ్డి అన్నారు.
జగదీష్‌రెడ్డిపై మర్డర్ కేసులున్నాయని, ఆయన తండ్రి మీద అనేక కేసులున్నాయని, ఎన్టీఆర్ సీఎంగా ఉన్నటైంలో ఎక్సైజ్ కేసులు కూడా ఉన్నాయని : మంత్రి కోమటిరెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే పెట్రోల్‌బంక్‌లో దొంగతనం కేసులో ఆయన నిందితుడని, జగదీశ్‌రెడ్డిని ఏడాది పాటు జిల్లా నుంచి బహిష్కరించారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

# మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

**సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేల వినతి**



**హైదరాబాద్,నేటిధాత్రి:**
మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేలు వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ టీ బ్రేక్ సమయంలో అడ్లూరి లక్ష్మణ్, కవంపల్లి సత్యనారాయణ, మందుల సామ్యేల్, లక్ష్మీ కాంతారావు, వేముల వీరేశం.. సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గమైన తమ కమ్యూనిటీకి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.
కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆ సామాజిక వర్గ నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. జనాభా పరంగా గణనీయ సంఖ్యలో ఉన్న తమకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని కోరుతున్నారు.

**సీఎం దృష్టికి వికారబాద్-కృష్ణా రైల్వే రూట్ మ్యాప్..**

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్‌ను రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్ వివరించారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. రూ.3,500 కోట్లతో 145 కి.మీ పొడవుతో ఏర్పాటు చేయనున్న ఈ రైల్వే లైన్ రూట్ మ్యాప్‌పై సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌వన్నీ గొప్పలే..!

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ రంగంపై చర్చ కొనసాగుతోంది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ ఇచ్చామని గొప్పలు చెప్పారన్నారు. అసలు రైతులకు ఉచితంగా విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. “మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు సభకు రావడం లేదు? సభకు రాని వ్యక్తికి ప్రతిపక్ష నేత హెూదా ఎందుకు? కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలి” అని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారని విమర్శించారు. విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి ఎందుకు వెళ్లాయని ఎమ్మెల్యే అడిగారు. విద్యుత్ అవకతవకలపై కమిషన్ దర్యాప్తు చేస్తోందన్నారు.
గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టిసిందని.. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిపై జగదీశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పానని అన్నారు. పవర్‌ప్లాంట్ పూర్తికి అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలన్నారు. డబ్బులు పోయినా పవర్‌ప్లాంట్ పూర్తికాలేదన్నారు. రామగుండంలో పవర్‌ప్లాంట్ ఏర్పాటు విభజన చట్టంలో ఉందన్నారు. రామగుండం కాదని యాదాద్రిలో ఎందుకు కట్టారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ రాజులా ప్రవర్తించారని... నన్ను ప్రశ్నించేది ఎవరు అనే అహంతో కేసీఆర్ ప్రవర్తించారని విమర్శించారు.



రాజకీయ ప్రయోజనాలు ఉంటేనే కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటారన్నారు
యాదాద్రి ప్రాజెక్టులో పాత మోటార్లను ఉపయోగించారని తెలిపారు. థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం కూడా నామినేటెడ్ విధానంలో ఇచ్చారన్నారు. ప్రాజెక్ట్ అంచనాలను ఇష్టానుసారంగా పెంచారన్నారు. బీహెచ్ఈఎల్‌కు రూ.20 వేల కోట్ల పనులు నామినేటెడ్ పద్ధతిన ఇచ్చారన్నారు. బొగ్గు అందుబాటులో ఉన్నచోట పవర్ ప్రాజెక్ట్ పెట్టాల్సి ఉందన్నారు. బొగ్గు గనులకు 280 కిలో మీటర్ల దూరంలో దామరచర్ల దగ్గర థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి చౌకగా విద్యుత్ తెచ్చుకోవచ్చని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999